RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

01.06.2024 శనివారం | సంపుటి : 10 సంచిక : 322 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

బెంబేలెత్తిస్తున్న బర్డ్ ఫ్లూ

పలు రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

- పౌల్ట్రీలు, ఇతర పక్షుల అసాధారణ మరణాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరిక

న్యూఢిల్లీ (జనంసాక్షి) :
ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా లేదా బర్డ్ ఫ్లూ (హెచ్5 ఎన్1)పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ లక్షణాలను గుర్తించింది. ఏపీలోని నెల్లూరు, మహారాష్ట్రలోని నాగపూర్, కేరళలోని అలప్పుజ, కొట్టాయం, ఝార?ండ్‌లోని రాంచీలలో దాని వ్యాప్తిని గుర్తించినట్లు కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో పౌల్ట్రీలు, ఇతర పక్షులకు సంబంధించి అసాధారణ మరణాలు సంభవించడంపై అప్రమత్తంగా ఉండాలని, ఆ విషయాన్ని వెంటనే పశుసంవర్ధక శాఖకు తెలియజేయాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. అత్యంత వేగంగా వ్యాప్తి చెందే ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరించింది. ఈ వ్యాధి సంక్రమణను నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొంటూ మే 25న ఎన్సీడీసీ, కేంద్ర పశుసంవర్ధక శాఖలు కలిసి సంయుక్తంగా జారీ చేసిన ప్రకటనలో వెల్లడించాయి. యాంటీవైరల్ ఔషధాలు, పీపీఈ కిట్లు, మాస్కులు అందుబాటులో ఉండాలని పేర్కొంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షులను వధించే వారితోపాటు పర్యవేక్షకుల నుంచి క్రమంగా నమూనాలు తీసుకొని హెచ్5ఎన్1 పరీక్షలు నిర్వహించాలని తెలిపింది.

ఒక పక్క జూన్ 1న 7వ దశ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తికాగా, మరో పక్క జూన్ 4న ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జూన్ 1న మొత్తం 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. దీంతో లోక్ సభలోని మొత్తం 543 నియోజకవర్గాలకు ఎన్నికలు పూర్తి కానున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల కోసం దేశ ప్రజలంతా ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

చివరి ఘట్టం!

నేడు లోక్‌సభ ఎన్నికల ఆఖరి దశ పోలింగ్

8 రాష్ట్రాల్లోని 57 స్థానాలకు.. బరిలో 904 మంది అభ్యర్థులు

- ఆసక్తికరంగా ఉన్న స్థానాలపై అందరి దృష్టి
- బెంగాల్‌లో త్రిముఖ పోటీ ఉందని అంచనాలు
- పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ

న్యూఢిల్లీ,మే 31 (జనంసాక్షి) :
లోక్‌సభ తుదిదశ ఎన్నికలు శనివారం జరుగనున్నాయి. దాదాపు 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. వారణాసి నుంచి ఆయన మూడోసారి పోటీ చేస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ సహా ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు ఈ ఏడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు.పంజాబ్ లోని మొత్తం 13 స్థానాలకు, హిమాచల్‌ప్రదేశ్‌లో నాలుగు స్థానాలకు, ఉత్తర్ ప్రదేశ్ లోని 13 నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ లోని తొమ్మిది స్థానాలకు, బీహార్ లోని ఎనిమిది స్థానాలకు, ఒడిశాలోని ఆరు స్థానాలకు, ఝార్ఖండ్ లోని మూడు సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి పోటీలో ఉన్న ప్రముఖులలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, లాలూ ప్రసాద్ కూతురు మిసా భారతి, నటి కంగనా రనౌత్ ఉన్నారు. ఓట్ల మిగతా 2లో..

ఆకర్షిస్తున్న ఐదు స్థానాలు

లోకసభ ఎన్నికల్లో ముఖ్యంగా ఐదు స్థానాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అందులో మొదటిది ప్రధాని నరేంద్రమోదీ పోటీ చేస్తున్న వారణాసి. ఆయన ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరఫున అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వారణాసి నుంచి రెండుసార్లు విజయం సాధించిన మోదీ, ఇప్పుడు మూడోసారి జయకేతనం ఎగురవేసి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్ 2012లో బీజేపీకి రాజీనామా చేసి హస్తం గూటికి చేరారు. ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పుర్‌లో సినీనటుల మధ్య పోటీ నెలకొంది. బీజేపీ తరఫున భోజ్‌పురీ నటుడు రవికిషన్, నటి కాజల్ నిషాద్ సమాజ్‌వాదీ పార్టీ నుంచి బరిలో నిలిచారు.

ఏసీబీ ట్రాప్‌లో అవినీతి అధికారులు

నీటి పారుదల శాఖలో నలుగురు..

ఓ దస్త్రం ఆమోదం కోసం లంచం తీసుకుంటుండగా పట్టివేత

భూ వివాదం కేసులో సీఐ, ఎస్సై, మరొకరు..

హైదరాబాద్/మేడ్చల్ ప్రతినిధి, మే 31 (జనంసాక్షి) :
నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించుకోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది. ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి ఇవ్వండి

- సీఎం రేవంత్ కూడా బాధితుడే అయినప్పుడు ఆలస్యమెందుకు?
- దోషులకు శిక్షపడే వరకూ భాజపా న్యాయపోరాటం
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బిజెపి నేతల వెల్లడి

హైదరాబాద్, మే31 (జనంసాక్షి) :
ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చుతోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, వెంటనే సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసలైన నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని, దీనంతటికీ కీలక సూత్రధారి మాజీ సీఎం కేసీఆరే అని విచారణలో తేలిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత మిగతా 2లో..

ఉత్తరాదిన వడగాల్పులు

నాగ్‌పూర్‌లో 56 డిగ్రీల ఉష్ణోగ్రత

- వడగాలులకు రెండ్రోజుల్లో 166మంది మృతి
- వేడి ధాటికి పేలుతున్న ట్రాన్స్ ఫార్మర్లు
- రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలకు ప్రజల బెంబేలు
- ఢిల్లీలో అత్యధికంగా 52.9 డిగ్రీలు

బులంద్‌షహర్,మే31 (జనంసాక్షి) :
ఉత్తరప్రదేశ్‌లో విపరీతమైన వేడి వాతావరణం నెలకొంది. బులంద్‌షహర్‌లో గురువారం 48 డిగ్రీల సెల్సియస్‌తో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే సమయంలో రాష్ట్రంలోని పలు చోట్ల కరెంటు కోతలతో గందరగోళం నెలకొంది. రానున్న వారం రోజుల పాటు ఎండ వేడిమి నుంచి విముక్తి మిగతా 2లో..

సిట్ కస్టడీకి రేవణ్ణ

ఆరు రోజుల పాటు విచారించనున్న సిట్

- ఏప్రిల్‌లో పరారీ.. మేలో ప్రత్యక్షం
- అరెస్ట్ చేసి తీసుకుని వెళ్లిన మహిళా పోలీసులు

బెంగళూరు, మే 31 (జనం సాక్షి):
పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టు కస్టడీ విధించింది. జూన్ 6 వరకు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అశ్లీల వీడియోల కేసులో ప్రధాన నిందితుడైన ప్రజ్వల్ తన నియోజకవర్గం హాసనలో ఎన్నిక ముగియగానే విదేశాలకు వెళ్లిపోయారు. దాంతో అతడిని స్వదేశానికి రప్పించేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. స్వదేశానికి వచ్చి విచారణకు సహకరించాలని జేడీఎస్ పెద్దలు దేవెగౌడ, కుమారస్వామి హెచ్చరించిన నేపథ్యంలో.. జర్మనీ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు వచ్చిన అతడిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం బెంగళూరులోని కోర్టు ముందు హాజరుపర్చారు. పోలీసులు 14 రోజుల కస్టడీ కోరగా.. ప్రస్తుతం కోర్టు అతడికి ఏడు రోజుల కస్టడీ విధించింది. ఇదిలాఉంటే.. అతడిని అరెస్టు చేసిన సిబ్బంది అంతా మహిళలే కావడం గమనార్హం. ఎంపీ పదవిని, పలుకుబడిని అడ్డంపెట్టుకొని మహిళలపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అందుకే అతడిని అరెస్టు చేసే మిగతా 2లో..

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

మల్కాజిగిరి ఉప్పర్‌గూడ వద్ద..

మేడ్చల్ జిల్లా, మే 31 (జనం సాక్షి):
మల్కాజిగిరి ఉప్పర్గూడ వద్ద ఒక గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. కాజీపేట నుంచి సనత్‌నగర్ వైపు బొగ్గు లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలులో, 4 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది వెంటనే ట్రాక్లకు మరమ్మతులు చేపట్టారు. రైల్వే పోలీసులు అక్కడకు చేరుకొని, ఘటనా స్థలం వద్దకు ఎవరినీ రానివ్వకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఈ వారం రోజుల వ్యవధిలో రైలు పట్టాలు తప్పిన ప్రమాదం ఇది రెండోది కావటం ప్రయాణికుల్లో భయాందోళనలకు గురి చేస్తోంది.

ఇంట్లోనే ధ్యానం చేయొచ్చు కదా..?

- బహిరంగంగా ధ్యానంతో ప్రజాధనం వృధా
- ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమికే ఓటు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భరోసా

న్యూఢిల్లీ, మే 31 (జనం సాక్షి):
కన్యాకుమారిలోని ధ్యానమందిరంలో జూన్ 1వ తేదీ వరకూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానంలో కూర్చోనుండటంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం విమర్శలు గుప్పించారు. రాజకీయాలను మతంతో ముడిపెట్టడం సరికాదన్నారు. భగవంతుడి మీద అంతగా విశ్వాసం ఉంటే ఆ ధ్యానం ఏదో ఇంట్లోనే కూర్చుని చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి ఇంతగా ప్రచారం చేసుకోవాలా అని మండిపడ్డారు. రాజకీయాలు, మతం రెండింటినీ ఒకే గాట కట్టరాదు. వేర్వేరుగానే వాటిని ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండొచ్చు, మరొకరు మీకు దూరంగా ఉండొచ్చు. మతపరమైన భావోద్వేగాలను ఎన్నికలతో ముడిపెట్టరాదన్నారు. మోదీ కన్యాకుమారి వెళ్లి డ్రామా అడబోతున్నారు. ఇందుకోసం భారీగా పోలీసు అధికారులను విధుల్లో ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఎంతో ప్రజాధనం వృథా అవుతుంది. మీరు చేసే 'షో' వల్ల దేశానికి కీడు జరుగుతుంది. మీకు భగవంతుడి మీద విశ్వాసం ఉంటే ఆ పనేదే ఉంట్లోనే చేసు కోవచ్చని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఏమి చెప్పినప్పటికీ దేశ ప్రజలు మాత్రం ఆయన నాయకత్వాన్ని అంగీకరించరాదనే నిర్ణయానికి వచ్చినట్టు ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, మిగతా 2లో..

దేశ ఖాజానాలోకి కనకం

- ఇంగ్లండ్ నుంచి బంగారం తరలింపు
- ప్రత్యేక విమానంలో వంద టన్నుల బంగారం రాక
- భారీ బందోబస్తు మధ్య తరలించిన ఆర్‌బిఐ

ఇంగ్లాండ్ నుంచి భారీఎత్తున బంగారం నిల్వలను ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది. దాదాపు 100 టన్నులు అంటే లక్ష కిలోల పసిడిని దేశీయ ఖజానాలో చేర్చింది. 1991 తర్వాత ఈ స్థాయిలో బంగారాన్ని తరలించడం ఇదే తొలిసారి. అప్పట్లో ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ పెద్దఎత్తున పసిడి నిల్వలను తనఖా పెట్టాల్సివచ్చింది.

సర్వాంగ సుందరంగా సాగర్

12

- దశాబ్ది ఉత్సవాల కోసం మెరుగులు
- అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు
- ట్యాంక్‌బండ్, పరేడ్ గ్రౌండ్స్‌లో ముమ్మరంగా పనులు
- నేటి సాయంత్రమే ఫుడ్ కోర్టులు
- అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్

ఢిల్లీలో నీళ్లో రామచంద్ర..!!

2

- ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తున్న జనాలు
- సుప్రీంకోర్టు తలుపు తట్టిన కేజ్రీవాల్ సర్కార్
- హర్యానా, యూపీ ప్రభుత్వాలు నుండి అదనపు నీళ్లకై ప్రయత్నం
- చేతులు జోడించి ఇరురాష్ట్రాలకు సీఎం అభ్యర్థన

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
01 జూన్ 2024

చివరి ఘట్టం..!

లెక్కింపు జూన్ 4న జరుగనున్నది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం టెలివిజన్ ఛానల్స్, వార్తా సంస్థలు జూన్ 1న సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్ డేటాను ప్రదర్శించుకోవచ్చు. దీంతో ఇప్పటికే డేటాతో సిద్ధంగా ఉన్న పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రదర్శించేందుకు సిద్ధంగా ఉన్నాయి. పంజాబ్‌లో అత్యధికంగా 328మంది, ఆ తర్వాత వరుసగా యూపీలో 144 మంది, బిహార్ 134, ఒడిశా 66, ఝార?ండ్ 52, హిమాచల్ 37, చండీగఢ్‌లో 19మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు.

రాజు, రాణి మధ్య పోటీ..

అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో నియోజకవర్గం హిమాచల్ ప్రదేశ్‌లోని మండి. అక్కడ రాజు, రాణి మధ్య పోటీ నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ నటి, క్వీన్ కథానాయిక కంగనా రనౌత్ బీజేపీ తరఫున బరిలో ఉన్నారు. ఆమె తొలిసారి ఎన్నికల బరిలో నిలిచారు. మండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా గుర్తింపు పొందింది. ఇక్కడి నుంచి ఆ పార్టీ తరఫున రాజ కుటుంబానికి చెందిన విక్రమాదిత్యసింగ్ రంగంలో ఉన్నారు. ఆయన మాజీ సీఎం వీరభద్రసింగ్, హిమాచల్ ప్రదేశ్ పీసీసీ చీఫ్ ప్రతిభాదేవి సింగ్ దంపతుల కుమారుడు. హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పుర్‌లో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో కాంగ్రెస్ అభ్యర్థి సత్‌పాల్ సింగ్ రాయ్‌జాదా తలపడుతున్నారు. అనురాగ్ ఠాకూర్ ఇక్కడి నుంచి ఇప్పటివరకు వరుసగా 3సార్లు ఎంపీగా గెలుపొందారు.

బెంగాల్‌లో త్రిముఖ పోటీ..!

బెంగాల్‌లోని డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గంలో సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పోటీలో ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యూహాత్మకంగా కీలకమైన ఈ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. సీపీఎం నుంచి ప్రతికూర్ రహమాన్, బీజేపీ తరఫున అభిజిత్ దాస్ బరిలో ఉన్నారు. బంగాల్ ఎన్నికలు కూడా ఉత్కంఠ రేపుతున్నాయి. ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. 2019 ఎన్నికల్లో టీఎంసీ 22 స్థానాల్లో గెలుపొందగా బీజేపీ 18 సీట్లు దక్కించుకుంది. ఈసారి బీజేపీ అత్యధిక స్థానాలు గెలుపొందే రాష్ట్రాల్లో బంగాల్ మొదటి స్థానంలో ఉంటుందని కమలనాథులు చెప్పటం వల్ల ఉత్కంఠ నెలకొంది. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్న బీజేపీని 2021లో ప్రధాని మోదీ 77 స్థానాల్లో గెలిపించారని ఉదహరిస్తున్నారు.

కాంగ్రెస్, ఆప్ మధ్య ప్రధాన పోటీ

పంజాబ్‌లో ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆప్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఇతర రాష్ట్రాల్లో కలిసి పనిచేస్తున్న ఈ రెండు పార్టీలు అక్కడ కత్తులు దూస్తున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 చోట్ల గెలుపొందింది. బీజేపీ 2, శిరోమణి అకాలీదళ్ 2, ఆప్ ఒక స్థానాన్ని నిలబెట్టుకున్నాయి. అయితే 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ బలం ఒక్కసారిగా పెరిగింది. 117శాసనసభ స్థానాలు ఉండగా ఆప్ 92 సీట్లతో అధికారం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ 18చోట్ల విజయం సాధించింది.

ఢిల్లీలో నీళ్లో రామచంద్ర..!!

న్యూఢిల్లీ,మే31 (జనంసాక్షి) :నీటి కోసం యుద్ధాలు మొదలవుతున్నాయా? భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు తప్పవని చాలా మంది మేధావులు చెప్పారు. ఇప్పటికే ఆఫ్రికాను వాటర్ క్రైసిస్ వెంటాడుతోంది. ఇదంతా ఇప్పట్లో కాదని దేశంలోని పలు ప్రభుత్వాలు లైట్‌గా తీసుకున్నాయి. మేధావులు చేసిన హెచ్చరికలను పెద్దగా పట్టించుకోలేదు. దాని ఫలితమే.. నిన్న కోల్‌కత్తా, బెంగళూరు.. నేడు ఢిల్లీ. ఉత్తరాదిలో ఈసారి ఎండలు ఠాకెత్తించాయి. ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో 45 డిగ్రీల పైగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయంటే పరిస్థితి ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతుంది. రోడ్డు మీదకు ప్రజల రాలేక నానావస్థలు పడ్డారు. ఎండల ప్రభావం నీటిపై పడింది. దేశ రాజధాని ఢిల్లీలో నీటి కొరత తీవ్రమైంది. వీధుల్లోకి వాటర్ ట్యాంకులు వస్తే చాలు నీటి చుక్కను ఒడిసి పట్టుకోవడానికి నానాప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో ప్రజలు కొట్టుకుంటున్న సందర్భాలు లేక పోలేదు. ప్రస్తుతం ఢిల్లీ అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. పరిస్థితి గమనించిన ఆప్ సర్కార్, నీటి వృధాను అరికట్టేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా వాహనాలు కడిగితే భారీ మొత్తం జరిమానా వేసేందుకు వెనుకాడలేదు. నీటిని వాణిజ్యం కోసం ఉపయోగించే ఊరుకునేది లేదని హెచ్చరించింది. ముఖ్యంగా నిర్మాణాలు జరిగే ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు వంటి ప్రాంతాల్లో అక్రమంగా ఉన్న నీటి కనెక్షన్లను నిలిపివేయాలని ఢిల్లీ మంత్రి అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత కారణంగా ఢిల్లీకి హర్యానా నుంచి రావాల్సిన నీటి సరఫరా ఆగిపోవడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెబుతున్నమాట. ఢిల్లీలో తలెత్తిన నీటి సంక్షోభంపై కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. హర్యానా, యూపీ ప్రభుత్వాలు తమకు అదనపు నీళ్లు కేటాయించేలా ఆదేశాలివ్వాలని అందులో ప్రస్తావించింది. మరోవైపు ప్రస్తుత పరిస్థితిపై సీఎం కేజ్రీవాల్ రియార్డ్ అయ్యారు. ఎండల కారణంగా ఢిల్లీలో విద్యుత్ వినియోగం పెరిగిందని, అయినా ఎక్కడా కొరత లేదన్నారు. అధిక ఎండల కారణంగా నిటి వినియోగం పెరిగింది. సరిహద్దు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి రావాల్సిన నీటి సరఫరా తగ్గిపోయింది. దీనిపై అందరూ కలిసి నీటి సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు. రాజకీయాలు పక్కనబెట్టి నీటి సమస్య నుంచి ఢిల్లీ ప్రజలకు ఉపశమనం కలిగించాలని చేతులు జోడించి కోరారు. అందరం కలిసి పనిచేస్తే హస్తిన వాసుల కష్టాలు తగ్గుతాయని పేర్కొన్నారు. గత ఏప్రిల్ నెలలో బెంగుళూరు, కోల్‌కత్తాలో ఇదే పరిస్థితి నెలకొంది. కాస్త వర్షాలు పడడంతో కొంత ఉపశమనం కలిగింది.

ఫోన్ ట్యాపింగ్‌పై కేసు సిబిఐకి ఇవ్వండి

వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. అయినా కేసు వ్యవహారం పట్టనట్లు రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందన్నారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని చెప్పిన సీఎం రేవంత్... ఇన్ని సంచలనాత్మక విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం స్కామ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీక్‌పై చర్యలు ఏవన్నారు. పోలీసు అధికారులు, కేసీఆర్ ప్రమేయంతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నిందితుడు వాంగ్మూలంలో చెప్పారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల ఫోన్లు, చివరికి జడ్జిల ఫోన్లూ ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితుడిగా ఉన్న రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. అధిష్ఠానం ఒత్తిడికి లొంగిపోయారా? అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదనను తరలించి పోలీస్ వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. కేసీఆర్, హరీశ్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీస్ అధికారులు చెప్పారన్నారు. ఇంత స్పష్టంగా తెలుస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని ఎంపీ లక్ష్మణ్ జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఫేక్ సినిమా డ్రామా అని తానే ముందే చెప్పానన్నారు. 'లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారు. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారిపోయారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి ఉంది. లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి. కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నేతలంతా డిమాండ్ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కీలక వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు. వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి. కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలి' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

సిట్ కస్టడీకి రేవణ్ణ

అధికారం కూడా ఆ మహిళలకే ఉందనే సందేశాన్ని ఇవ్వాలని అనుకున్నాం అని సిట్ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అశ్లీల వీడియోల కేసులో అరెస్ట్ అయిన ప్రజ్వల్ రేవణ్ణకి ఆరు రోజుల పాటు పోలీస్ కస్టడీలో ఉండనున్నారు. జూన్ 6వ తేదీ వరకూ ఆయనను కస్టడీలో ఉంచేందుకు అనుమతి లభించింది. జర్మనీ నుంచి వచ్చిన రేవణ్ణని బెంగళూరులోని కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌లోనే సిట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజ్వల్‌ని అరెస్ట్ చేసిన వెంటనే మెడికల్ చెకప్‌కి తీసుకెళ్లారు. ఆ తరవాత ఆయనను కోర్టులో ప్రవేశపెట్టారు. 14 రోజుల పాటు కస్టడీలో ఉంచేందుకు అనుమతినివ్వాలని పోలీసులు కోర్టుని కోరారు. ఒక్కరోజు కస్టడీలో ఉంచితే చాలంటూ ప్రజ్వల్ తరపున న్యాయవాది వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు చివరకు ఆరు రోజుల పాటు కస్టడీకి అనుమతినిచ్చింది.

ఇంట్లోనే ధ్యానం చేయొచ్చు కదా..?

నిరుద్యోగం ఈ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ఆంధ్రాలో బీజేపీ కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు, కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. యూపీలో కూడా కూటమి కారణంగా మాకు మరిన్ని సీట్లు వస్తాయని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రిజర్వేషన్లకు చరమగీతం పాడాలని బీజేపీ అనుకుంటున్నట్టు ప్రజలు గ్రహించారని ఖర్గే చెప్పారు. వారి ఉద్దేశం మంచిదైతే 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేవారని, వాటిలో సగం ఉద్యోగాలు పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు వచ్చేవని అన్నారు. 1982లో 'గాంధీ' సినిమా వచ్చేంత వరకూ ప్రపంచానికి గాంధీజీ గురించి తెలియదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే మండిపడ్డారు. గుజరాత్‌కు చెందిన వ్యక్తికే గాంధీజీ గురించి తెలియదంటే ఏమి చెప్పాలి? జాతిపిత గాంధీజీ గురించి మీరు ఎందుకు ప్రమోట్ చేయలేదు అని ప్రశ్నించారు. మీరు గుజరాతీ కూడా. మీకు గౌరవం ఇస్తున్నాం. మీరు మాత్రం గాడ్సే ఐడియాలజీతో వెళ్లాలనుకుంటున్నారు అని ఖర్గే నిశిత విమర్శ చేశారు.

నిరుద్యోగ యువతకు ఆర్టీసీ ఆఫర్

ఐటిఐల్లో శిక్షణ..ఆ తరవాత ఉద్యోగాలు

హైదరాబాద్,మే31(జనంసాక్షి) : పెద్దగా చదువు లేకపోవడంతో నిరుద్యోగంతో నానా అవస్థలు పడుతున్న వారి కోసం తాజాగా తెలంగాణ ఆర్టీసీ ఓ గుడ్ న్యూస్ తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఓ కీలక ప్రకటనను చేశారు. హైదరాబాద్, వరంగల్ నగరాలలో ఆర్టీసీ సంస్థ ఐటిఐ కాలేజీలలో యువతకు వివిధ ట్రేడ్లలో శిక్షణ ఇస్తూ వారికి ఉపాధి అవకాశాలను చూపుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మెకానిక్ డీజిల్, వెల్డర్, మోటార్ మెకానిక్ వెహికల్, పెయింటర్ లాంటి వివిధ ట్రేడులలో ప్రవేశం కల్పించబోతున్నారు. ఈ కాలేజీలో ప్రవేశం కోసం జూన్ 10 చివరి తేదీ కానుంది. అంతలోపు దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ ఆర్టీసీ ఐటిఐ కాలేజ్లలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ఈ ట్రేడ్స్ లో చేరేందుకు అర్హత ఉన్నవారికి ప్రవేశం కల్పిస్తోంది టీజిఎస్ఆర్టీసీ. ఇక శిక్షణ కొరకు వెబ్ సైట్ ను ఉపయోగించి అప్లికేషన్ పెట్టాలి. ఈ కోర్సులలో మోటార్ మెకానిక్ వెహికల్ రెండు సంవత్సరాల వ్యవధి, మెకానిక్ డీజిల్ ఏడాది శిక్షణను కలిగి ఉంటుంది. ఈ రెండు ట్రేడ్స్ చదవాలన్నవారు కచ్చితంగా పదవ తరగతి పాసై ఉండాలి. అలాగే పెయింటింగ్ శిక్షణకు రెండు సంవత్సరాలు, వెల్డింగ్ అయితే ఏడాదికాలం శిక్షణను కలిగి ఉంటుంది. వీటికి కేవలం ఎనిమిదో తరగతి పాస్ అయితే చాలు. ఇందులో కేవలం కొన్ని పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయి కాబట్టి అర్హులైన వారు వీటికి దరఖాస్తు తొందరగా చేసుకుంటే మేలు. వీరు శిక్షణ పూర్తి కాగానే ఆర్టీసీలోనే ఉద్యోగాలు పొందుతున్నారు.

టెస్కాబ్ ఛైర్మన్ పదవికి కొండూరి రవీందర్ రావు రాజీనామా

హైదరాబాద్,మే31(జనంసాక్షి) :తెలంగాణలో మరో కీలక పరిణామం జరిగింది. టెస్కాబ్ ఛైర్మన్ పదవికి కొండూరి రవీందర్ రావు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన అనంతరం రవీందర్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సహకార సంఘంలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల తాను పదవిలో కొనసాగలేనని చెప్పుకొచ్చారు. ఇన్ని రోజులుగా తనకు అండగా ఉన్నవారికి ధన్యావాదాలు తెలిపారు. సహకార సంఘంలో కొంత మంది ఇప్పుటికే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారని.. ఇంకా ఈ పదవిలో కొనసాగలేనని.. అందుకే రాజీనామా చేస్తున్నానని ఆయన వెల్లడించారు.కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ.. "2015లో రాష్ట్ర సహకార బ్యాంకు ఆవిర్భావం జరిగింది. రాష్ట్ర సహకార బ్యాంకులో డైరెక్టర్లు పార్టీ మారారు. విశ్వాసం కోల్పోయిన చోట వుండవద్దని నేను నిర్ణయం తీసుకున్నాను. ఛైర్మన్‌గా నేను, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి పదవులకు రాజీనామా చేస్తున్నాం. గత తొమ్మిది సంవత్సరాలుగా సహకార వ్యవస్థలో ప్రగతి జరిగింది. రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడుగా నేను తొమ్మిది సంవత్సరాలుగా వున్నాను. తెలంగాణ సహకార వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అనుసరించాలని నీతి ఆయోగ్ చెప్పింది. తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకుకు అనేక అవార్డులు వచ్చాయి. ఈ ప్రభుత్వం విధానాలు అందరికి బాగుండేలా వుండాలి. సహకార వ్యవస్థలో మేము రిటైర్డ్ అధికారులను పెట్టలేదు. నేను నా ఇష్టం వచ్చినట్లు పదవులు ఎవరికి ఇవ్వలేదు వాణీ బాల అంశం బ్యాంకుకు సంబంధం లేదు." అని ఆయన వెల్లడించారు.

దేశభక్తి గీతాన్ని ఆలపిస్తూ గుండెపోటుతో రిటైర్డ్ ఆర్మీసోల్జర్ మృతి

ఇండోర్,మే31 (జనంసాక్షి) : మధ్యప్రదేశ్‌లో తాజాగా ఓ దురదృష్టకర సంఘటన చోటు చేయుకుంది. రాష్ట్రంలోని ఇండోర్‌లో జరిగిన ఒక ప్రదర్శనలో భారత ఆర్మీకి చెందిన రిటైర్డ్ సైనికుడు గుండెపోటుతో మరణించాడు. మరణించిన సైనికుడిని బల్బిందర్ చావ్డా గా గుర్తించారు. ఇండోర్ నగరంలో దేశభక్తి గీతం పాడుతున్న సమయంలో బల్బిందర్ చావ్డాకు ఒక్కసారిగా గుండెపోటు వచనదని సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 55 సెకన్ల నిడివి గల ఈ వీడియో క్లిప్ లో పిల్లలు, పెద్దలందరు చావ్డాతో కలిసి దేశభక్తి గీతాన్ని పాడుతున్నట్లు కనిపిస్తుంది. వీడియో గమనిస్తే., చావ్డా గుండెపోటు రావడంతో అక్కడిక్కడే వేదికపై కుప్పకూలినట్లు కనిపించింది. ఆ సమయంలో పిల్లలు చప్పట్లు కొడుతూ దేశభక్తి గీతాన్ని ఆలపిస్తూ ఉన్నారు. గుండె పోటు కారణంగా చావ్డా వేదికపై పడుకున్నట్లు వీడియోలో కనపడుతుంది. ఇక విషయాన్ని గ్రహించిన కొందరు వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా చావ్డా మృతి చెందినట్లు సమాచారం అందింది.

నేటితో ముగియనున్న కేజ్రీవాల్ బెయిల్

మళ్లీ జైలుకు వెళుతున్నా.. వీడియో విడుదల చేసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ,మే31(జనంసాక్షి) : ఢిల్లీ సీఎం కేజ్రీవ్రాల్ ఓ వీడియో రిలీజ్‌చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చిన ఆయన.. జూన్ రెండో తేదీన సరెండర్ కానున్నట్లు చెప్పారు. మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో కేజ్రీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ తరపున ప్రచారం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ పెట్టుకున్నారు. ఆయనకు 21 రోజుల తాత్కాలిక బెయిల్‌ను సుప్రీం జారీ చేసింది. ఆ బెయిల్ గడువు జూన్ ఒకటో తేదీతో ముగియనున్నది. బెయిల్‌ను పొడిగించాలని పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు రిజిస్టీ స్వీకరించలేదు.

ఏసీబీ ట్రాప్‌లో అవినీతి అధికారులు

తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పనిచేస్తున్న భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ ముగ్గురూ రూ.2.5 లక్షలు లంచం ఇస్తే ఆమోదిస్తామని డిమాండ్ చేసినట్లు తెలిసింది. అంగీకరించిన వ్యక్తి తొలుత రూ.1.5 లక్షలు ముట్టజెప్పారు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు నిఘా పెట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 4 గంటల పాటు ఆయన ఆచూకీ కోసం శ్రమించిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్ ఉన్న నీటిపారుదల శాఖ ఆఫీసులో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నికేశ్‌లు లంచం తీసుకుంటుంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సీఐ, ఎస్సైలను పట్టుకున్న ఏసీబీ

హైదరాబాద్ నగరంలోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఓ భూ వివాదం కేసులో రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా.. ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, ఎస్సై షఫీ, మధ్యవర్తి ఉపేందర్‌లను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఓ భూ వివాదానికి సంబంధించి పరిష్కారం కోసం మధ్యవర్తి ద్వారా లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లోనూ సోదాలు చేశారు. లంచం తీసుకుంటుండగా పోలీసులతో పాటు మధ్యవర్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గతంలో వీరిపై ఉన్న ఆరోపణలపైనా దృష్టి సారించారు. అటు, గుర్రంగూడ సమీపంలోని ఇన్‌స్పెక్టర్ వీరస్వామి నివాసంలోనూ సోదాలు జరుగుతున్నాయి.

జూన్ 7, 8న ప్రపంచ వరి సదస్సు

దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా సదస్సు
తాజ్‌కృష్ణా హెూటల్‌లో సదస్సు నిర్వహణ
వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్, మే31(జనంసాక్షి) :
దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ వరి సదస్సును జూన్ 7, 8వ తేదీల్లో తాజ్ కృష్ణా హెూటల్‌లో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఫిలిఫైన్స్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో 28 దేశాల నుంచి దాదాపు 500 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యాపారులు, అనుబంధ రంగాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. వివిధ దేశాల నుంచి వరి శాస్త్రవేత్తలు ఈ వరి సదస్సులో పాల్గొనే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ప్రపంచ వరి సదస్సుకు సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నా యన్నారు. ఈ సదస్సులో వరి రకాల ప్రదర్శనతో పాటు రాష్ట్రానికి సంబంధించి వివిధ ఉత్పత్తుల లభ్యతపై వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.భారతదేశంలోనే తొలిసారిగా ప్రపంచ వరి సదస్సు-2024కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సు బియ్యం ఎగుమతులను ప్రోత్సహించడం, భారతదేశం, తెలంగాణ నుంచి బియ్యం రకాలను ప్రదర్శించడం, విజ్ఞాన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఇంటర్నేషనల్ కమోడిటీ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో జరుగుతుంది.

ఉత్తరాదిన వడగాల్పులు

ఉండదని వాతావరణ శాఖ తెలిపింది. గురువారం కరెంటు కోత కారణంగా విద్యుత్ శాఖపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్నో, ఝాన్సీ, లఖింపూర్ సహా పలు జిల్లాల్లో ప్రజలు బీభత్సం సృష్టించారు. రాయ్‌బరేలీలో కరెంటు కోతతో వ్యాపారులు ఆందోళనకు దిగారు. అయోధ్య, గోండాలో కూడా అలజడి చెలరేగింది. విద్యుత్ కోతకు గల కారణాలను వినియోగదారులకు తెలియజేయాలని పవర్ కార్పొరేషన్ చైర్మన్ ఆశిష్ గోయల్ అధికారులను ఆదేశించారు. గత రెండు రోజుల్లో యూపీలో వేడి 166 మంది ప్రాణాలను తీసింది. సెంట్రల్ యూపీలో వేడి, వేడిగాలుల కారణంగా 47 మంది చనిపోయారు. సెక్టార్ మేజిస్ట్రేట్, హెడ్ కానిస్టేబుల్, ముగ్గురు రైల్వే కార్మికులు, హెూంగార్డు, ఇంజనీర్‌తో సహా వారణాసి, పరిసర జిల్లాల్లో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లో 11 మంది, కౌశాంబిలో తొమ్మిది మంది, ప్రతాప్‌గఢ్‌లో ఒకరు, గోరఖ్‌పూర్‌లో ఒక బాలికతో సహా ముగ్గురు మరణించారు. అంబేద్కర్ నగర్‌లో నలుగురు, శ్రావస్తి, గోండాలో ఒక్కొక్కరు వడదెబ్బకు మృతి చెందారు. ఝాన్సీలో వడదెబ్బ తగిలి ఆరుగురు చనిపోయారు. ఘజియాబాద్‌లో ఒక శిశువుతో సహా నలుగురు, ఆగ్రాలో ముగ్గురు, రాంపూర్, లఖింపూర్ ఖేరీ, పిలిభిత్, షాజహాన్‌పూర్‌లో ఒక్కొక్కరు మరణించారు. అయితే మరణాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. సహరాన్‌పూర్‌లోని శివాలిక్ కొండల్లో కూడా వేడి ప్రభావం చూపడం ప్రారంభించింది. బెహత్ ప్రాంతంలోని శివాలిక్ కొండలపై ఉన్న అడవిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం రోజంతా అగ్నిప్రమాదం కొనసాగింది. స్థానిక పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఘాజీపూర్‌లో ఎండ వేడిమి కారణంగా పవర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ చల్లబరుస్తున్నారు. ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగాయి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఆ ప్రాంతంలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదే సమయంలో రాష్ట్రంలో వేడిగాలులు వీస్తున్న నేపథ్

అన్నదాతల్లో ఆశలు

- రుతుపవనాలు రాక సమాచారంతో సాగుకు సన్నద్ధం
- ప్రాజెక్టులు నిండితేనే పాలమూరుకు పచ్చదనం
- ఈ సారైనా కాలువలు పారేనా?

వనపర్తి టౌన్, మే 31 (జనంసాక్షి) : నైరుతి రుతు పవనాలు కేరళను తాకాయని, ఈ నెల మొదటి వారంలో తెలంగాణకు చేరుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో రాష్ట్రంలోని రైతుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి.సగటు వర్షపాతం పడకున్నా కృష్ణా, తుంగభద్ర నదులకు వరదలొస్తేనే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు నిండే వీలున్నందున కర్ణాటక, మహారాష్ట్రాల్లో పడే వానల కోసం ఈ ప్రాంత రైతులు ఎదురు చూస్తున్నారు. గతేడాది సమృద్ధిగా వర్షాలు లేక పెద్ద మొత్తంలో పంటలు నష్టపోయారు.కాలువలే సాగునీటికి ఆధారమైనందున పైతట్టు ప్రాంతాల్లో అధికంగా వరదలు రావాలని వరుణ దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు.కాని ఈ సంవత్సరం వర్షాలు ముందస్తుగా పడుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు పంచాంగ కర్తలు వెల్లడించండంతో అన్నదాతల్లో ఆశలు చిగురించాయి.

మెట్ట పంటలకు దుక్కులు సిద్ధం

రోహిణి కార్తెలో విత్తనాలు వేస్తే పంటలు అధికంగా పండుతాయన్న నమ్మకం ఉండడంతో రైతులు దుక్కులు ఇప్పటికే సిద్ధం వేశారు .వరి నాట్ల కోసం కూడా తుకాలు పోయడానికి నారు మళ్ళు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకోసం విత్తనాలు, ఎరువులను స్టాక్ చేసుకోవడానికి డీలర్ షాపుల వద్ద బారులు తీరుతున్నారు.గతంలో నాసి రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు నాణ్యమైన వాటి కోసం వెతుకుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పోరేషన్ ద్వారా అమ్మే సబ్సిడీ విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు.

సకాలంలో రైతు భరోసా సాయం అందేనా?

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పెట్టుబడుల కొరకు ఎకరానికి 15 వేల రూపాయల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా సాయం సకాలంలో ఇస్తారా అన్న మీమాంస ఏర్పడింది. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకం అమలు చేయాలంటే అనేక రకాల ఆటంకాలు, ఒడిదుడుకులు తప్పవని అధికారులు అంటున్నారు. ముఖ్యంగా భూమి యజమాని పేరు మీద ఉన్న భూమిని ఇతరులకు కౌలుకు ఇస్తే రైతు భరోసా సొమ్ము ఎవరికిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రకారం రైతు భరోసా కౌలు రైతులకు మాత్రమే ఇస్తే పట్టాదారులు భూముల కౌలును పంచే అవకాశం ఉంది .లేక ఇద్దరికీ ఇవ్వదలిస్తే ప్రభుత్వంపై అధికంగా ఆర్థిక భారం పడుతుందని వ్యవసాయ రంగ నిపుణులు అంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంలో రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎరువులు విత్తనాలతో పాటు ఇతర వ్యవసాయం ఖర్చులకోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా తక్షణమే రైతు భరోసా అందించాలని రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నది.

ఫోన్ ట్యాపింగ్‌ను పక్కదారి పట్టించే కుట్ర

- కెసిఆర్‌ను రక్షించడమే బిజెపి లక్ష్యం
- బిజెపి ఇందిరాపార్క్ ధర్నాపై మండిపడ్డ జీవన్ రెడ్డి

హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) : ఫోన్ ట్యాపింగ్ అంశంపై జరుగుతన్న దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు బీజేపీ యత్నిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతోందన్నారు. కెసిఆర్‌ను రక్షించడమే బిజెపి లక్ష్యంగా ఉందని శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో అన్నారు. బిజెపి ఇందిరాపార్క్ ధర్నాపై మండిపడ్డ జీవన్ రెడ్డిఈ కేసులో విచారణ జరుగుతన్న క్రమంలో కావాలనే బిజెపి ధర్నాకు దిగిందని కాంగ్రెస్ నేత కౌంటర్ ఇచ్చారు. కేసు విచారణను పక్కదారి పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రాకుండా ఉన్నంత వరకు బీజేపీ ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీరియస్‌గా దృష్టి సారించిందని తెలిపారు. ఇన్వెస్టిగేషన్ ఇంకా కొనసాగుతోందని, మరిన్ని కీలక విషయాలు త్వరలో వెలుగులోకి వస్తాయని చెబుతున్నట్లు జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందన్న జీవన్‌రెడ్డి.. అందుకు ప్రతిఫలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి కేసీఆర్‌ను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందుకే ఈ అంశంపై నిరసనలు చేపట్టారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో రాష్ట్ర పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే రాధాకిషన్ రావు స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారన్నారు.

ఆయుధాలు ఉన్నవారు వివరణ ఇవ్వాలి

- రాచకొండ సీపీ తరుణ్ జోషీ

హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) : రాచకొండ కమిషనరేట్ పరిధిలో లైసెన్స్‌డ్ ఆయుధాలపై సీపీ తరుణ్ జోషి దృష్టి సారించారు. లైసెన్స్‌డ్ ఆయుధాలకు సంబంధించి పలు ఫిర్యాదులు రావడంతో కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి జోన్లో ఆయుధ లైసెన్సులు కలిగిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆయుధ లైసెన్స్, ఆయుధాలు కలిగి ఉన్న వారు, వాటిని రెన్యూవల్ చేసుకోదలచుకున్న వారు, ఆయుధాలు తమకు ఎందుకు కావాలో అన్న విషయంపై కమిషనర్ కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని కోరారు. ఆయుధ లైసెన్స్‌లు ఉన్న వారు 30 రోజుల్లోగా కమిషనర్ కార్యాలయంలో హాజరై వివరణ ఇవ్వని పక్షంలో ఎలాంటి నోటీసులు లేకుండా ఆయుధ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సీపీ హెచ్చరించారు.

వరంగల్ జిల్లాలో వేర్వేరు విషాద ఘటనలు

- చిన్ని చిన్న కారణాలతో పిల్లల ఆత్మహత్య

వరంగల్, మే 31 (జనంసాక్షి) : ఎండలో ఆడుకోవద్దన్నందుకు ఒకరు.. నచ్చని హెయిర్ కటింగ్ చేయించారని మరొక బాలుడు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ హృదయవిదారక సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో చోటు చేసుకుంది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మైసంపల్లికి చెందిన సిద్దు(9) మూడో తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో ఎండలో ఎక్కువగా తిరుగుతూ ఆడుకుంటున్నాడు. దీంతో ఎండలో తిరగవద్దని తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన సిద్దు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మరో సంఘటనలో మహబూబాబాద్ జిల్లా గంగారాం మండలం చింతగూడెం గ్రామానికి చెందిన కాంతారావు చిన్న కుమారుడు హర్షవర్ధన్ (9) హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నాడు. వేసవి సెలవులకు ఇంటివద్దకు వచ్చాడు. కాగా, తండ్రి ఇష్టం లేని హెయిర్ కటింగ్ చేయించాడని హర్షవర్ధన్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పిల్లల మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బిషప్ తుమ్మబాలకు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, మే31 (జనంసాక్షి) : సికింద్రాబాద్ సెయింట్ మేరీ స్కూల్‌లో విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మబాల పార్థివ దేహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సమాజ నిర్మాణంలో తుమ్మబాల ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ప్రజలకు శాంతి, మతసామరస్యం, విద్యను అందించారని తెలిపారు. వ్యక్తిగతంగా ఆయన తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో, 2023 శాసనసభ ఎన్నికల్లో తమను మంచి మనసుతో ఆశీర్వదించారని చెప్పారు. వారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఆయన మరణం వారి అభిమానులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని చెప్పారు. వారి సేవలను కొనియాడుతూ.. వారి సందేశ స్ఫూర్తితో ముందుకుసాగాలని తెలిపారు.

జూనియర్ కాలేజీలకు ముగిసిన సెలవులు

- నేటినుంచి ఇంటర్ తరగుతలు పునఃప్రారంభం

హైదరాబాద్, మే 31 (జనంసాక్షి) : వేసవి సెలవులు ముగియడంతో జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను జూన్1 నుంచి ఇంటర్ తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 31తో సెలవులు ముగియనున్నాయి. దీంతో శనివారం నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 1గా నిర్ణయించారు. దసరా సెలవులు అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఉంటాయి. ఆసరా అనంతరం అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. హాఫ్ ఇయర్ పరీక్షలు: నవంబర్ 18 నుంచి 23 వరకు జరుగుతాయి. సంక్రాంతి సెలవులు జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు ఇస్తారు. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 17 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రీ ఫైనల్ పరీక్షలు వచ్చే జనవరి 20 నుంచి 25 వరకు కొనసాగుతాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి మొదటి వారంలో, థియరీ పరీక్షలు మార్చి మొదటి వారంలో ప్రారంభం అవుతాయి. 2024-25 విద్యా సంవత్సరానికి చివరి పని దినం మార్చి 29గా నిర్ణయించారు. వేసవి సెలవులు మార్చి 30 నుంచి జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే చివరి వారంలో ఉంటాయి.

మార్క్సిజంతోనే సమసమాజం సాధ్యం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

స్టేషన్ ఘన్పూర్ , మే 31 (జనం సాక్షి) : మార్క్సిజంతోనే సమాజంలో దోపిడీ పీడన అంతమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. శుక్రవారం రోజున సిపిఎం జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మండల కేంద్రంలోని ఐ కన్వెన్షన్ హాల్ లో రెండు రోజు లపాటు జరుగుతున్నాయి. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం స్టేషన్ ఘన్పూర్ మండల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎండి అబ్బాస్ హాజరై మాట్లాడుతూ వర్తమాన రాజకీయాలు జాతీయ అంతర్జాతీయ పరిస్థి తులపై బోధించారు. కార్మికుల శ్రమ శక్తితో పెట్టుబడు దారులు దోపిడీ చేస్తున్నారని శ్రమకు తగ్గ ఫలితం అందించకుండా కార్మికుల అదనపు శ్రమతో పెట్టుబడి దారులు సంపన్నులుగా ఎదుగుతున్నారని వారు అన్నారు. ఒక పూట కూడా తిండికి నోచుకోని పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని పాలకవర్గాలు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కోట్ల రూపాయల రుణాలను దేశసంపదను అప్పనంగాదోచి పెడుతున్నా రన్నారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం అవుతుందని అన్నారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొం టున్న సకల సమస్యలకు పరిష్కారం చూపేది మార్క్సి జమే అన్నారు. రెండో పూట క్లాసు సిపిఎం రాష్ట్ర నా యకుడు శోభన్ నాయక్ శాస్త్రీయ ఆలోచన సమాజ పరిణామం అనే పాఠాన్ని బోధించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు, యాదగిరి, రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్,కోడెపాక యాకయ్య, బోడ నరేందర్, ఎండి షబానా, బెల్లంకొండ వెంకటేష్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సాధం రమేష్ , గట్ల మల్లారెడ్డి, గుండెబోయిన రాజు తదితరు లు పాల్గొన్నారు.

విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- ఎవరైనా కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..
- నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తాం...
- జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ..

వరంగల్ ప్రతినిధి, మే 31 (జనంసాక్షి) : జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో విత్తనాల లభ్యత, వానాకాలం సాగుపై పాత్రికేయల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఈసారి గత ముందుగానే రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉనందున రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్యా విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. జిల్లాలో వచ్చే వానాకాలం ఈ సంవత్సరం లక్ష 5 వేల ఎకరాలలో వరి, 1 లక్ష 28 వేల ఎకరాలలో ప్రత్తి, 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న 15 వేల ఎకరాలలో మిరప పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదని ఎవరైనా కావాలని కృత్రిమ విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 7288894714 ఏర్పాటు చేసినట్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన పత్తి విత్తనాలు, ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ అమ్మితే నేరుగా కంట్రోల్ రూమ్ కు సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఫర్టిలైజర్ డీలర్ షాప్ వద్ద కంట్రోల్ రూమ్ నంబర్ ప్రదర్శించాలని ఆదేశించామన్నారు. లైసెన్స్ డీలర్ల వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు ఎక్స్పైర్ డేట్, పాకెట్ సీల్ మొదలగు పరిశీలించుకోవాలన్నారు. నిషేధం ఉందని నిషేధంలో ఉన్న డిటిసిసి70 విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. జిల్లాలో వరి, పత్తి జిలుగు విత్తనాల కు ఎలాంటి కొరత లేదని అన్నారు. జిల్లాకు 3 లక్షల 50 వేల పత్తి విత్తనాలు అవసరం ఉండగా 5 లక్షల 25వేల విత్తన ప్యాకెట్లను వివిధ విత్తన దుకాణాల డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని, ఇప్పటివరకు లక్ష 50 వేల విత్తనాలు విక్రయించబడ్డాయన్నారు.విత్తనాలు కొరత ఉన్నట్లు రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని, అపోహలు సృష్టిస్తున్నారని అలాంటి తప్పుడు సమాచారాన్ని రైతులు నమ్మొద్దని అన్నారు. విత్తనాలు కొనుగోలులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై అవగాహన పెంపొందించుకోవాలని దళారులను నమ్మి తక్కువ ధరకు వస్తుందని ఎటువంటి రసీదు బిల్లు లేని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని ఆయన సూచించారు. నకిలీ విత్తనాలు నియంత్రణకై ప్రభుత్వం రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఉద్యాన శాఖలతో టాస్క్ ఫోర్స్ కమిటీ వేసిందని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలపై పటిష్టమైన నిఘా పెట్టామని అన్నారు. ఇప్పటికే 2 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కొనుగోలులో రైతులకు రశీదు ఇవ్వాలని రశీదు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు బిల్లు ఇవ్వక పోతే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తులపై పీ.డి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ లో యజమానులకు డీలర్లకు నకిలీ విత్తనాలు అమ్మకూడదని నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్ ద్వారా చర్యలు తీసుకుంటామని సమావేశం ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా జిల్లాలోని క్లస్టర్లలో రైతు వేదికలలో విత్తనాలు కొనుగోళ్లు, అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతు వేదికలలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన, నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే కలిగి నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.రైతులు విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మేలైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడి సాధించాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం బ్యారేజీ వల్ల పొలాలు మునుగుతున్నాయి

- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి 100 మంది రైతుల వినతి

చెన్నూర్, మే ,31 (జనం సాక్షి) : అన్నారం బ్యారేజ్ వల్ల పంట పొలాలు మునిగిపోతున్న 100 మంది రైతులు ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి తో కలిసి హైదరాబాదులో ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. బీరెల్లి ముత్తరావు పల్లి సుందర శాల నరసక్కపేట దుగ్గినేపల్లి వెంకంపేట గ్రామాల రైతులు అన్నారం బ్యారేజ్ వల్ల తమ పంట పొలాలు మునిగి ప్రతి ఏటా నష్టపోవడం జరుగుతుందని 100 మంది రైతులు మొర పెట్టడం జరిగింది. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమస్యకు వెంటనే అధికారులకు తెలియజేసి ఆయకట్టు కట్టడానికి 200 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సమస్యను తెలుపగానే వెంటనే స్పందించి సానుకూలంగా ఆయకట్టు కట్టడానికి హామీ ఇచ్చిన సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తపరుస్తూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకట స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

అప్పులు తీర్చలేక హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

మహబూబాబాద్ ప్రతినిధి, మే31 (జనంసాక్షి) : అప్పుల బాధ తాళలేక మనస్థాపానికి గురై ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బత్తిని మనోహర్(50) అనే హెడ్ కానిస్టుబుల్ చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నాడు. శుక్రవారం పట్టంలోని నరసింహనగర్ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని హెడ్ కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడు మనోహర్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీస్ కంట్రోల్ రూమ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నివాళి అర్పించిన ఎస్పీ

ఆత్మహత్య చేసుకొని మరణించిన బత్తిని మనోహర్, హెచ్ సి - 318 పార్థివ దేహానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీస్ వెల్ఫేర్ తరపున ఫ్యూనరల్ చార్జెస్ కింద 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
01 జూన్ 2024

విపత్తులను సామాజిక సమస్యలుగా గుర్తించాలి

మే 29 నాడు దేశరాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 52.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. రాజస్థాన్‌లోని ఫలోడి లో 51 డిగ్రీల సెల్సియస్, హర్యానాలోని సిర్సాలో 50.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఇంకో ప్రక్క మణిపూర్లో వరదలు. ఇవన్నీ వాతావరణ మార్పులకు ఒక హెచ్చరికలాంటిదనే విషయం తెలుసుకోవాలి. రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా ఎదుర్కోవలసి ఉంటుంది. అధికవేడి, తుపానులు, వరదలు లాంటి వాతావరణ విపత్తులు వచ్చినప్పుడు జనాలు గగ్గోలు పెడతారు. కొన్ని రోజుల తరువాత షరా మామూలే! ఇలా జరగడానికి మనకందరికీ కారణాలు తెలుసు.

ఇటువంటివి రాకుండా మనం ఏమి చేయాలి ? ఏవి చేయకూడదు ? వీటిని ఎలా పరిష్కరించాలి ? అని ఆలోచించి ఆచరణలో పెట్టాలి. అంతే తప్ప "నవ్వి పోదురు గాక నాకేమీ సిగ్గు" అనే చందాన్న ఉండకూడదు. మనం మన ఆరోగ్యం మీద ఎంత శ్రద్ధ తీసుకుంటామో అదే శ్రద్ధ పర్యావరణ ఆరోగ్యం మీద కూడా దృష్టి పెట్టాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అనేది ప్రకృతికి కూడా వర్తింపజేయాలి. ఎందుకంటే మనం జీవించాలంటే వాతావరణం సహకరించాలి. లేదంటే మన మనుగడకే ప్రమాదం. ముందుగా ఇటువంటి విపత్తులను సామాజిక సమస్యలుగా పరిగణించాలి. విపత్తులు వచ్చిన తరువాత కోట్ల రూపాయలు తక్షణ ఉపశమనం కోసం ఖర్చు పెడతారు. ఈ విపత్తులకు కారణాలు మనకు తెలుసు. అందువలన ముందుగానే మేల్కొని విపత్తులు రాకుండా దీర్ఘకాలిక చర్యలను చేపట్టాలి. దీనివలన భవిష్యత్తులో మనం మంచి ఫలితాలను పొందొచ్చు. ప్రజలకు ముందు అవగాహన పరచాలి. రాజు గారి పాలు – నీరు కథలా కాకుండా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పర్యావరణం గురించి పనిచేయాలి. ఎవరి సుఖం కొసం వారు చూసుకుంటున్నారు. విపరీతంగా ఎ.సి లు, ఫ్రిజ్లు, ప్లాస్టిక్ లను, విద్యుత్తును విరివిగా వాడేస్తున్నాం. అందరూ అలానే అనుకుంటున్నాం. ప్రకృతి మాత్రం కొంతవరకే భరిస్తుంది. తరువాత తన పనితాను చేసుకుంటుంది. అప్పుడు గోల పెట్టినా ఏమీ చేయలేము. మన పిల్లల భవిష్యత్తు కోసం బాగా చదివిస్తాం. ఆస్తులు కూడబెట్టి ఇస్తాం.కానీ వారు సుఖంగా జీవించాలంటే పర్యావరణం సహకరించాలనే విషయం మర్చిపోతున్నాం. అందువలన అందరూ పర్యావరణం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వాలు కూడా దృష్టి పెట్టాలి. పర్యావరణ రక్షణ కోసం మరికొన్ని చర్యలు తీసుకోవాలి. ఉల్లంఘించిన వారిపై ఉక్కుపాదం మోపాలి. కాదు లేదంటే మరికొన్ని వైపరీత్యాలు అనుభవించడానికి రెడీగా ఉండాలి.

ఢిల్లీలో అధిక వేడికి కారణం: ఢిల్లీ లోని అధిక వేడికి కారణాలేమి టో ఒకసారి చూద్దాం. ఢిల్లీలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకు కారణం రాజస్థాన్ నుండి వీస్తున్న వేడి తేమతో కూడిన గాలులు ముందుగా ఢిల్లీ శివార్లను తాకడమే. రాజస్థాన్, హర్యానా నుండి పొడితో కూడిన వెచ్చని గాలులు, హీట్ వేవ్స్ కూడా కారణమే. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అధిక రోజువారీ గరిష్ట ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వేడి తరంగాలు పెరుగుతున్నాయి. సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు ఒక ప్రాంతంలో హీట్‌వేవ్ ప్రకటించబడుతుంది. ఒక స్టేషన్ యొక్క గరిష్ట ఉష్ణోగ్రత మైదాన ప్రాంతాలలో కనీసం 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ, తీరప్రాంత స్టేషన్లలో 37 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ, కొండ ప్రాంతాలలో కనీసం 30 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉంటే హీట్ వేవ్స్ గా పరిగణిస్తారు. మనదేశం చాలా కాలంగా హీట్‌వేవ్‌ల బారిన పడింది. గత కొన్ని దశాబ్దాలుగా పెరిగిన వాతావరణ మార్పుల కారణంగా వేడి తరంగాల ప్రభావం కూడా గణనీయంగా పెరిగింది. రాజస్థాన్ , గుజరాత్ ,ఉత్తరప్రదేశ్ , ఢిల్లీ , హర్యానా , పంజాబ్ , మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు హీట్‌వేవ్‌ల వల్ల ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి.

హీట్‌వేవ్స్ పెరగడానికి సహజ కారణాలుగా అధిక వాతావరణ పీడన వ్యవస్థలు, ఎల్ నినో, లానినొ లాంటి వాతావరణ వైవిధ్యాలు, కరువు, పొడి పరిస్థితులు, గాలి రవాణాలో మార్పులు, భౌగోళిక పరిస్థితులు మొదలైనవి. గ్లోబల్ వార్మింగ్ కూడా అధిక ఉష్ణోగ్రతలకు కారణం. మానవపరంగా శిలాజ ఇంధనాలను అధికంగా వాడుతున్నారు. అటవీ నిర్మూలన చేస్తున్నారు. ప్లాస్టిక్ లను వాడుతున్నారు. హరిత వాయువులకు కారకాలైన అనేక ప్రకృతివిరుద్ధ పనులను చేస్తున్నాం. అధిక జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలు, భవనాలు, కాంక్రీటు ఉపరితలాలు ఎక్కువ వేడిని గ్రహించి నిలుపుకుంటాయి. ఇది అధిక ఉష్ణోగ్రతలకు దారితీస్తుంది. సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు ఒక ప్రాంతంలో హీట్‌వేవ్ ప్రకటించబడుతుంది. ఒక స్టేషన్ యొక్క గరిష్ట ఉష్ణోగ్రత మైదాన ప్రాంతాలలో కనీసం 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ, తీరప్రాంత స్టేషన్లలో 37 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ, కొండ ప్రాంతాలలో కనీసం 30 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉంటే హీట్ వేవ్స్ గా పరిగణిస్తారు. మనదేశం చాలా కాలంగా హీట్‌వేవ్‌ల బారిన పడింది. గత కొన్ని దశాబ్దాలుగా పెరిగిన వాతావరణ మార్పుల కారణంగా వేడి తరంగాల ప్రభావం కూడా గణనీయంగా పెరిగింది. రాజస్థాన్ , గుజరాత్ , ఉత్తరప్రదేశ్ , ఢిల్లీ , హర్యానా , పంజాబ్ , మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు హీట్‌వేవ్‌ల వల్ల ఎక్కువగా ప్రభావితమ వుతున్నాయి. వేగవంతమైన వేడి పెరుగుదల శారీరక అనారోగ్యాలను కలిగిస్తుంది. విద్యుత్ డిమాండ్ పెరిగి గ్రిడ్ విఫలం అవడానికి అవకాశం ఉంటుంది. నీటి వనరులపై కూడా దీని ప్రభావం ఉంటుంది. నీటి వనరులు ఎండిపోవడం, వ్యవసాయం, గృహ అవసరాల కోసం నీటి లభ్యత తగ్గడం వలన నీటి వనరుల కోసం పోటీ పెరుగుతుంది. సాగునీటికు డిమాండ్ కూడా పెరుగుతుంది. వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. ఆహార అభద్రతను పెంచుతుంది. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ ప్రకృతిలో మరింత తీవ్రంగా ఉండే వేడి తరంగాల పెరుగుదల మానవ ఆరోగ్యంపై వినా శకరమైన ప్రభావాన్ని చూపి మరణాల సంఖ్యను పెంచుతాయి.

డీజే మోహన్‌రావు
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

సర్కార్ మారుతున్నది! నిజమేనా!

కేంద్రం లో సర్కార్ మారుతున్నది. నిజమేనా! అవును నేను అయితే మారాలనే ఓటేసిన అంటూ ముగ్గిరిలో ఇద్దరు చెబుతున్నారు. దేశం అంతా ఇదే పరిస్థితి ఉన్నది. ఇప్పుడిప్పుడే దేశ భవిష్యత్తు నిర్ణయించే జూన్ 4 దగ్గర పడుతుతున్న కొద్ది జనం మెల్ల మెల్లగా తాము ఎవరికి ఓటు వేసామో స్పష్టం చేస్తున్నారు.ఇది ప్రజల గ్యారంటీ ఓటు చెప్పిన మాట! కులమతాలకు అతీతమైన జీవితం గడుపుతున్న, లౌకికక వాదుల మాట! పక్కాగా రేపు జూన్ 4 న తీర్పు గా రానున్న గ్యారంటీ మాట! అమ్ముడు పోనీ, ఇలాంటి మభ్యపు మాటలకు, చేతలకు లొంగని ఓటు మాట! ప్రభుత్వం మారుతున్నది.బీజేపీ, ఎన్డిఏ స్థానే ఇండియా కూటమి సర్కార్ ఏర్పాటు కానున్నదని పలు కీలక, నేల మీద ఉండి చేసే సర్వే లు స్పష్టం చేస్తున్నాయి.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

దేశంలో గత పది ఏండ్ల బీజేపీ సర్కార్ లో పీఎం మోడీ వ్యక్తిగత హంగామా తప్ప ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం జరుగలేదు.ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, ఇవ్వలేదు, పైగా చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య 24 కోట్లకు పెరిగింది. ఐఐటీ పూర్తి చేసిన 7,000 మందికి ప్లేస్మెంట్ లేని పరిస్థితి వచ్చింది. దాదాపు 40 కోట్లు ఉన్న వలస కూలీలు, కాంట్రాక్టు కార్మికులకు పనులు సరిగా దొరకడం లేదు. కుటుంబ ఆదాయం 48 శాతం పడి పోయింది. రైతుల ఆదాయం డబుల్ అన్నారు. 60 శాతం పడిపోయింది. ఎవరేజ్ ఆదాయం నెలకు పదివేలు కూడ లేని పరిస్థితి వచ్చింది. పంటకు ఎమ్మెస్పి లేదు, రుణ మాఫీ లేదు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కారణంగా 28 కి పైగా ప్రభుత్వ రంగసంస్థలు అమ్మేసారు. లేదా లీజుకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. కారణంగా రెండు కోట్ల మంది ఉపాధి కోల్పోయారు. బతకడానికి దాచుకున్న పీఎఫ్ విత్డ్రా చేసుకున్నారు. లక్షల మంది పెరిగిన నిత్య అవసరాల ధరలు పెరగడం వల్ల పీఎఫ్ మొత్తం డ్రా చేసుకున్న వారి సంఖ్య రెండున్నర కోట్లు ఉంటది అంటున్నారు. బేటీ పడావో, బచావో అనేది వట్టి ముచ్చట అయింది. ఆచరణలో పీఎం మోడీ విఫలం అయ్యారని, హత్రాస్, కుస్తీ బిడ్డల మీద బీజేపీ ఎంపీ లైంగిక వేధింపులు, మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన, బనారస్ లో ని యూనివర్శిటి కాంపస్ లో ఒక యువతి పై బీజేపీ ఐటి సెల్ సభ్యుల అత్యాచార సంఘటన, కర్ణాటకలో మాజీ ప్రధాని దేవగౌడ మనవడు అయిన ఎంపీ మహిళల మీద వరుస అత్యాచారాల సంఘటనలు, వీడియో ల పరంపర, ఇంకా ఎన్నో సంఘటనల నేపథ్యం మహిళల పట్ల పీఎం మోడీ, బీజేపీ కి ఉన్న ఫేక్ గౌరవాన్ని బట్టబయలు చేసింది.

విద్వేషాలు రెచ్చ గొట్టే మాటలు!

బీజేపీ పార్టీ కి చెందిన కొందరు ఎంపీలు, ఎమ్మెల్యే ల, స్వయంగా పీఎం మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా ల విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు, విపక్షాల మీద, ముఖ్యంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పట్ల అబద్దాలు ప్రచారం చేయడం, కాంగ్రెస్ మ్యానుఫాస్టో లో లేని విషయాలను, మంగళ సూత్రాలు లాగి ఇతరులకు ఇచ్చేస్తారు లాంటి పక్కా ఫేక్ ప్రచారాలు, పీఎం తనని తాను ఒక దేవుడి లాగా ప్రచారం చేసుకోవడం, అప్రస్తుత, అవసరమే లేని హిందూ, ముస్లిం, ఈసాయి, మందిర్, మస్జీద్,చర్చ్ అంటూ మనుషులను కులం, మతం పేరిట విడదీయడం చేసారు. ఒకరి రిజర్వేషన్స్ లాగి మరొకరివి తగ్గించి, మైనారిటీ లకు ఇస్తారనే విద్వేశాల ప్రచారం, చివరికి గాంధీ, నెహ్రూ ల మీద కూడ తప్పుడు ప్రచారం చేయడం, భారత్ అంతా గౌరవించే,వారి పట్ల గౌరవం లేని మాటలు మాట్లాడుతూ, మూడో సారి అధికారం కోసం పీఎం మోడీ త్రయం, చేయని యాగి అంటూ లేదంటే అతిషయోక్తి కాదు!

దోస్తులకు రుణమాఫీ!

మరో వైపు పీఎం దోస్తులు అదాని, అంబానీ సహా 22 మందికి బ్యాంకుల నుంచి వాళ్ళు తీసుకున్న 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారు. అప్పుల తో గంటకు ఇద్దరు చొప్పున అప్పుల తో ఆత్మ హత్య చేసుకుంటున్న అన్న దాతలకు ఒక్క పైసా రుణ మాఫీ లేదు. నిరుద్యోగుల ఆత్మహత్య లు పెరిగాయి, వారికి ఉపాధి మార్గం లేదు. రైల్వే లు,హై వేలు, ఎయిర్ పోర్ట్ లు, పోర్ట్ లు, స్టేడియం లు, బొగ్గు బ్లాకులు, ఇన్సూరెన్స్ లు, ఇన్సూరెన్స్ లు, ముఖ్యమైన బ్యాంకులు ప్రైవేట్ పరం చేసి, చౌక బారుగా అమ్మేసారు. ఇంకా అమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ రుణాలు 160 లక్షల కోట్లు అయ్యాయి. ఇదంతా ఇప్పుడు సామాన్య జనం గమనించారు. గాలి మోటర్ లో తప్ప, కాలి నడక నడువని, జనం దగ్గరికి ఓట్ల కోసం తప్ప వెళ్ళని పీఎం మోడీ, భారత్ జోడో యాత్రలో కాలి నడకన 4 వేల కిలో మీటర్లు, ఆపై న్యాయ యాత్రలో మరో నాలుగు వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి దేశం పరిస్థితి ని, దేశ ప్రజల స్థితి గతులను దగ్గరుండి చూసి, అడిగి, వారితో కలియ తిరిగి తెలుసుకున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమ, ఆత్మీయ సందేశం, ఆచరణ ముందు పీఎం మోడీ పేలవం అయిపోయారు.ఇండియా కూటమి, కాంగ్రెస్ మ్యాను ఫాస్టో గ్యారంటీ ల ముందు పీఎం మోడీ ఆర్భాటపు ముచ్చట్లు వట్టివే అయిపోయాయి. పేద మహిళలకు ఖాతాలో ఏటా లక్ష రూపాయలు, నెలకు 8,500 రూపాయల చొప్పున వేసే గ్యారంటీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్స్,30 లక్షల ప్రభుత్వ ఖాళీల భర్తీ, చదువుకున్న నిరుద్యోగులకు ఏటా అప్రంటిషిప్ ఇచ్చి లక్ష రూపాయలు ఇచ్చే గ్యారంటీ, సైన్యంలో కేవలం నాలుగు ఏండ్ల కోసం అగ్నివిర్ పేరిట జరుగుతున్న భర్తీ ల రద్దు, గతంలో మాదిరి పర్మనెంట్ అపాయింట్ మెంట్ ఇచ్చుడు, రైతులకు రుణ మాఫీ, ఎమ్మెస్పి చట్టం చేయడం, ఉపాధి హామీ కూలీల వేతనం రోజుకు 400 రూపాయలకు పెంచడం లాంటి కాంగ్రెస్ గ్యారంటీ హామీలు, ఇండియా కూటమి లోని విపక్షాల ఐక్యత మాత్రమే పని చేసింది అనక తప్పదు!

చారిత్రక అవసరంగానే తెలంగాణ ఆవిర్భావం

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం 7వ నిజాం మీరు ఉస్మాన్ అలీఖాన్ ప్రభుత్వం ఆధీనంలో ఉండడం వల్ల తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించలేదు. తెలంగాణ రైతాంగ పోరాటం, కమ్యూనిస్టుల మరియు సబ్బండ వర్గాలతో ఉద్యమాలు జరగడంతో కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆధ్వర్యంలో "ఆపరేషన్ పోలో" నిర్వహించడం ద్వారా నిజాం నవాబు భారత ప్రభుత్వానికి లొంగిపోయినాడు. తెలంగాణను ఇండియన్ యూనియన్ లో కలుపుటకు అంగీకరించాడు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ఇండియన్ యూనియన్ లో విలీనమైంది. అటు పిమ్మట స్వర్గీయ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని కర్నూలు రాజధానిగా 1 నవంబరు 1953 నాడు భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అటు పిదప కొన్ని కారణాల వలన హైదరాబాదు రాజధానిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేశారు.

తెలంగాణ ప్రాంతం భాష,సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగలు మిగతా ప్రాంతాల కంటే భిన్నమైనవి. ప్రత్యేకమైనవి. తెలంగాణ ప్రాంతము క్రమంగా నీళ్లు, నిధులు, నియామకాలలో అన్యాయానికి గురి కాసాగింది. తెలంగాణ భాష, సంస్కృతులు అవహేళనకు గురి అయినాయి, తెలంగాణ భాషను హాస్యనటులకు, విలన్ పాత్రలకు పరిమితం చేసినారు.

తెలంగాణ ఉద్యమంలో ఇది అతి పెద్ద ఉద్యమం. 1969లో ప్రారంభమైనది. మొదట ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, తర్వాత రాజకీయ నాయకులు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారు, కాళోజీ నారాయణ రావు గారు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ సారథ్యం వహించారు. తెలంగాణ ప్రజలు తెలంగాణ ఉద్యమకారులు వారి వెంట నడిచారు. కొన్ని అనివార్య కారణాలవల్ల అప్పుడు తెలంగాణ రాష్ట్ర కల సాకారం కాలేదు. 369 మందికి పైగా విద్యార్థి, ఉద్యమకారులు అమరులైనారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం:- 2001 ఏప్రిల్ 27న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి అనే రాజకీయ పార్టీ ఉద్భవించినది. శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు తెలంగాణ నైసర్గిక స్వరూపం పట్ల, భాష సంస్కృతుల పట్ల విస్తృత అవగాహన కలిగిన వారు. తెలంగాణకు నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాలపై అనర్గళంగా వివరించగల దిట్ట. తెలంగాణ వ్యాప్తంగా అనేక సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలంగాణ ఆకాంక్షను సజీవం చేశారు, తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన ఎన్నికలలో పోటీ చేసి అనేక స్థానాలలో ఎమ్మెల్యే సీట్లను గెలవడం, తెలంగాణ పట్ల సానుకూల ధోరణి రాకపోవడంతో ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయడంతో తెలంగాణ ఉద్యమం తీవ్రమైంది.

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు సూత్రాలు ప్రతిపాదించారు. 1.తెలంగాణ భావవ్యాప్తి. 2.ఉద్యమం. 3. రాజకీయ నిర్ణయాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించవచ్చు అన్నారు. ప్రొఫెసర్ కోదండరాం గారి ఆధ్వర్యంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఏర్పాటు చేసి చిన్న కరదీపికలను ముద్రించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను వివక్షతలను కళాశాల, విశ్వవిద్యాలయాల విద్యార్థులలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రగుల్కొల్పారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థులే కీలకపాత్ర పోషించారు. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసి, నినాదాలతో తెలంగాణ ఉద్యమాన్ని హోరెత్తించారు. ప్రజలు, ప్రజా సంఘాలు, కళాకారులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, డాక్టర్లు, రాజకీయ నాయకులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. పలు సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, రైలు రోకోలు, రోడ్లపై వంటావార్పు, సాగరహారం మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, బతుకమ్మ ఆటలు, కోలాటాలు మరియు జై భోలో తెలంగాణ వంటి చలనచిత్రాలు, ఉర్రూతలూగించే తెలంగాణ ఉద్యమ గీతాలు.. మొదలగు ఉద్యమరూపాలు తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చినాయి.

కరీంనగర్ లో జరిగిన భారీ బహిరంగ సభలో యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ ప్రజలనుద్దేశించి, "మీ మనసులో ఏముందో నాకు తెలుసు. మీ కోరికను త్వరలో నెరవేర్చుతాము" అని తెలంగాణ ఇస్తామని చెప్పకనే చెప్పినారు. తెలంగాణ ఉద్యమానికి పరిష్కారం చూపడానికి కోనేరు రామకృష్ణారావు కమిటీ, ప్రజల అలీ కమిటీ, ప్రణబ్ ముఖర్జీ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ మొదలగు కమిటీలను వేసినారు. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు సరికదా, ఉద్యమం ఆగలేదు. వివిధ రాజకీయ పార్టీలను సమన్వయ పరిచి, తెలంగాణ ఏర్పాటు మద్దతు కూడగట్టుటకై ప్రొఫెసర్ కోదండరాం చైర్మన్ గా రాజకీయ జేఏసీని ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ జేఏసీ లో భాగస్వాములైనాయి. 1996లో వరంగల్ లో తెలంగాణ విద్రోహసభ, 1997లో నక్సలైట్లు తెలంగాణకు అనుకూల తీర్మానం, 1998లో తెలంగాణ జన సభ మొదలగు సభలు జరిపి ప్రజలను చైతను పరిచారు. 2000 సంవత్సరంలో మూడు చిన్న రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయినా, తెలంగాణ ఏర్పాటు జరగలేదు. తెలంగాణ ఉద్యమం ఆగ లేదు. పల్లె నుండి పట్నం వరకు, పసి పిల్లవాడి నుండి పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది విద్యార్థులు, ఉద్యమకారులు బలిదానమయ్యారు.

చిన్న రాష్ట్రాల ఏర్పాటు.. ఆర్టికల్ 3 : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు మైనారిటీ ప్రాంత ప్రజల డిమాండ్ ను నెరవేర్చుటకు రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ని పొందుపరిచినారు. ఆర్టికల్ 3 ప్రకారము లోక్ సభలో ఏదైనా ప్రాంతాన్ని ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు కరీంనగర్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంతో ఉద్యమం మరింత బలపడింది. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తేది: 03 అక్టోబర్ 2013 నాడు తెలంగాణ ఏర్పాటుపై ప్రకటన చేసింది. తేది:18 ఫిబ్రవరి 2014నాడు తెలంగాణ బిల్లును లోకసభలో ప్రవేశపెట్టారు. సుదీర్ఘ చర్చ అనంతరం లోక సభలో తెలంగాణ బిల్లు పాస్ అయింది. తదుపరి తెలంగాణ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినారు. వాదోప వాదనల అనంతరము రాజ్యసభలో తేది: 20 ఫిబ్రవరి 2014 నాడు ఆమోదం పొందింది. తేది:01 మార్చి 2014 నాడు తెలంగాణ బిల్లు రాష్ట్రపతి ఆమోదం లభించగా, తేది: 02 జూన్ 2014 నాడు హైద్రాబాద్ రాజధానిగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయింది. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా ఏర్పడింది.

తెలంగాణ యావత్తు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని తేది: 2 జూన్ 2014 నాడు జరుపుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావము చారిత్రక అవసరమే కాకుండా, అనివార్యమైంది కూడా. ప్రతి సంవత్సరం జూన్ 2 నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ అంతటా జరుపుకుంటున్నారు. తెలంగాణ ఏర్పడి 2 జూన్ 2024 నాటికి 10 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, ఇంకనూ తెలంగాణ ఆత్మ గౌరవం, తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

(రేపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా)
గూళ్ళ వెంకటయ్య
ప్రధానాచార్యులు
ప్రభుత్వ జూనియర్ కళాశాల
మంగపేట, ములుగు జిల్లా

తెలంగాణ సాధించుకున్నామనే తృప్తి

అది మొట్టమొదటి తెలంగాణ పోరాటం 1969-70 అప్పుడు నేను ఎల్లారెడ్డిపేట హైస్కూల్లో పదవ తరగతి. నేను హైస్కూల్ ప్రెసిడెంట్ ఎన్నికయ్యాను. (ఓటింగ్ ద్వారా గొడవల మధ్య) అప్పుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సారథ్యంలో తెలంగాణ ఉద్యమం మొదలయ్యింది. అప్పుడు ప్రజలు కాక స్టూడెంట్స్, హైస్కూల్, కాలేజీ యూనివర్సిటి విద్యార్థులే ఎక్కువ పాల్గొన్నారు. అప్పటి నుండి 1976 వరకు స్కూల్స్, కాలేజీ, డిగ్రీ చదువు వరకు విద్యావ్యవస్థ చాలా దెబ్బతిన్నది. నా విద్యార్థి కెరీర్ చాలా దెబ్బతిన్నది.

నేను రాచర్ల బొప్పాపూర్ లో 1969లో తెలంగాణ ఆఫీసు కూడా ఓపెన్ చేసినాను. నాటీమ్లో అల్తాఫ్లస్సేన్, గాండ్ల అంజనేయులు, ఇతర క్లాస్మేట్స్ మరియు గొల్లపల్లి కీ.శే. పాతూరి సత్యనారాయణరెడ్డి విద్యార్థి కాకున్నా మాతో సహకరించాడు. స్కూల్స్ బైకాట్ చేయడం, కాలేజీలతో సహా అప్పటి అనుభూమి కష్టములు.

అప్పుడు మేము పాడిన పాటలు
గోంగూర కానేవాలే గో ఆంధ్ర బ్యాక్ వాల
పోకుంటే చూడు మల్ల – మారేంగే లాతు సాలా

అప్పుడు పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. మన కరీంనగర్ నుండి తెలంగాణ ప్రజా సమితి నుండి ఎంఎస్ సత్యనారాయణరావు "పార గుర్తు" కామారెడ్డి కూడా మన కరీంనగర్ నియోజక వర్గంలోనే ఉంది. కామారెడ్డిలో రాత్రి బహిరంగ సభలో మేము పాల్గొన్నాము. అ కష్టము మా జీవితంలో మరపురాని సంఘటన ఏమిటంటే ఆ రోజుల్లో కమ్యూనికేషన్, ట్రాన్స్పోర్టు సౌకర్యము లేదు. పోంగ పోయినాము కానీ రాంగ రాత్రి 11–00గంటలు అయింది. అప్పుడు మా వద్ద ఎవ్వరి వద్ద డబ్బులు లేవు. గత్యంతరము లేక కామారెడ్డి నుండి నడక ప్రారంభించినాము. అది చలికాలం ఆకలి మార్గమధ్యలో వెన్నెలలో చేండ్లలో శనిగ చేసును గుర్తించాము. ఆ శనగ పీకి కాల్చుకొని తినేటప్పుడు ఆ చీకటిలో శనగలతో పాటు బొగ్గుముక్కలు కూడా నోట్లోకి వచ్చేవి. అక్కడి నుండి భవానిపేటకు చేరుకుని అప్పుడు అక్కడ చెక్కెర ఫ్యాక్టరీ ఉండేది అక్కడ చెరుకు గడలు తిని కడుపునింపుకొని అదే ఫ్యాక్టరీకి చెందిన లారీలో బొప్పాపూర్ 2 గంటల రాత్రికి ఇల్లు చేరుకున్నాము. "జై తెలంగాణ" అంటే బస్సులో టికెట్ తీసుకునేది లేదు. అప్పుడు (1969–70) ఓయూ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఉద్యమం నడిచేది. ఆ పీరియడ్లో ఓయూ అధ్యక్షులుగా శ్రీ మల్లిఖార్జున్ పిలుపు మేరకు హైద్రాబాద్లో సభలు, సమావేశాలలో పాల్గొనేది. స్క

అంతర్గత ఒప్పందాలు..అదనపు అంతస్తులు

- విద్యుత్ స్తంభాన్ని ఆక్రమించి నిర్మాణం
- పాత భవనాలకు కొత్త అనుమతులు

మల్కాజిగిరి, మే 31 (జనం సాక్షి)

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో పాత భవనాలకు కొత్త అనుమతులు ఇచ్చి టౌన్ ప్లానింగ్ అధికారులు చరిత్ర సృష్టిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన టిఎస్ బిపాస్‌లో అనుమతులు తీసుకున్న నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కుల్చివేసే అధికారం సంబంధిత అధికారులకు ఉన్నప్పటికి అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి పాత బిల్డింగులకు కొత్త అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. 20 సంవత్సరాల క్రితం కట్టిన బిల్డింగుల పిల్లర్ల నాణ్యత ప్రమాణాలు చూడకుండా నిర్మాణదారులు ఇచ్చే ముడుపులకు అలవాటు పడి అనుమతులు ఇస్తూ త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి సున్నం వేసుకోవాలని సలహాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మౌలాలి డివిజన్‌లో 20 ఫీట్ల గల్లీలో ఎలాంటి సెట్ బ్యాకులు లేకుండా విద్యుత్ స్తంభాన్ని కబ్జా చేసి ఓ వ్యక్తి నిర్మాణం చేపట్టిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవన నిర్మాణ దశలో కార్మికులకు విద్యుత్ షాక్ తగిలి జరగరానిది ఏమైనా జరిగితే బాధ్యులు ఎవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పురాతన భవనాలకు అధికారులు ఒక ఫ్లోర్‌కు అనుమతులు మంజూరు చేస్తే నిర్మాణదారులు దానిపై రెండు మూడు ఫ్లోర్ల నిర్మాణాలకు అంతర్గత ఒప్పందాలు కుదుర్చుకొని అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి మల్కాజిగిరి సర్కిల్‌లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ చేస్తున్న అధికారులపై, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిమ్స్‌లో పలువురు ఉద్యోగుల పదవీ విరమణ

ఘనంగా సన్మానించిన నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప

ఖైరతాబాద్, మే 31 (జనం సాక్షి) : నిమ్స్ ఆసుప త్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు శుక్ర వారం పదవీ విరమణ పొందారు. ఆసుపత్రిలోని లెర్నింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రి సంచాలకులు నగరి బీరప్ప వారిని ఘ నంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఆసు పత్రికి చేసిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమ ణ పొందిన వారిలో స్టాఫ్ నర్స్ తిరుపతమ్మ, శ్రీధర్ ఫైనాన్స్ కంట్రోలర్, గిరిధర్ ల్యాబ్ అసిస్టెంట్, నాగే శ్వర్ రావ్ ఏసి మెకానిక్, తిరుపతి రావ్ సినియర్ రేడియోగ్రఫర్, ఉషా రాణి సీనియర్ ఫార్మసిస్ట్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డా. శాంతీవీర్, డా. ఉషా, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పద వీ విరమణ చేస్తున్న తోటి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించాలి

కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం, మే 31 (జనం సాక్షి)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించగా, మొయినాబాద్ చిలుకూరు గ్రామంలోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ కేంద్రంలో కొనసాగుతున్న యూనిఫామ్‌ల తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని జతల యూనిఫామ్ లను సిద్ధం చేశారు, ఇంకా ఎన్ని జతలు కుట్టాల్సి ఉంది, క్లాత్ మెటీరియల్ అందుబాటులో ఉందా, ప్రతిరోజూ సగటున ఎన్ని యూనిఫామ్ లను తయారు చేస్తున్నారనే తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడానికి ముందే యూనిఫామ్‌లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్‌లు అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫామ్‌లు కుట్టేలా పర్యవేక్షణ జరపాలని, నిర్దిష్ట గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫామ్‌ల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను తనకు రోజువారీగా అందించాలని అధికారులను ఆదేశించారు.

యాచారంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ పనులు భేష్

కేంద్ర బృందం

యాచారం, మే 31(జనం సాక్షి)

యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ, చింతపట్ల నస్దిక్ సింగారం గ్రామాలలో కేంద్ర కమిటీ బృందం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. అవనింద్ర కుమార్,కిరణ్ చరణ్ పాండే,కిరణ్ ప్మాలి, హన్సల్ సూతర్, పంకజ్ రాణా ప్రోగ్రాం ఆఫీసర్లు, అమిత్ కుమార్,శివం లోహం అభివృద్ధి అధికారులు యాచారం అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, ఏపీవో ఉమారాణి, ఐకెపి ఎపిఓ లింగయ్య, ఆధ్వర్యంలో పర్యటించారు. గడ్డ మల్లయ్యగూడ గ్రామంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి కేంద్ర బృందం ఆధ్వర్యంలో పండ్ల తోటలు తదితర ఎంఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా సాగుచేసిన పనులను పరిశీలించి రైతులు అచ్చన్న పర్వతాలు, బోజీ రెడ్డిలతో ముఖాముఖి జరిపించారు. కేంద్ర ప్రభుత్వం రుణాలు పనుల నుండి సబ్సిడీ ద్వారా పొందిన వ్యవసాయ రంగంలో అభివృద్ధి అంశాలపై విషయాలను అడిగి తెలుసుకున్నారు. చింతపట్ల గ్రామంలో పర్యటించిన అధికారులు గ్రామంలోని ప్రధాన వీధిలో నాటిన మొక్కలు పెరిగి చెట్లుగా ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించినట్లు అధికారులు పేర్కొన్నారు. నజ్ధిక్ సింగారం గ్రామంలో అమృత్సర్ సరోవర్ పనులు ఎంతో అద్భుతంగా జరిగాయని అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకమందు అధికారులు ఫోటో ది సంబంధిత గ్రామ సెక్రెటరీ మాజీ ప్రజాప్రతినిలను ప్రశంసించారు. సిసి రోడ్డు నిర్మాణంలో నేమ్ ప్లేట్ పెట్టలేదని చిన్న విమర్శ చేశారు తప్ప మిగతావన్నీ ఎంతో అద్భుతంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్లతో వెయ్యి కోట్లు సేకరణ

ఖైరతాబాద్, మే 31 (జనం సాక్షి) :

ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్, అనేది భారత దేశంలో అతి పెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫినాన్స్ సంస్థ(ఎన్‌బిఎఫ్‌సి- ఏంఎఫ్ఐ) ఇది సూరక్షితమిన బాండ్స్ యొక్క సా మాజిక జారీ ద్వారా 1,000 కోట్ల రూపాయలను సే కరించిందని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ ఎండి, సీఈవొ వెంకటేష్ శుక్రవారం నగరంలో విడుదల చేసి న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడు తూ.. వీటిని క్యాపిటల్‌ని నాద ఆడానికి, వ్యాపార ఎదుగుదల కోసం ఉపయోగపడుతుంది. బాండ్స్ 10.50 శాతంని ఆఫర్ చేస్తున్నాయన్నారు. ఎక్కువ స్థాయి సంరక్షణని అందిస్తున్నాయన్నారు. ఈ జారీ జూన్ 3న మొదలయ్యి జూన్ 14 ముగుస్తుందన్నారు.

టీజీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘునాథరావు పదవీ విరమణ

సీటీఎం జీవన్ ప్రసాద్‌తో పాటు మరో ఏడుగురు రిటైర్డ్

హైదరాబాద్ మే 31 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-ఆపరేషన్స్ టి.రఘునాథరావు పదవీ విరమణ పొందారు. చీఫ్ ట్రాఫిక్ మేనేజర్-ఆపరేషన్స్ పి.జీవన్ ప్రసాద్‌తో పాటు మరో ఏడుగురు రిటైర్డ్ అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్టీసీకి ఎన్నో ఏళ్ల పాటు సేవలందించిన వారిని టీజీఎస్ఆర్టీసీ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని సంస్థ నిర్వహించింది. కుటుంబ సభ్యుల సమక్షంలో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన వారందరినీ శాలువ కప్పి ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీవోవో డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్ప, హెచ్వోడీలు, ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

టేక్మాల్ మే 31 (జనం సాక్షి)

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. టేక్మాల్ మండలంలోని సాలోజిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం మరియు ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆదర్శ పాఠశాలలకు రెండో విడత 25 శాతం నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50 శాతం నిధులువిడుదల చేశామని వీటిని వినియోగించుకుని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5 వ తారీఖులోగా పూర్తి చేయాలని డిఈ మరియు ఏఈని ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, సెక్టోరియల్ ఆఫీసర్ సుదర్శన్ మూర్తి,మండల విద్యాధికారి నీలకంఠం, బుచ్చయ్య నాయక్, డిఈ పంచాయతీరాజ్ శ్రీనివాస్ ఏఈ గోపాల్ తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో రియాజుద్దీన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

- సెకండ్ ఆలస్యమైన అనుమతి నిరాకరణ
- జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి ప్రతినిధి, మే 31 (జనం సాక్షి)

జూన్ 9వ తేదిన జరిగే ప్రతిష్టాత్మక గ్రూప్ -1 పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి పోలీస్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్స్, డిఆర్ఓ, ఆర్డీవో, ఆర్సి, రూట్ మొబైల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రూప్-1 పరీక్షకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడానికి పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత ఏర్పాట్లు చేసున్నట్లు తెలిపారు. జిల్లాలో వ్యాప్తంగా ఉన్న 16 సెంటర్లలో మొత్తం 9672 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, 16 సెంటర్లను 6 రూట్స్‌గా విభజించి, ఆర్మూడ్ సిబ్బందితో ఎస్కర్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని యస్.హెచ్.ఒ.లకు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం వద్ద తిరగటానికి విలులేదన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాప్ లు ఉండడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ.. జూన్ 9వ తేదిన జరగనున్న గ్రూప్1 పరీక్షకు సంభందించి, రేపటి నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ అవుతాయని, హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకున్నా అభ్యర్థులు ముందస్తుగా చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, డియస్పి. సత్యయ్య గౌడ్, డిఆర్ఓ పద్మజా రాణి, ఆర్డీవో వసంత కుమారి, ఆర్సి, రూట్ మొబైల్ అధికారులు, యస్బి. ఇన్స్పెక్టర్స్, మల్లేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్, నవీన్, ఆర్ఐ. రాజశేఖర్ రెడ్డి, ఐటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌తోనే తెలంగాణ సాధ్యమైంది

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కెసిఆర్ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే కెసిఆర్ అని దేశ ప్రజలకే కాక ప్రపంచానికే తెలుసని, కెసిఆర్‌తోనే తెలంగాణ సాధ్యమైందని, ఆయన చేసిన పోరాటం వల్లే అన్ని పార్టీలు ముందు వచ్చి మద్దతు ఇచ్చాయని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పోరాటానికైనా ఒక నాయకుడు ఉంటాడని తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ నాయకుడని, కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిందని, దీన్ని జీర్ణించుకోలేక కొంత మంది కేసీఆర్‌ను తక్కువ చేసి చూపించాలనే ప్రయత్నం సరికాదన్నారు. తెచ్చుకున్న తెలంగాణను10 సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కెసిఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కెసిఆర్ పాలన సాగించారని అన్నారు .ఇంటింటికి నల్ల ఇచ్చి తాగునీరు అందించామని , రైతులకు పెట్టుబడి సాయం, నాణ్యమైన కరెంటు, చివరికి పండించిన పంట కూడా కొనుగోలు చేశామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో విత్తనాలు, ఎరువుల కొరత ఏనాడు లేదన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తున్నదని, విత్తనాల కోసం రైతులు చెప్పులు క్యూ లైన్‌లో పెట్టే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిందని ఆయన ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని , మహబూబ్ నగర్ నియోజక వర్గంతో పాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమైన అభివృద్ధి పనులు ప్రస్తుతం ఆగిపోయాయని వాటిని వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ పనులను పూర్తిచేస్తే బీఆర్ఎస్ కు పేరు వస్తుందని అభివృద్ధి పనులు నిలిపివేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆ రాష్ట్ర చిహ్నంలో కాంగ్రెస్ పార్టీ మూడు రంగులు వచ్చేటట్లు రూపకల్పన చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్ లు గణేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, రామకృష్ణ, పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 31(జనం సాక్షి):

ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు. నెలికొండ మార్కెట్ యార్డులో జూన్ 4న చేపట్టనున్న నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 2వ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలి అనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, రాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా నియోజకవర్గాల వారీగా టేబుళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్ కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, కల్వకుర్తి, కొల్లాపూర్, అలంపూర్ నియోజకవర్గాలకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ప్రత్యేకంగా 14 టేబుల్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి డిప్యూటీ సీఎం గోపాల్ నాయక్ ఎల్‌డిఎం కౌశల్ కిషోర్ పాండే తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల అక్రమ రవాణా, నిలువలపై పోలీస్ నజర్

- అక్రమ రవాణాకు జిల్లా వ్యాప్తంగా ఐదు చెక్పోస్టులు ఏర్పాటు
- వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి బ్యూరో మే 31 (జనం సాక్షి)

విత్తనాల అక్రమ రవాణాలను, అక్రమ నిలువలను అడ్డుకోవడానికి వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ ఆకస్మిక తనిఖీల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, తెలిపారు. విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా పట్టణంలోని విత్తన గోడౌలను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విత్తనాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, అక్రమ నిలువలు జరగకుండా అడ్డుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విత్తన గోడౌన్స్ వద్ద అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానంగా గోడౌన్స్ నందు ఎటువంటి నకిలీ విత్తనాలు లేకుండా విత్తన సంచులను పరిశీలించి తనిఖీ చేస్తరు నిలువల ప్రతి ఒక్క రాకపోకలను, సమయం, తేదీ, పేరుతో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అడ్డుకోవడానికి మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నకిలీ విత్తనాల అడ్డుకట్టకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నకిలీ విత్తన వ్యాప్తిని అడ్డుకుంటున్నట్టు తెలియజేశారు. ప్రజలు, రైతులు అక్రమ నిలువలపై, రవాణాపై, నకిలీ విత్తన తయారీపై ఎటువంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

ప్రజల మన్ననలు పొందిన తహసిల్దార్ బాలాజీ రావు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రెవెన్యూ శాఖలో 41 సంవత్సరాలు తహసిల్దార్‌గా పనిచేసిన బి. బాలాజీ రావు ప్రజల మన్ననలు పొందారని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తహశీల్దార్ బి.బాలాజీ రావు కు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, డిఆర్ఓ రవి కుమార్, కలెక్టరేట్ ఏఓ శంకర్‌లు మాట్లాడుతూ తహసిల్దార్ బాలాజీ రావు ప్రజలకు చేసిన సేవలు కొనియాడారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల నడిగడ్డ, మే 31 (జనం సాక్షి)

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గద్వాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గద్వాల ఇండోర్ మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 10 కేంద్రాల్లో ఈ శిబిరం ద్వారా 650 మంది ఔత్సాహిక క్రీడా కారులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వడంతో వారు నిరంతరం సాధన చేస్తూ వివిధ టోర్నమెంట్స్‌లో పాల్గొని ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ లో ఇప్పటికే పలువురు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందు కెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయా క్రీడల్లో శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పత కాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి బిఎస్ ఆనంద్, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, శిక్షకులు కృష్ణయ్య, నరసింహారాజు, శ్రీహరి, విజయ్, రజనీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

ఉద్యోగంలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి ప్రతినిధి, మే 31(జనం సాక్షి)

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పదవీకాలంలో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. శుక్రవారం పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ ఇ.వి.రమణ కు వీడ్కోలు సమావేశం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పదవి విరమణ ఉంటుందని ఉద్యోగంలో చేసిన సేవలే ఎప్పుడు గుర్తుండిపోతాయని అన్నారు. 1986 లో పోలీసు శాఖలో పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 39 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో జనరల్ డ్యూటీలు, స్టేషన్ రైటర్ గా, విధులు నిర్వహించి, అధికారుల మన్ననలు పొందారని, సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా వారు అందించిన ఉత్తమ సేవలకు గాను అంచలం చాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందారని అన్నారు. వారు పోలీసు శాఖకు అంది ంచిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావ లసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామ న్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, సూపరింటెండెంట్స్ అశోక్, వెంకటేశం, యస్‌బి ఇన్స్పెక్టర్ మల్లేష్, ఆర్ఐ రాజ శేఖర్ రెడ్డి, హన్మిరెడ్డి పాల్గొన్నారు.

అన్నదాతలు ఆందోళన వద్దు

- **సరిపడా విత్తనాలు ఉన్నాయి**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

రాబోయే వానాకాలం 2024కు గాను జిల్లా రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాకు జీలుగ విత్తనాలు 1700 క్వింటళ్ళు కేటాయించబడినవనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాలు (ఏఆర్ఎస్) మరియు పిఏసిఎస్‌ల ద్వారా 31-05-2024 వరకు 999.60 క్వింటాళ్ళ విత్తనాలు 60% సబ్సిడీపై (55,77,768/- రూపాయల సబ్సిడీ) 1776 మంది రైతులకు ఇప్పటివరకు సరఫరా చేయడం జరిగినది. మిగిలిన 700.4 క్వింటాళ్ళ విత్తనాలు వచ్చే వారం లోపల రైతులకు సరఫరా చేయబడతయని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కొంతమేర పడినప్పటికి ఇంకా పూర్తిస్తాయిలో నేల ఉష్ణోగ్రతలు తగ్గ లేదు. ఇంకనూ నేల ఉష్ణోగ్రతలు 35 పైబడే ఉన్నవి. జీలుగ విత్తనాలు వేయడానికి నేల ఉష్ణోగ్రతలు 35 కన్నా తగ్గ వలసి ఉన్నది కావున రైతులు తొందర పడకుండా నేల ఉష్ణోగ్రతలు తగ్గిన తర్వాతనే విత్తుకోవాలని తెలిపారు. లేనిచో జీలుగ మొలక శాతం తగ్గుతుంది తద్వారా రైతులు నష్ట పోవలసి వస్తుందనీ అన్నారు.జిల్లాలో రాబోయే వానాకాలం 2024లో 1,85,000 ఎకరాలలో ప్రత్తి పంట సాగవుతుందన్న అంచనాలతో 3,70,000 ప్రత్తి విత్తన ప్యాకెట్లు అవసరం కాగా జిల్లాలో ఇప్పటికే 3,82,741 ప్యాకెట్లు 245 విత్తన దుకాణాలలో రైతులకు అందుబాటులో ఉంచడమైనదనీ తెలిపారు. ఇప్పటికీ రైతులు 1,31,355 ప్రత్తి ప్యాకెట్లు కొనుగోలు చేశారు. ఇంకనూ జిల్లాలో 2,51,386 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి అన్నీ ప్రత్తి హైబ్రీడ్ రకాలు నారాయణపేట జిల్లా నేలలకు అనుకూలమైనవి మరియు జిఏసి సిఫారసు చేయబడి, బిజి.-2 సాంకేతికతతో రూపొందిం చబడ్డ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. దాదాపుగా అన్నీ రకాల ప్రత్తి హైబ్రీడ్ ల దిగుబడి ఇంచుమించుగా ఒకేలా ఉంటుందన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరమైతే పి. డీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నకిలీ, లూజ్ విత్తనాల విక్రయానికి సంబంధించి జిల్లాలో 5 కేసులు నమోదు చేశామని, 1000 కిలోల లూజ్ విత్తనాలు పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ఓ ఏం. ఏ. రషీద్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలిల సమస్యల పరిష్కారానికి కృషి

పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

పద్మశాలిల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శు క్రవారం మొదటి సమావేశం నారాయణ పేట జిల్లా పద్మశాలి సంఘం కమర్తపు మురళీ అన్నారు.రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా నారాయణపేట జిల్లా అధ్యక్షులు కెంచె ఉదయంభాను అధ్యక్షతన స్థానిక శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షులు కమర్తపుమురళి మాట్లాడుతూ జిల్లాలోని కుల భాంధవుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి ప్రాంత పద్మశాలి సంఘం కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం ,కోశాధికారి బొమ్మ రఘురాం ,ఉపాధ్యక్షులు కత్తుల సుదర్శన్ ,పెద్ది జగదీ శ్వర్, కార్యదర్శి రాపోలే జ్ఞానేశ్వర్,అఖిలభారత పద్మశాలి సంఘం వైద్య ఆరోగ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ సోమచంద్రశేఖర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వైద్య ఆరోగ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ పాసికంటి విష్ణు మూర్తి , డాక్టర్ కొప్పెర వెంకట హరి హర కిషన్, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంద గట్ల బిక్షపతి, చేనేత వర్గాల ఐక్య వేదిక అధ్యక్షు లు చిక్క దేవదాస్, ఇంజనీర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాచర్ల రాజకుమార్, యువజన విభా గం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌతమ్,కోశాధికారి ముదిగొండ నర్సి ంగ్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గుం టకల్ రూప సదాశివ గారు, చిన్నకోట్ల స్వప్న, కడివేరి అరుణ, పేరాల సుజాత, రాష్ట్ర నాయ కులు మేక మోహన్ దాస్ ఉత్తర్ పల్లి కృష్ణ నారాయణపేట ప్రధాన కార్యదర్శి జెన్ను ఆంజ నేయులు, పట్టణ అధ్యక్షులు డా. క్యాతం రఘు, పట్టణ కార్యదర్శి సాంబారి శ్రీనివాసు, మండల, గ్రామ పద్మశాలి కులభందవులు పాల్గొన్నారు.

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి..!

బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణ డిమాండ్

నాగర్ కర్నూల్ ఆర్సీ మే 31(జనం సాక్షి):

బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని 'బీ' కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల దోపిడీ చేస్తున్నాయి. సీట్లను కౌన్సెలింగ్ ద్వారా ఇవ్వకుండా లక్షల రూపాయలకు అమ్ముకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్నాయని, డిమాండ్ ఉన్న కోర్సుల సీట్లను ఇష్టానుసారంగా భారీగా ఫీజులు పెంచుతున్నారని మరియు సీట్లను బ్లాక్‌లో పెడుతూ, మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా ఎవరైతే ముందుగా లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తారో వారికే సీట్లు ఇస్తున్నారని కొన్ని కోర్సులకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆ సీట్లకు అడ్మిషన్ కొరత సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు రాబట్టడం చాలా బాధాకరమనిఅన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యలు సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు చేస్తున్నాయని, అనేక ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి అని అన్నారు. కేవలం అధికారులు కళాశాలకు తనిఖీలకు వెళ్లే సమయంలో మాత్రమే విద్యా అర్హతకలిగిన టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా నియమించుకుంటూ అనంతరం విద్యా అర్హత లేని వారితో కళాశాల నిర్వహణ చేస్తూ పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా దోపిడీ చేసే ప్రైవేట్ యాజమాన్యాలను గుర్తించి దోపిడిని అరికట్టే విధంగా అధికారులు పూర్తిస్థాయిలో విచారించి చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అగ్రో రైతు సేవ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

టెక్మాల్ మే 31 (జనం సాక్షి)

టేక్మాల్ మండలం కేంద్రంలో 69.60 క్వింటాళ్ల జిలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73,509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. వరిపంట 327113, ప్రత్తి 40619 ఎకరాలు, మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు మరియు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు, పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని, దీనికి గాను ఇప్పటి వరకు 4787 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది, మిగిలిన 1613 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు, రైతులు ఎవరు అధైర్య పడవద్దని పచ్చిరొట్ట పంటలు వేసుకోవడానికి ఇంకా సమయం మిగిలి ఉందని భూమిలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని రైతులకు సూచించారు, పచ్చి రొట్ట విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను గౌరవ కలెక్టర్ ఆదేశించారు. వచ్చే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రాంప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి స్వప్న మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

ఫంక్షన్ హాల్స్‌లో ఆధునికత భేష్

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, మే 31,(జనం సాక్షి):

జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణంలో ఆధునిక వసతులతో కూడిన ఫంక్షన్ హాల్స్ నిర్మించడం అభినందనీయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్ రెడ్డి అన్నారు. ప్రముఖ న్యాయవాది మున్నూరు రవీందర్ రాజనగరం రోడ్డులో నిర్మించిన లక్ష్మీ కృష్ణ బాంకెట్ హాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాది శుభ కార్యాలు జరుపుకో వడానికి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉం డే విధంగా ఫంక్షన్ హాల్స్ యజమానులు ధరలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, నాయకులు జాతృ నాయక్, చిట్యాల రాము, సయ్యద్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డిప్రతినిధి, మే 31(జనం సాక్షి)

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీ సు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సం గారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటిం గ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాద న్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధం గా, ప్ర జా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలా పాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విష యంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

వ్యవసాయ అధికారి రామకృష్ణ

మద్దూరు మే 31 (జనం సాక్షి)

వ్యవసాయదారులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి రామకృష్ణ ఫర్టిలైజర్ షాపు డీలర్లను ఉద్దేశించి హెచ్చరించారు. శుక్రవారం రోజు మద్దూరు మండలం కొత్తపల్లి మండలంలోని ఫర్టిలైజర్ షాపు డీలర్స్‌కు వ్యవసాయ అధికారి రామకృష్ణ మరియు తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. రైతులకు విక్రయించిన విత్తనాల వివరాలు రైతు వారిగా రిజిస్టర్‌లో పొందుపరచాలి, సీడ్ మరియు ఫెర్టిలైజర్ స్టాక్ వివరాలు రోజూ వారిగా అప్డేట్‌లో ఉంచాలి, రైతులు వ్యవసాయ శాఖ అదీకృత డీలర్స్ నుండి మాత్రమే విత్తనాలు కొనాలి, రసీదు మరియు విత్తన ప్యాకింగ్ బ్యాగు తప్పనిసరిగా పంట కాలం ముగిసే వరకు భద్రపరుచుకోవాలి, మరియు తగినంత వర్షపాతం పడినప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ డిపార్ట్మెంట్‌ల ద్వారా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా నకిలీ విత్తనాలు రైతులకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు విత్తనాలకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రది ంచగలరని కోరారు.

పదవి విరమణ అనివార్యం

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి:ఎస్పి యోగేష్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం అని శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. పదవీ విరమణ పొందిన వారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని బరోసా ఇచ్చారు. నారాయణపేట జిల్లాలో కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ గురు రాజారావు శుక్రవారం పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ పాల్గొని పదవి విరమణ పొందిన రాజారావు భార్య మనీషాను ఎస్పీ పోలీస్ అధికారులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.పోలీస్ శాఖలోని కమ్యూనికేషన్ విభాగంలో 1984 బ్యాచ్ కమ్యూనికేషన్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన గురు రాజారావు గారు గత 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని, హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా, సీఐ గా పదోన్నతి పొంది ఈ రోజు పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజా రక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పోలీసులు పనిచేస్తారని అన్నారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని ఇన్స్పెక్టర్ గురురాజా రావు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పి పేర్కొన్నారు. పదవి విరమణ అనంతరం కూడా రిటైర్డ్ పోలీసు ఉద్యోగులకు ఏలాంటి అవసరం వచ్చినా, పోలీసు శాఖ సహాయ సహకారాలు ఉంటాయని, జిల్లా ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. అలాగే ఈ రోజు పదవి విరమణ పొందుతున్న సిఐ కి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు. అలాగే పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన వారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హక్, డిఎస్పీ.ఎన్ లింగయ్య, సిఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్, రమ్ లాల్, కమ్యూనికేషన్ ఎస్సై నవీన్, సిబ్బంది అమ్రేష్, గోపాల్, స్వామి, శ్రీను, ఎస్సైలు, జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెంచులక్ష్మి మ్యూజియం పూర్తిస్థాయి హంగులతో పునర్ధరిస్తాం

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్

ఉప్పునుంతల మే 31 (జనం సాక్షి)

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు మ్యూజియంలో ఉన్న మరమ్మతులను చేపట్టేం దుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి, యంత్రాలు ప్లాన్ చేయడం లేదని చెంచు మహిళలు తెలపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మున్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు.చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితోపాటు పూర్తిస్థాయి హంగులతో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు ఉండాలని సూచిం చారు. ఐటిడిఏ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను నియమించేలా ముఖ్యమంత్రి దిష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చెంచు గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్‌కు పలు సమస్యలను వివరి ంచారు. ఐటిడిఏ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికారు యం త్రంగాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ భద్రాచలం ఐటిడిఏ మాదిరిగా అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్చార్జి పిఓ రోహిత్ గోపిడి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి ఐటిడిఏఓ జాఫర్ జిసిసి మేనేజర్ సంతోష్ ఇంజనీరింగ్ శాఖ డి ఈ వెంకటేశ్వర సింగ్ తాసిల్దార్ సరిత తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు

కోహీర్ మే 31(జనం సాక్షి)

నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మితే కఠినచర్యలు తీసుకొంటామని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులను టాస్క్ ఫోర్స్ అధికా రులు హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ బృందం సభ్య లు శుక్ర వారం కోహీర్ పట్టణంలోని, కవేలి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఫర్టిలైజర్ షాపులను ఆకస్మకంగా తనిఖీ చేశారు. ఆయా షాపులో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మా ట్లాడుతూ అధిక ధరలు, నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు. టాస్క్ పోర్స్ బృందంలో తహసీల్దార్ బాల శంకర్, ఎస్సై కృష్ణయ్య, మండల వ్యసాయ అధికార



వనితలు శ్రీమంతులు

ఆర్థికంగా పురోగతి సాధిస్తున్న మహిళా సంఘాలు

బ్యాంకు రుణాలతో పాడి పెంపకం

గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. మహిళా స్వయం సహాయక బృందాలు ఆర్థిక పురోగతి సాధించేలా చర్యలు తీసుకుంటున్నది. మహిళలకు జీవనోపాధి అవకాశాలను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం విభిన్న రంగాలపై అవగాహన కల్పిస్తున్నది. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, పాడి పరిశ్రమ, అటవీ ఉత్పత్తుల సేకరణ లాంటి అవకాశాలను అందించి వార్షిక ఆదాయం పెంచేలా చూస్తున్నది. బ్యాంకుల నుంచి స్వయం సహాయక బృందాలకు రుణాల రూపంలో పెట్టుబడులు అందిస్తున్నది. దీంతో వివిధ రంగాల్లో ఆర్థికాభ్యున్నతి సాధిస్తూ గౌరవప్రదంగా జీవిస్తూ సుస్థిర అభివృద్ధి సాధిస్తున్నారు. అందుకు నిదర్శనమే నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని ఎత్తొండ, ఎత్తొండ క్యాంపు మహిళా సంఘాలు. వారు సాధిస్తున్న ఆర్థిక ప్రగతిపై ప్రత్యేక కథనం

కోటగిరి, జూలై 8: వ్యవసాయ పనుల్లో కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా ఉంటూనే బర్రెల పెంపకంతో ఆర్థికాభ్యున్నతి సాధిస్తున్నారు. కోటగిరి మండలంలోని ఎత్తొండ, ఎత్తొండక్యాంప్ గ్రామానికి చెందిన మహిళలు పాడిపెంపకంలో పశు వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ పాల దిగుబడిలో మెరుగైన ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వం మగువల జీవనోపాధి మెరుగుపరిచేందుకు స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరు చేస్తున్న రుణాలను గ్రామంలోని కొందరు మహిళలు పాడికి వెచ్చించారు. వాటితో వచ్చే ఆదాయంతో రుణ వాయిదాలు తీరుస్తూనే నెలకు కొంత ఆదాయం పొందుతున్నారు.

స్వయం సమృద్ధికి దోహదం

గేదెల పెంపకం లాభదాయకంగా ఉన్నది. నిపుణుల సలహాలతో మెలకువలు పాటించి పాల దిగుబడిని పెంచుతున్నాం. స్త్రీనిధి ద్వారా రూ.1.70 లక్షలు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 2.75లక్షలు ఇలా మొత్తం రూ.3.45లక్షల రుణంతో నాలుగు బర్రెలను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని ప్రారంభించాను. రోజుకు 20లీటర్ల పాల దిగుబడితో రోజుకు రూ.1200 రాగా మొత్తం ఖర్చులు పోనూ రోజుకు రూ.700చొప్పున ఆదాయం వస్తున్నది. పాడి పరిశ్రమతో ఇంటి వద్దనే ఉంటూ డబ్బు సంపాదిస్తున్నందుకు ఆనందంగా ఉంది.

– రజనీ, రాజరాజేశ్వరీ మహిళా పొదుపు సంఘం, ఎత్తొండక్యాంప్

కుటుంబానికి ఆసరాగా..

పాల దిగుబడి ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబానికి ఆసరా కుటుంబ ఖర్చులకు ఉపయోగంగా ఉంటుంది.

– బేగరి కేరవ్వ, గంగాభవానీ మహిళా పొదుపు సంఘం ఎత్తొండ, కోటగిరి మండలం

ఇంటి వద్దే సంపాదన..

గ్రామాల్లో ఉండే మేము.. ఇంటి వద్దనే ఉంటూ స్వయంగా సంపాదించేందుకు పాల ఉత్పత్తి ఉపయోగపడుతున్నది. స్త్రీనిధిలో రూ.1.70లక్షలు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ.3లక్షలు రుణం తీసుకున్నాను. మొత్తం రూ.4.70లక్షల రుణంతో రెండు బర్రెలు, నాలుగు ఆవులు కొనుగోలు చేశాం. రోజూ 45 లీటర్ల పాల దిగుబడితో రూ.800 చొప్పున ఆదాయం వస్తున్నది. పాల విక్రయంతో వచ్చే డబ్బులను ఇంట్లో ఖర్చులకు వినియోగించుకుంటున్నాం.

–నాగమణి, విద్యా మహిళా పొదుపు సంఘం, ఎత్తొండక్యాంప్, కోటగిరి మండలం

ఆర్థిక సమస్యలు అధిగమిస్తున్నాం..

స్త్రీ నిధి ద్వారా రూ. 50వేలు, గ్రామ సంఘం ద్వారా రూ. 50 వేలు, బ్యాంకు లింకేజీ రుణం రూ.2లక్షలు, మొత్తం రూ. 3 లక్షలు రుణం తీసుకున్నాను. ఆ డబ్బులతో నాలుగు బర్రెలు, ఒక ఆవు కొనుగోలు చేసి పెంపకం చేపట్టాను. రోజుకు 20లీటర్ల పాల దిగుబడి వస్తుండడంతో రూ.700 చొప్పున ఆదాయం వస్తున్నది. దీంతో కుటుంబ ఆర్థిక సమస్యలను అధిగమిస్తున్నాం. వచ్చే ఆదాయంతో రుణ వాయిదాలు చెల్లిస్తున్నాం.

–ప్రమీల, సహజ మహిళా పొదుపు సంఘం, ఎత్తొండక్యాంప్,

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత..

మహిళా సంఘాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది. మహిళా సంఘాల సభ్యులు పాడి పశువులు కొనుగోలు చేసేందుకు రుణాలను అందిస్తున్నది. ఉమ్మడి కోటగిరి మండలంలో సుమారు రూ.45 కోట్ల రుణాలను ఇచ్చింది. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యుల అభ్యున్నతికి రుణాలు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నాయి. స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ ద్వారా సంఘ సభ్యులకు రుణాలు ఇస్తున్నాం. రికవరీ కూడా బాగానే ఉంది.

– ఐకేపీ ఏపీఎం, ములుగు

మూగజీవలే ఆమె నేస్తాలు

తల్లి పాలకు, మాతృ ప్రేమకు సాటైనవేమీ ఈ లోకంలో లేవు. అలాగే తల్లిపాలకు ధీటైనవేమైనా వున్నాయా అంటే అవి ఆవు పాలు మాత్రమేనని తరతరాల అనుభవాలు చెబుతున్నాయి. అందుకేనేమో గంగి గోవు పాలు గరిటెడైనను చాలని వేమన శతక కారుడు రచించిన పద్యం చెప్పకనే చెబుతుంది . ఎవరికైనా బాల్యం తొలి పాఠం ఇదే నూరి పోస్తుంది. అదే ఆమె మనసులో ఆలోచనలను రేపింది. తపనంటూ వుండాలి కానీ తలపెట్టినదేదైనా తడబడకుండా ముందడుగు వేసేయగలనని నిరూపించిన శ్రీమతి అల్లోల దివ్యారెడ్డి గురించి తెలుసుకోవాల్సినదెంతో ఉంది.

ఒక అనుభవం ఒక ఆలోచన ఆమెను తట్టి లేపింది. దివ్యా రెడ్డి తన ఆలోచనలను, అనుభవాలను చెబుతూ ఉంటే పదే పదే వినాలనిపిస్తుంది. ఓ అన్వేషణ ఒక అద్భుత ఆవిష్కరణకు సోపానం అయిందని ఏరువాక సవినయంగా గుర్తించింది. దేశీయ 'గో ఆధారిత వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని భావించారు దివ్యారెడ్డి. తొలుత తన చిన్నారుల కోసం గోవుల్ని పెంచేందుకు శ్రీకారం చుట్టిన ఆమె ఇప్పుడు వేల మంది చిన్నారులకు స్వచ్ఛమైన పాలనందించే స్థాయికి ఎదిగిన ఆమె సంకల్పాన్ని ఎవరూ మెచ్చుకోకుండా ఉండలేరంటే అతిశయోక్తి కాదు.

మార్కెట్‌లో దొరికే కల్తీ పాలతో పిల్లలను పెంచడానికి ఆమెలోని తల్లి మనసు అంగీకరించలేదు. స్వచ్ఛమైన పాలనందించాలనే సంకల్పంతో ఒక అడుగు వేశారు. ఆమె స్థాపించిన క్లిమామ్ డైరీ ఫార్మ్ ఇప్పుడు దేశీ ఆవులతో కళకళలాడుతుంది. ఇద్దరు చిన్న పిల్లల ఆలనాపాలనా చూసుకోవడానికే ఒక మహిళకు రోజంతా క్షణం తీరిక లేకుండా గడిచిపోతుంది. అలాంటి సమయంలో ఈ డైరీ ఫార్మ్ ప్రాజెక్టును తలకెత్తుకున్నారు దివ్య. అది కొంత బరువైన బాధ్యతే అయినా.. తన లక్ష్యం ముందు ఆ బాధ్యత చిన్నదిగా అనిపించిందామెకి. సంకల్పం ఉంటే ఏదీ అసాధ్యం కాదని నిరూపిస్తూ.. సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా తన ప్రస్థానం కొనసాగిస్తున్నారు అల్లోల దివ్యారెడ్డి.

వాటితో సంభాషిస్తారు. వాటి మధ్య తనను తాను మరిచిపోతారు. అందులోనూ గిర్ ఆవులు మన సిరిసంపదలని భావిస్తారు అల్లోల దివ్యారెడ్డి. ఆమె స్థాపించిన 'క్లిమామ్ వెల్‌నెస్ ఫార్మ్' స్వచ్ఛమైన పాలు, పాల ఉత్పత్తుల తయారీ సంస్థ మాత్రమే కాదు.. పర్యావరణ పరిరక్షణ ఉద్యమ వేదిక, దేశవాళీ పశుసంపద సంరక్షణ కేంద్రం కూడా.

'పిల్లలకు ఆవుపాలు చాలా శ్రేష్ఠం. అందులోనూ దేశీ ఆవు పాలలో ఏ2 బీటా కేసీన్ అనే ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుందని అధ్యయనాల్లో తేలింది. ఇది పెద్దలకూ మంచిదే'– ఆవుపాల గొప్పదనాన్ని వివరిస్తున్నప్పుడు ఆమె గొంతులో తన్మయత్వం. అదే అల్లోల దివ్యారెడ్డిని డెయిరీప్రెన్యూర్‌గా మార్చింది. తొలి ప్రయత్నంగా ఆమె దేశవాళీ గిర్‌జాతి ఆవులతో ఇంట్లోనే చిన్నపాటి డెయిరీ ఫామ్ ప్రారంభించారు. అపారమైన పోషక విలువలు కలిగిన ఆవుపాలను తన పిల్లలకు అందించారు. ఫలితాలు అద్భుతంగా అనిపించాయి. బిడ్డల ఎదుగుదలలో ఎంతో మార్పు కనిపించింది. దీంతో పాడి రంగం పట్ల ఆసక్తి పెరిగింది. ఆవుల సంరక్షణ, పాల సేకరణ, సేంద్రియ వ్యవసాయం మీద అవగాహన కోసం దివ్యారెడ్డి గుజరాత్, రాజస్థాన్ పర్యటించారు. అనేక గోశాలలను, డెయిరీ ఫామ్‌లను సందర్శించారు. డెయిరీ టెక్నాలజీ నిపుణులతో సంప్రదింపులు జరిపారు. పాడి రంగం మీద సమగ్రమైన అవగాహన వచ్చిందన్న నమ్మకం కలిగాక.. సంగారెడ్డి సమీపంలో 'క్లిమామ్ వెల్‌నెస్ ఫార్మ్'ను ప్రారంభించారు. అప్పటికే గిర్ ఆవుల పోషణపై తగిన అవగాహన ఉండటంతో.. ఆ జాతి పశు సంపదవైపే మొగ్గు చూపారు. పాలతోపాటు నెయ్యి, మిఠాయిలు, పనీర్ లాంటి ఉత్పత్తులను సైతం నాణ్యతలో రాజీ పడకుండా అందిస్తున్నారు. లాభాల కంటే నైతిక విలువలే ముఖ్యమని భావిస్తున్నారు.

సేంద్రియ సేద్యం

రసాయనాల విపత్తు నుంచి నేలతల్లిని రక్షించుకునేందుకు సేంద్రియ వ్యవసాయంపై దృష్టిసారించారు దివ్యారెడ్డి. తన వ్యవసాయ క్షేత్రం కోసం ఆవుపేడ, గోమూత్రం నుంచి ఎరువులను తయారుచేస్తున్నారు. వీటిని తమ పంటపొలాల్లో ఉపయోగించడంతో పాటు రైతులకు పంపిణీ చేస్తున్నారు. ఆవుపేడతో అగరొత్తులు, పిడకలు, వినాయక విగ్రహాలు రూపొందిస్తున్నారు. దీనివల్ల పర్యావరణానికి మంచి జరుగుతుంది. ఎంతోకొంతమందికి ఉపాధి కూడా లభిస్తుంది.

ఫలిస్తున్న ప్రయోగాలు..

క్లిమామ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. గిర్‌జాతి ఆవుపాల పోషక విలువల గురించి జనంలో అవగాహన పెరుగుతున్నది. దీంతో రైతులు ఉత్సాహంగా ముందుకొచ్చి గిర్ ఆవులను పెంచుతున్నారు. తమ గోశాల నుంచి స్ఫూర్తి పొంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 12 చోట్ల రైతులు గిర్ ఆవుల పెంపకాన్ని చేపట్టినట్లు దివ్యారెడ్డి తెలిపారు. దేశంలో ఎక్కడ గిర్ ఆవులపై అవగాహన కార్యక్రమాలు జరిగినా.. దివ్యారెడ్డికి ఆహ్వానం అందాల్సిందే. సోషల్ మీడియా వేదికగానూ ఆమె గిర్ ఆవుల గొప్పతనాన్ని వివరిస్తున్నారు. అవసరమైతే జనంలోకి కూడా వెళ్తున్నారు. దివ్యారెడ్డి దృష్టిలో గిర్ ఆవుల సంరక్షణ.. ఓ సామాజిక బాధ్యత. ఆ చొరవను ప్రభుత్వం, సమాజం గుర్తించాయి. క్లిమామ్ ద్వారా ప్రజలకు, రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు నుంచి 'రైతునేస్తం' పురస్కారం అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక గోపాల రత్న అవార్డు స్వీకరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా సన్మానం పొందారు. ఆరోగ్య సంరక్షణ విభాగంలో దుబాయ్‌లో ఐఎఫ్ఏహెచ్ పురస్కారం దక్కింది. మహిళా పారిశ్రామిక వేత్తల విజయగాథలతో రూపొందించిన 'హర్ సెల్ఫ్– ఎ సక్సెస్‌ఫుల్ షీ' అనే కాఫీటేబుల్ బుక్‌లోనూ దివ్యారెడ్డికి కొన్ని పేజీలు కేటాయించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోడలిగానే కాకుండా.. డెయిరీ ప్రెన్యూర్‌గా, సేంద్రియ ఉద్యమకారిణిగా, గో ఆధారిత సేద్యానికి ప్రచారకర్తగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు దివ్యారెడ్డి.

'మొదట్లో నా పిల్లలకు స్వచ్ఛమైన దేశీ ఆవుపాలు అందించాలనే ఉద్దేశంతో గోశాల ప్రారంభించాను. నా కుటుంబంతోపాటు ప్రజలూ ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో నాణ్యమైన డెయిరీ ఉత్పత్తులను పంపిణీ చేస్తున్నాం. దేశీ ఆవుపాలపై చాలావరకు చైతన్యం తీసుకొచ్చాం. సేంద్రియ ఎరువులపై జనంలో అవగాహన వచ్చింది. అయినా చేయాల్సింది చాలానే ఉంది' అంటున్నారు అల్లోల దివ్యారెడ్డి. 'మనదైన, మహోన్నతమైన భారతీయతను మళ్లీ వెనక్కి తీసుకొద్దాం. ఆ ఉద్యమంలో మనమంతా భాగస్వాములమే'.. ఇది క్లిమామ్ నినాదమే కాదు, దివ్యారెడ్డి విధానమూ.

అధ్యాపకులు : గంజి భాగ్యలక్ష్మి, హన్మకొండ

ఆస్పత్రులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్

- **క్యాంటీన్ బిల్లులు 20 కోట్ల వరకు చెల్లించాలి : మాజీమంత్రి హరీష్ రావు**

హైదరాబాద్,మే31(జనంసాక్షి) :ప్రభుత్వ ఆస్పత్రులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆస్పత్రి క్యాంటీన్లకు బిల్లులను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందని తెలిపారు. రూ.20 కోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో రోగులు, వైద్యులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాల్లో రోగులు, డ్యూటీ డాక్టర్లకు ఆహారం సరఫరా చేస్తున్న డైట్ క్యాంటీన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజులుగా బిల్లులు చెల్లించడం లేదు. దీంతో డైట్ క్యాంటీన్ సప్లై చేస్తున్న వారి బకాయిలు రూ.20 కోట్లకు చేరుకుంది. కొంతకాలంగా బిల్లులు రాకపోవడంతో పాటు సరుకుల ధరలు పెరగడంతో క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేయడం తమకు ఇబ్బంది కలుగుతుందని గాంధీ, ఉస్మానియా, పెట్లబుర్జు, సంగారెడ్డి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రులకు ఆహారం సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, డీఎంఈ డాక్టర్ ఎన్.వాణి, వైద్య శాఖ కమిషనర్‌ను గురువారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వమే తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు క్యాంటీన్ కాంట్రాక్టర్లు పడుతున్న ఇబ్బందులకు సంబంధించి టైమ్స్ న్యూస్ నెట్‌వర్క్‌లో ప్రచురితమైన ఒక వార్తకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు.

జయజయహే గీతం ఆమోదించడం హర్షణీయం

ఎపిలో జగన్ అధికారంలోకి రావడం కల్ల: నారాయణ

హైదరాబాద్,మే31(జనంసాక్షి) :

జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అయితే రాష్ట్ర చిహ్నం మార్చక పోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర చిహ్నం జోలికి వెళ్లకుండా.. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర గీతం కంపోజ్ చేయానికి కీరవాణిని మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కళలకు ప్రాంతీయ భేదాలు ఉండవని.. హద్దులు గీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ధ్యానం చేయడమంటే కన్యాకుమారిని కలుషితం చేయడమే అని విమర్శించారు. ఏపీ పాలిటిక్స్‌పై కూడా సీపీఐ నారాయణ స్పందించారు. ఏపీలో వైసీపీ గెలిచే అవకాశాలు లేవని జోస్యం చెప్పారు. కావాలనే విశాఖలో ప్రమాణస్వీకారం అంటూ వైసీపీ నేతలు హడావుడి చేస్తున్నారని అన్నారు. కౌంటింగ్ గురించి కూడా వైసీపీ నేతలు రెచ్చగట్టే మాటలు మాట్లాడుతున్నారని.. దాన్ని బట్టే వైసీపీ ఓడిపోతుందని తెలుస్తోందని తెలిపారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి రాకపోతే టీడీపీ అధినేత చంద్రబాబు ఇండియా కూటమితో జత కట్టాలని కోరుకుంటున్నా అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

కెసిఆర్‌పై దుష్ప్రచారం

చర్యలు తీసుకోవాలంటూ బాల్క ఫిర్యాదు

హైదరాబాద్,మే31(జనంసాక్షి) :మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తూ ప్రసారం చేసిన ఓ వార్త ఛానల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలనిమాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల లిక్కర్ స్కాంకు సంబంధించిన వార్తలు ప్రచారం చేస్తూ కేసీఆర్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా పలు ఛానల్స్ కథనాలను ప్రసారం చేశాయని అన్నారు. మీడియా ఎలాంటి నిర్ధారణ లేకుండా గొప్ప నాయకుడిపై అసత్యాలతో కూడిన వార్త కథనాలను ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఇకనైనా మీడియా నిర్ధారణ చేసుకొని వార్త కథనాలు ప్రసారం చేయాలని బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. కాగా.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు, పార్టీలో ఆయన సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకే తామంతా కలిసి పనిచేశామని టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు.

జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేశ్ కెసిఆర్ చిత్రం పాటను ఆవిష్కరించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

హైదరాబాద్: జబర్దస్త్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సినిమా హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్ శుక్రవారం వెళ్లి ఆయన్ను కలుసుకున్నారు. రాకింగ్ రాకేశ్‌తోపాటు, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, జోర్దార్ సుజాత, సింగర్లు విహ, గీత, రచయిత సంజయ్ మహేశ్‌లు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలుగు తేజం పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దామోదర్‌రావు, బీఆర్ఎస్ నేతలు బోయిన్‌పల్లి వినోద్ కుమార్, సంతోశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇకపై ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్, బూట్లు, బెల్ట్ అమ్మడం నిషేధం

హైదరాబాద్,మే31(జనంసాక్షి) :

ప్రైవేటు స్కూళ్లలో యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టుల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. స్టేషనరీ, పుస్తకాల వంటివి లాభాపేక్ష లేకుండా అమ్ముకోవచ్చని తెలిపింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ మేరకు హైదరాబాద్ డీఈవో ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల (రాష్ట్ర, సీబీఎస్సీ, ఐసీఎస్సీ) ప్రాంగణాల్లో యూనిఫారాలు, షూస్, బెల్ట్ అమ్మడానికి వీల్లేదని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాల కౌంటర్‌లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలు ఏవైనా ఉంటే.. అవి వాణిజ్యేతరంగా, లాభాపేక్ష లేకుండా ఉండాలని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించేందుకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. స్కూళ్లలో యూనిఫారాలు, షూ, బెల్ట్ మొదలైనవాటి క్రయ విక్రయాలు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



పోగాకు వద్దు.. ఆరోగ్యమే ముద్దు..

పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు

సిగరేట్ బొమ్మ దగ్ధం

ఖమ్మం టౌన్,మే 31 (జనంసాక్షి): పోగాకు వద్దు ఆరోగ్యమే ముద్దంటు ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు శుక్రవారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.. సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందువల్ల దీనికి పొగాకు అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగిరేట్లు చుట్టలు తయారు చేస్తారని దిన్ని కొన్ని తరాలు తాంబులాల్లో కూడా ఉపయోగిస్తున్నారని క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పూర్వీకులు ఎంతగానో అభిమానించే వారని కానీ అది మనుషుల ప్రాణాలతో చెలగాటం అడుతుందని గ్రహించలేదని ఇప్పుడు ఆ పోగాకు ప్రాణాంతకంగా తయారైందని పౌరసమాజం పోగాకును వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు 8 అడుగుల బాహుబలి సిగరెట్ ను తయారుచేసి పోగాకు ద్వారా ఉత్పత్తియ్యే పదార్థాలను వ్యతిరేకస్తున్నామని తెలియజేస్తూ పెద్ద సంఖ్యలో వాకర్స్ సభ్యులు, క్రీడాకారులు, యూత్ కలసి సిగరెట్ బొమ్మపై సంతకాలు చేసి పొగాకును వ్యతిరేకిస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఇకనుండి మేము మా కుటుంబా సభ్యులు, స్నేహితులు, బంధువులు ఎవరేమికానీ పోగాకు పదార్థాలకు దూరం గా ఉంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమాని అధ్యక్షత వహించిన రాకం శ్యామ్ బాబు. సెక్రటరీ కొండమీది వెంకట్, సభ్యులు శౌంతి వెంకట్, కార్మిక నేత మందా వెంకటేశ్వర్లు తాల్లూరి వేణు, వెంకట్ బాబు, విజయకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి,,శ్రీనివాస్, లక్ష్మణ్ రావు,మల్లిఖార్జున్, అమీర్ అలీ లు పాల్గొన్నారు..

నకిలీ విత్తనాలు అమ్మినా,విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు

సలహాలు, కోసం టోల్ ఫ్రీ నెంబర్ 7288878404

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే

చౌటుప్పల్ మే 31 జనంసాక్షి: చౌటుప్పల్ లోని ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాప్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇన్వాయిస్ బిల్లులు,పత్తి,వరి విత్తనం ప్యాకెట్లను పరిశీలించి దాని లోని లాట్ నంబర్స్,ఇన్వాయిస్ లు ఎక్కడి నుండి తెచ్చారు,డీలర్ షిప్ వివరములు,రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాలు అన్ని క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన డీలర్లు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకి విక్రయించాలని,అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని,రైతులకు విత్తనాలు కొన్న తర్వాత రసీదులు ఇవ్వాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో డీలర్లు అనుమతి లేని విత్తనములు,నకిలీ విత్తనములు,ప్యాకింగ్ చేయకుండా లూస్ గా ఉన్న విత్తనములు రైతులకు అందుబాటులో ఉంచకూడదని తెలిపారు. అలాగే రైతులు కూడా తప్పనిసరిగా లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,విత్తనాలు కొన్న దానికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని,సీజన్ అయిపోయే వరకు బిల్లులను,విత్తన ప్యాకెట్లని భద్రపరచుకోవాలని కోరారు. అదే విధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన బ్యాగు మీద విత్తన తయారీ తేదీ,గడువు తేదీలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని, బీటీ టు పత్తి విత్తనాలు అన్ని రకాలు ఒకే రకమైన దిగుబడిస్తాయి కాబట్టి రైతులు దయచేసి ఒకే రకం పత్తి విత్తనాలు డిమాండ్ చేయకుండా నచ్చిన విత్తనాలను తీసుకోవాల్సిందిగా సూచించారు. గ్రామాల్లో ఎవరైనా లూజు పత్తి విత్తనాలు ఎటువంటి ప్యాకింగ్ లేకుండా ఉండే విత్తనాలను,బీటీ త్రీ పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వారి దగ్గర కొనకూడదని,ప్రభుత్వ అధికారులకు అటువంటి నకిలీ విత్తనాలపై సమాచారం ఇవ్వాలని,రైతులు కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 7288878404 ద్వారా పరిష్కరించు కోవాలని కోరారు. జిల్లాలోని 240 విత్తన డీలర్లను,గోదాములను విస్తృతంగా తనిఖీ చేయుటకు నాలుగు సీడ్ స్క్వాడ్ బృందాలతో పాటు ప్రతి మండలంలో మండల వ్యవసాయ అధికారి,తహసిల్దారు,పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో మండల స్థాయి తనిఖీల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,నకిలీ విత్తనాలు రాకుండా అలాగే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు కానీ పత్తి విత్తనాలు,ఇతర విత్తనాలను బ్లాక్ మార్కెట్ చేయకుండా,విత్తనాల కొరత చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మరియు అధికారులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మే 31 (జనంసాక్షి): రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక బర్మా షెల్ రోడ్, గాంధీ చౌక్ లోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో స్టాక్, అమ్మకం రశీదులను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ లో నమోదులు ఖచ్చితంగా ఉండాలన్నారు. విత్తనాల ప్యాకెట్లు క్యూ ఆర్ కోడ్ లు పరిశీలించారు. దుకాణాల లైసెన్సులు తనిఖీ చేసి, స్టాకు, అమ్మకం వివరాలు తనిఖీ చేశారు. ఏ పంట విత్తనాలు, ఏ రకాలు రైతులు అడుగుతున్నారని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలుకు వచ్చిన రైతులతో సంభాషించారు. పోయినసారి ఏ పంట వేశారు, ఈ సారి ఏ పంట వేస్తున్నది అడిగారు. అన్ని బ్రాండ్ల విత్తనాలు ఒకటేనని, ఒకటే బ్రాండ్ అందరూ కొని, ఆ బ్రాండ్ విత్తనం డిమాండ్ పెంచి నష్టపోవద్దని, ఏ బ్రాండ్ అయిన వాతావరణ పరిస్థితులు, నిర్వహణపైనే దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాల విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. జిల్లాకు 21 వేల క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాల కేటాయింపుకు గాను, 14 వేల క్వింటాళ్ల జిల్లాకు చేరుకోగా, 11 వేల క్వింటాళ్ల అమ్మకాలు జరిగినట్లు, 3 వేల క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకనూ కావాల్సిన విత్తనాలు త్వరలో రానున్నట్లు ఆయన అన్నారు. విత్తనాల కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, జిల్లాలో అవసరానికి మించి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రశాంతంగా రైతులు కొనుక్కోవచ్చని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ మండలం వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, తదితరులు ఉన్నారు.

సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలి..!

- పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికకు
- ఎంపీ ఓ ,చరవాణిలో జనంసాక్షి రిపోర్టర్ తో చర్చ
- ప్రస్తుతం గ్రామపంచాయతీకి నిధులు లేవు
- ప్రమాదాలు జరగకుండా ఇనుప కంచే సరి చేస్తాం
- ఎంపీ ఓ బత్తిన శ్రీనివాసరావు

ఆళ్లపల్లి మే 31 (జనంసాక్షి): సమస్యలుంటే పత్రికలు ప్రచురించాల్సిన అవసరం లేదు మా దృష్టికి వస్తే పరిష్కరిస్తామని, ఎంపీ ఓ బత్తిన శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో కనకదుర్గమ్మ గుడి వద్ద పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికకు శుక్రవారం స్థానిక కార్యదర్శి చరవాణితో, ఎంపీవో కాన్ఫరెన్స్ కాల్ లో జనం సాక్షి రిపోర్టర్ తో చర్చించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ బడ్జెట్ లేదని అక్కడ ఉన్న ఇనుపకంచను ప్రమాదాలు జరగకుండా సరిచేస్తామని, త్వరలోనే బావి పై భాగంలో గోడ నిర్మిస్తామని 5వేల, 10వేల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉందాని తెలిపారు.

వ్యవసాయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మే 31 (జనంసాక్షి): జిల్లాలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవసాయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు, పిఏసీఎస్ సిఇఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విత్తన అమ్మకాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిఏసీఎస్ లకు కేటాయించిన విత్తనాలు విత్తన విక్రయ కేంద్రాల ద్వారా వెంట వెంటనే అమ్మకాలు చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు కూపన్లు జారీ చేశాక విక్రయ ప్రక్రియ ఆపకూడదని, రైతులకు ఇబ్బందులు కల్గించవద్దని ఆయన అన్నారు. సరఫరా చేసిన విత్తనాల అమ్మకం చేస్తే, తిరిగి ప్రభుత్వం నుండి విత్తనాల సరఫరా జరుగుతుందని ఆయన అన్నారు. విత్తన విక్రయ కేంద్రాల్లో స్టాఫ్ పెంచాలని, అమ్మకం ఆలస్యం చేస్తే, క్యూ లైన్లు పెరిగి సమస్యలు వస్తాయని అన్నారు. కేంద్రాల వద్ద చల్లని త్రాగునీరు, నీడకు షామియాన, కుర్చీలు తదితర మౌళిక సదుపాయాలు కల్పన చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు విత్తన విక్రయ కేంద్రాల వద్ద ఉండాలన్నారు. పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు జిల్లాలో ఎలాంటి కొరత లేదన్నారు. అన్ని రకాల విత్తనాలు సమాన దిగుబడులు ఇస్తాయని, వాతావరణం, నిర్వహణపై దిగుబడి ఆధారపడి ఉంటుందని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. విత్తనాలు సరసమైన ధరలకు, సకాలంలో అందించాలన్నారు. తనిఖీలు చేపడుతూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో లైసెన్స్ లేని, గుర్తుతెలియని వ్యక్తులు విత్తన అమ్మకాలు చేపత్తితే, వ్యవసాయ అధికారులు రిపోర్ట్ చేయాలని ఆయన తెలిపారు. రైతులకు అవగాహనకై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాస రెడ్డి, ఏవోలు రాజు, ఛాయా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ ఐదో తేదీ నాటికి యూనిఫామ్ దుస్తులు సిద్ధం చేయాలి

కల్లూరు మే 31(జనం సాక్షి). మండలంలో పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు అందించేందుకుగాను మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రాల ద్వారా యూనిఫామ్ దుస్తులు స్టిచ్చింగ్ చేస్తున్న నిర్వాహకులు జూన్ 5వ తేదీ నాటికి యూనిఫామ్ దుస్తులు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా అధికారి సీఎంఓ రాజశేఖర్ సూచించారు. శుక్రవారం కల్లూరు మండల కేంద్రంలోనిఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవన్ నందు నడుస్తున్న మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా అధికారి సీఎంఓ రాజశేఖర్ సందర్శించి యూనిఫామ్ స్టిచ్చింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఉషోదయ మండల మహిళా సమాఖ్య నందు మొత్తం నాలుగు మహిళా శక్తి కుట్టు కేంద్రాలు చెన్నూరు ,కల్లూరు, నారాయణపురం ,పాయపూరు , కేంద్రాల ద్వారామొత్తం విద్యార్థులు 2817మంది ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులు తయారు చేయడం జరుగుతుంది .ఇప్పటివరకు2160 మందికి కేంద్రాల ద్వారా యూనిఫామ్ తయారు చేయటం పట్ల సీఎంవో రాజశేఖర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 5వ తారీఖు వరకు పూర్తిస్థాయిలో ఆయా పాఠశాలలకు యూనిఫామ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల లో అప్పగించాలని సీఎమ్ఓ తెలియజేయడం జరిగింది .అదేవిధంగా గ్రామ సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని బడిబాట కార్యక్రమంలో స్కూలుకు వెళ్ళని బాలురు ,బాలికలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏపీఎం. ఏం వెంకట రామారావు సీసీలు రాధా రుక్మిణి వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్యామలాదేవి ,ఎస్కే ఫాతిమా ,వెంకట్రామమ్మ ఎస్తేరు ఆనంద్ కుమారి, రాజ్యలక్ష్మి, విద్యాశాఖ కీర్తి ,టైలర్లు చిన్నప్ప బాలాజీ ,కళ్యాణి, మండల సమైక్య అకౌంటెంట్ అపర్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలి

విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ

జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అన్నారు. శుక్రవారం మోతె మండలం రాఘవాపురం వద్ద గల శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయాలు జరగాలని, నకిలీలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు రసీదులు తప్పక ఇవ్వాలని, సూచిక బోర్డులో నిల్వల వివరాలు ఉంచాలని తెలిపారు. రైతులు ఎరువులు, విత్తనాల కొనుగోళ్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా చూడాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నకిలీ ఎరువులు, విత్తనాలపై గట్టి నిఘా ఉంచామని, దళారుల వద్ద రైతులు మోసపోకుండా వ్యవసాయ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం తుమ్మలపల్లి, మోతె మండల కేంద్రంలో గల పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ అశోక్, ఎంపీఓ హరిసింగ్, మోతె ఎస్ఐ యాదవేంద్ర రెడ్డి, ఏఓ అరుణ, ఆర్ఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం

జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం ఉద్యోగ విరమణ చేసినటువంటి అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ నాగేందర్ రావు దంపతులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేందర్ వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయమని అన్నారు. ఉద్యోవిరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని, ప్రజా సేవలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఏఓ మంజు భార్గవి, పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్ గౌడ్, సభ్యులు అంజన్ రెడ్డి, వెంకయ్య, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత

నేటి నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్ - మైనర్లు వాహనం నడిపితే 25 వేలు జరిమానా

వాహనం సీజ్ యజమాని & తల్లిదండ్రులపై కేసు నమోదు..

అధిక శబ్దం చేస్తూ వెళ్లే వాహనాలపై నిఘా

రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలి..

వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించేది లేదు

గంటా. గిరిబాబు డీస్పీ దేవరకొండ ,ఎం. నరసింహులు సిఐ దేవరకొండ





దేవరకొండ మే 31 జనంసాక్షి: నేటి (జూన్ 1) నుండి దేశ వ్యాప్తంగా వాహన చట్టంలో కీలక మార్పులు తీసుకొచ్చిందని, మైనర్లు వాహనం నడిపితే భారీ జరిమానా విధించడమే కాకుండా పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష పడుతుందని దేవరకొండ డిఎస్పి గంటా గిరిబాబు , సీఐ నరసింహులు తెలిపారు. నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని,వాహన చోదకులు తమ వాహనాలు నంబర్ప్లేట్ తప్పకుండా కలిగి ఉండాలని,రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనం ఇవ్వడం నేరమని, తల్లిదండ్రులు గ్రహించాలని, మైనర్లు వాహనం నడిపి ప్రమాదాలు జరిగితే వారితో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యులేనని హెచ్చరించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇకపై మైనర్లు వాహనం నడిపితే వాహన ఉల్లంఘన చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహన చట్టం ప్రకారం ట్రిబుల్ రైడింగ్ సెక్షన్ 128, 184, 177 ప్రకారం ఉల్లంఘించబడుతుందని అన్నారు. జూన్ 1 ట్రాఫిక్ కొత్త నిబంధనల ప్రకారం అతివేగంతో వాహనం నడిపి పట్టుబడితే వెయ్యి నుంచి రెండు వేల వరకు జరిమానా విధిస్తామని, మైనర్ డ్రైవింగ్ చేస్తూ దొరికిపోతే 25 వేల ఫైన్ మరియూ 25 ఏళు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ కు అనర్హత వేటుతో పాటు,అట్టి వాహన యజమాని రిజిస్ట్రేషన్ కార్డు (ఆర్సి) ని రద్దు చేస్తామని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 500 జరిమానా అని అన్నారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ మరియు, సీటు బెల్టు ధరించాలని తెలిపారు., అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వలన విలువైన ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా హాని కలుగుతుందని తెలిపారు.

ప్రాణం విలువైందని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగుల్చుతుందన్నారు. రహదారి భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు.

వానకాలం పంటకు విత్తనాల నిలువలు సరిపడా ఉన్నాయి..

గత ఏడాది కంటే ఈ ఏడాది విత్తన నిల్వలు ఎక్కువ ఉన్నాయి - రైతులు ఆందోళన చెందొద్దు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు - కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ బ్యూరో,మే 31, (జనంసాక్షి): నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పంటకు సంబంధించి విత్తన నిలువలు సరిపడా ఉన్నాయని,రైతులు ఆందోళన చెందొద్దని కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,ఎటువంటి కొరత లేదని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే ప్యాకేజీలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని,ఒకవేళ లూజ్ విత్తనాలు అమ్ముతున్నట్లు దృష్టికి వస్తే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం హెల్ప్ లైన్ నెంబర్ ని ఏర్పాటు చేశామని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నెంబర్. 7288800023 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి, నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లపై ఉక్కు పాదం మోపడానికి క్షేత్రస్థాయిలో పోలీసులు,వ్యవసాయ శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులతో కూడిన టీం లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆథరైజ్డ్ డీలర్ల వద్ద కాకుండా బయట విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని కోరారు. ఒకవేళ ఏ డీలర్ అయినా రైతులను తప్పుదోవ పట్టించిన,లూజు విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తమ టీమ్స్ ద్వారా మిర్యాలగూడ,శాలిగౌరారం మండలాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి విత్తనాలను సీజ్ చేశామని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ విత్తన నిల్వలు ఉన్నాయన్నారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్,సమాచార శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయ్

దిల్లీ:
గత ఆర్థిక సంవత్సరంలో మన దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) 3.49% తగ్గి 44.42 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. సేవలు, కంప్యూటర్ హార్డ్‌వేర్-సాఫ్ట్‌వేర్, టెలికాం, వాహన, ఔషధ రంగాలకు తక్కువ పెట్టుబడులు రావడం ఇందుకు నేపథ్యం.

2022-23లో 46.03 బి. డాలర్ల ఎఫ్‌డీఐ తరలి వచ్చింది. 2023-24 జనవరి-మార్చిలో 12.38 బి. డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. 2022-23 ఇదే కాలంలో వచ్చిన 9.28 బి. డాలర్ల ఎఫ్‌డీఐతో పోలిస్తే, ఇవి 33.4% అధికం.

గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో మొత్తం ఎఫ్‌డీఐ (ఈక్విటీలు, రీఇన్వెస్టెడ్ ఎర్నింగ్స్, ఇతర మూలధనం) 1% తగ్గి 70.95 బి. డాలర్లుగా నిలిచాయి. 2022-23లో ఇవి 71.35 బి. డాలర్లుగా ఉన్నట్లు పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహకాల విభాగం (డీపీఐఐటీ) తెలిపింది. 2021-22లో అత్యధికంగా భారత్‌లోకి 84.83 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి.

2023-24లో మారిషస్, సింగపూర్, అమెరికా, బ్రిటన్, యూఏఈ, జర్మనీ, సైప్రస్ నుంచి ఎఫ్‌డీఐ ఈక్విటీ నిధులు తగ్గాయి. అయితే నెదర్లాండ్స్, జపాన్ నుంచి పెరిగాయి. రంగాల వారీగా చూస్తే సేవలు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్-హార్డ్‌వేర్, ట్రేడింగ్, టెలికాం, వాహన, ఫార్మా, రసాయనాల్లోకి తగ్గగా.. నిర్మాణ కార్యకలాపాలు, విద్యుత్ రంగాల్లోకి పెరిగాయి.

తెలంగాణకు పెరిగిన ఎఫ్‌డీఐలు: 2023-24లో మహారాష్ట్ర అత్యధికంగా 15.1 బి. డాలర్ల ఎఫ్‌డీఐను పొందింది. 2022-23లో ఈ మొత్తం 14.8 బి. డాలర్లుగా ఉన్నాయి. గుజరాత్‌కు 4.7 బి. డాలర్ల నుంచి 7.3 బి. డాలర్లకు ఎఫ్‌డీఐ పెరిగింది. తమిళనాడు, తెలంగాణ, జార?ండ్‌లూ ఎఫ్‌డీఐ విషయంలో వృద్ధిని నమోదు చేశాయి. కర్ణాటకకు 10.42 బి. డాలర్ల నుంచి 6.57 బి. డాలర్లకు పరిమితమయ్యాయి. దిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హరియాణాలకూ తగ్గాయి.

22,600 పైన నిఫ్టీ.. 500 పాయింట్లు

ఎగబాకిన సెన్సెక్స్

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఆరంభంలోనే భారీ లాభాల్లో దూసుకెళ్తున్నాయి. ఆసియా మార్కెట్లలోని సానుకూలతలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి.గతకొన్ని రోజుల వరుస నష్టాల నేపథ్యంలో కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. ఉదయం 9:27 గంటల సమయంలో సెన్సెక్స్ 525 పాయింట్ల లాభంతో 74,410 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 130 పాయింట్లు లాభపడి 22,619 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.23 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఇన్ఫోసిస్, మారుతీ మినహా మిగిలిన షేర్లన్నీ లాభాల్లో ఉన్నాయి. ఎం అండ్ ఎం, ఎల్ అండ్ టీ, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, పవర్‌గ్రిడ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు అత్యధికంగా లాభపడుతున్న జాబితాలో ఉన్నాయి.
అమెరికా మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. టెక్ స్టాక్స్‌లో వచ్చిన అమ్మకాలు అక్కడి సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు లాభాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 81.58 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు గురువారం నికరంగా రూ.3,050 కోట్ల విలువ చేసే షేర్లను అమ్మేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.3,433 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు.

అధునాతన ఫీచర్లతో స్ప్లెండర్ కొత్త వెర్షన్ విడుదల

దిల్లీ: భారత్‌లో అత్యంత ఆదరణ పొందిన బైక్ స్ప్లెండర్. ఇది మార్కెట్లోకి వచ్చి 30 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా హీరో మోటోకార్ప్ కొత్త వెర్షన్‌ను విడుదల చేసింది. స్ప్లెండర్ం ఎక్స్‌టెక్ 2.0 పేరిట వస్తున్న ఈ బైక్ ధర రూ.82,911 (ఎక్స్-షోరూమ్, దిల్లీ). గత ఎక్స్‌టెక్ వెర్షన్‌తో పోలిస్తే రూ.3,000 అధికం.డిజైన్‌పరంగా స్ప్లెండర్ం ఎక్స్‌టెక్ 2.0లో హీరో పెద్దగా మార్పులు చేయలేదు. ఫీచర్లను మాత్రం అధునాతనంగా తీర్చిదిద్దింది. పొజిషన్ ల్యాంప్‌తో కూడిన ఎల్‌ఈడీ హెడ్‌లైట్‌ను అప్‌డేట్ చేశారు. వెనక భాగంలో హెచ్ ఆకారంలో ఎల్‌ఈడీ టెయిల్ ల్యాంప్‌ను ఇచ్చారు. మ్యాట్ గ్రే, గ్లోస్ బ్లాక్, గ్లోస్ రెడ్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. సైడ్ హుక్స్, ట్యూబులార్ గ్రాబ్ రెయిల్, ఇంజిన్ క్రాష్ గార్డ్ వంటి వాటిలో ఎలాంటి మార్పులు చేయలేదు. సీటు పొడవును, గ్లవ్ బాక్స్ పరిమాణాన్ని పెంచారు.స్ప్లెండర్ం ఎక్స్‌టెక్ 2.0లో పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్‌ను ఇచ్చారు. ఎకో ఇండికేటర్, రియల్-టైమ్ మైలేజీ సూచీ, సర్వీస్ రిమైండర్, సైడ్ స్టాండ్ ఇండికేటర్ ఫీచర్లు ఉన్నాయి. యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, కాల్స్, మెసేజ్‌లు, బ్యాటరీ అలర్ట్స్ కోసం బ్లూటూత్ కనెక్టివిటీని కూడా ఇచ్చారు. బ్యాంక్ యాంగిల్ సెన్సర్, హజార్డ్ స్విచ్, సైడ్ స్టాండ్ ఇంజిన్ కటాఫ్ వంటి భద్రతా ఫీచర్లు కూడా ఉన్నాయి.కొత్త స్ప్లెండర్ 100 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్‌తో వస్తోంది. ఇది 7.09 బీహెచ్‌పీ శక్తి, 8.05 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫోర్ స్పీడ్ గేర్ బాక్స్‌తో అనుసంధానం చేశారు. లీటరుకు 73 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని కంపెనీ తెలిపింది. సర్వీస్ వ్యవధిని 6,000 కిలోమీటర్లకు పెంచినట్లు వెల్లడించింది.

క్విక్ కామర్స్‌లోకి రిలయన్స్..

రిలయన్స్ ఇండస్ట్రీస్ తిరిగి క్విక్ కామర్స్ విభాగంలోకి ప్రవేశించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు రిలయన్స్ రిటైల్ ఓ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు సమాచారం.ఇప్పటికే ఈ రంగంలో ఉన్న బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో, బీబీనౌ తరహాలో 10 నిమిషాల్లో డెలివరీ మోడల్‌ను రిలయన్స్ అనుసరించబోవడం లేదని తెలుస్తోంది.జియోమార్ట్ పేరిట కొవిడ్ సమయంలో రిలయన్స్ నిత్యావసర సరకుల డెలివరీ విభాగంలోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. అయితే, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ తరహాలో ఆర్డర్ చేసిన రోజే డెలివరీని మాత్రం హామీ ఇవ్వలేదు.రిలయన్స్ రిటైల్ భిన్నంగా 30 నిమిషాల్లో డెలివరీ చేసే వ్యాపార నమూనాను సిద్ధం చేస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. సొంత స్టోర్లు, వాటి నుంచి కొనుగోలు చేసే కిరాణా దుకాణాల నుంచి వస్తువులను సేకరించి కస్టమర్లకు అందించే యోచనలో ఉంది. జియోమార్ట్ పార్టనర్‌లో భాగంగా 20 లక్షల కిరాణా దుకాణాలు రిలయన్స్ రిటైల్ హోల్‌సేల్ విభాగం నుంచి కొనుగోళ్లు చేస్తున్నాయి. దీంతో ఇతర క్విక్ కామర్స్ సంస్థల తరహాలో ప్రతి ఏరియాలో డార్క్ స్టోర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదు.ఫైండ్ , లోకస్ వంటి టెక్ ప్లాట్‌ఫామ్‌ల సేవలు ఉపయోగించి వేగవంతమైన రూట్లలో 30 నిమిషాల్లో డెలివరీ చేయాలని రిలయన్స్ ప్లాన్ చేసింది. తొలుత నిత్యావసర సరకులతో సేవలను ప్రారంభించే యోచనలో ఉంది. తర్వాత దుస్తులు, ఎలక్ట్రానిక్స్‌కూ విస్తరించనున్నట్లు సమాచారం. రిలయన్స్ రిటైల్‌కు ఉన్న 19,000కు పైగా స్టోర్లు అందుకు దోహదం చేయనున్నాయి.వచ్చే నెలలోనే రిలయన్స్ క్విక్ కామర్స్ సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని కంపెనీ ఉన్నతోద్యోగి ఒకరు తెలిపారు. తొలుత దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, పుణె, హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉంది. 'జియోమార్ట్ ఎక్స్‌ప్రెస్ పేరిట వీటిని అందించనున్నట్లు తెలుస్తోంది. జియోమార్ట్ యాప్‌లోనే ఇది భాగంగా ఉండనుంది. రిలయన్స్ 2023లోనే క్విక్ కామర్స్‌ను ముంబయిలో ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. కానీ, వివిధ కారణాల వల్ల దాన్ని నిలిపివేసింది.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 5.00	₹ 5.02

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

₹66,700 (22 క్యారెట్లు)	₹72,760 (24 క్యారెట్లు)

చెన్నై

₹67,300 (22 క్యారెట్లు)	₹73,420 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹1,00,000

ఎయిరిండియాకు డీజీసీఏ నోటీసులు

గంటలతరబడి విమానం ఆలస్యం..

దిల్లీ: కొన్ని గంటల పాటు ఎయిరిండియా విమానం ఆలస్యం కావడంతో కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైన సంగతి తెలిసిందే.
ఈ వార్తల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ స్పందించింది. ఎయిరిండియాకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఇటీవల కాలంలో కొన్ని విమానాలు గంటలకొద్దీ ఆలస్యం కావడం, ఆ సమయంలో ప్రయాణికులు అసౌకర్యానికి గురైన ఘటనలను డీజీసీఏ ఆ నోటీసుల్లో ప్రస్తావించింది.ఎయిరిండియా కు చెందిన ఏఐ 183 విమానం గురువారం మధ్యాహ్నం 3.20 గంటలకు దిల్లీ నుంచి అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో బయల్దేరాల్సిఉండగా.. సాంకేతిక సమస్యలు, నిర్వహణ కారణాలతో టేకాఫ్ ఆలస్యమైంది. దాంతో కొన్ని గంటల పాటు ప్రయాణికులు విమానంలోనే ఉండాల్సివచ్చింది. ఏసీలు పని చేయకపోవడంతో పాటు ఊపిరాడక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. దాదాపు 8 గంటల తర్వాత కొందరు స్పృహ కోల్పోవడంతో సిబ్బంది ప్రయాణికులందరినీ విమానం నుంచి దించేసినట్లు సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తమైంది. దీంతోపాటు పాటు కొద్దిరోజుల క్రితం ముంబయి-శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిరిండియా విమానం కూడా ఇలాగే ఆలస్యమైంది. ఈ వరుస జాప్యాల నేపథ్యంలో డీజీసీఏ స్పందించింది.ఈ ఘటనల వేళ.. నిబంధనల ఉల్లంఘనలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని విమాన యాన సంస్థను ఆదేశించింది. మూడు రోజుల్లో నోటీసులకు సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. లేకపోతే తదుపరి చర్యలు ఉంటాయని వివరించింది. అయితే.. అనుకోని కారణాల వల్ల విమానం ఆలస్యమైందని, ప్రయాణికుల అసౌకర్యానికి చింతిస్తున్నామని ఇదివరకే ఎయిరిండియా స్పందించిన సంగతి తెలిసిందే.

24 గంటలపాటు ఆలస్యం..

విమానంలో స్పృహ తప్పిన ప్రయాణికులు

దిల్లీ: మండు వేసవిలో ఎయిరిండియా ప్రయాణికులు అవస్థలు పడ్డారు. విమానం ఆలస్యం కారణంగా గంటల తరబడి అందులోనే కూర్చోవాల్సిన పరిస్థితి ఎదురైంది.ఏసీ కూడా వేయకపోవడంతో వారంతా ఇబ్బందులకు గురయ్యారు. కొందరైతే స్పృహతప్పి పడిపోయారు. దేశ రాజధాని దిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం లో ఈ ఘటన చోటుచేసుకుంది.ఎయిరిండియా కు చెందిన ఏఐ 183 విమానం గురువారం మధ్యాహ్నం 3.20 గంటలకు దిల్లీ నుంచి అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో బయల్దేరాలి.. కానీ, సాంకేతిక సమస్యలు, నిర్వహణ కారణాలతో టేకాఫ్ ఆలస్యమైంది. అప్పటికే ప్రయాణికుల బోర్డింగ్ పూర్తవ్వగా వారిని బయటకు వెళ్లేందుకు సిబ్బంది అనుమతించలేదు. దీంతో కొన్ని గంటల పాటు వారు విమానంలోనే కూర్చోవాల్సి వచ్చింది. ఏసీలు పనిచేయకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.ఊపిరాడక కొందరు అస్వస్థతకు గురైనట్లు తోటి ప్రయాణికులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 8 గంటల తర్వాత కొందరు స్పృహ కోల్పోవడంతో సిబ్బంది ప్రయాణికులందరినీ విమానం నుంచి దించేసినట్లు తెలిపారు. ఇది చాలా అమానవీయమంటూ ఆగ్రహించారు. ఈ పోస్ట్‌కు ఎయిరిండియా స్పందించింది.అనుకోని కారణాల వల్ల విమానం ఆలస్యమైందని ప్రయాణికుల అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ఉదయం 11 గంటలకు విమానం బయల్దేరనుందని తొలుత ఎయిరిండియా వర్గాలు వెల్లడించగా.. కాసేపటికి విమానం రద్దయినట్లు ప్రకటించారు. ప్రయాణికులను మరో విమానంలో 24 గంటల ఆలస్యం తర్వాత ఈ మధ్యాహ్నం 3 గంటలకు ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు బయల్దేరనున్నారు.

ఇజ్రాయెల్ దాడుల్లో సాధారణ పౌరులే సమిధలు!

శుక్రవారం దాడుల్లో మరో 11 మంది మృతి

రఫా: అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, అగ్రరాజ్యం అమెరికా మొత్తుకుంటున్నా ఇజ్రాయెల్ మాత్రం వెనకడుగు వేయడం లేదు.
హమాస్ నిర్మూలనే ధ్యేయంగా మొండిగా ముందుకెళ్తోంది. దాడులను తక్షణమే ఆపాలన్న అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను పెడచెవిన పెట్టి.. రఫా నగరంపై (%ఘటుఘష్ట%) లాంఛర్లు, బాంబులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఉగ్రవాదుల మాట అటుంచితే.. సాధారణ పౌరులే ఎక్కువగా మృత్యువాత పడుతున్నారు. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా శుక్రవారం రఫాలోని రెండు వేర్వేరు ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 11 మందికి పైగా పౌరులు మృత్యువాత పడ్డారు. ఆ దేశం వైమానిక దాడులకు పాల్పడుతుండటంతో ఎప్పుడేం జరుగుతుందోనని పాలస్తీనియన్లు బిక్కుబిక్కు మంటున్నారు. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై జరిగిన వైమానిక దాడిలో పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రఫా ప్రాంతంలో ఆపరేషన్ ఇకముందూ కొనసాగుతుందని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. సులభంగా దాడులు చేసేందుకు వీలుగా నగరంలోనే పలు రాకెట్ లాంఛర్లు, సొరంగాలను ధ్వంసం చేసే ప్రత్యేక ఆయుధాలను సిద్ధం చేసుకుంది.
గతేడాది అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడి చేసినప్పటినుంచి ఆ దేశం ప్రతీకారంతో రగిలిపోతోంది.
ఐదు రోజుల క్రితం రఫాపై ఇజ్రాయెల్ చేసిన భీకర వైమానిక దాడిలో ఏకంగా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. 60 మందికి గాయాలయ్యాయి. ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే. ఇప్పటివరకు గాజా పోరులో అత్యంత పాశవికమైన దాడుల్లో ఒకటిగా దీన్ని పేర్కొంటున్నారు. గుడారాలు తగలబడుతున్న దృశ్యాలు, మంటల్లో కాలిపోతున్న మృతదేహాలు, అవయవాలను కోల్పోయిన చిన్నారులకు సంబంధించిన వీడియోలు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఇంత జరిగినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా దాడులను ఉద్ధృతం చేస్తామని ఆ దేశం చెబుతుండంతో.. ఇంకా ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

సినిమా థియేటర్లలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు..

సార్వత్రిక ఎన్నికల సందడి ముగింపు దశకు చేరుకుంది. శనివారం (జూన్ 1) చివరివిడత పోలింగ్ జరగనుంది. ఇక దేశ ప్రజల కళ్లన్నీ ఎన్నికల ఫలితాల రేపు ఓటింగ్ ముగిసిన వెంటనే మీడియా, సోషల్ మీడియాలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మార్మోగనున్నాయి. దీంతో జూన్ 4 నాటి ఓట్ల లెక్కింపుపై ఉత్కంఠ మరింత పెరుగుతుంది. ఆ రోజున యావత్ దేశం టీవీలు, ఫోన్లకు అతుక్కుపోతుందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. అదే ఎన్నికల ఫలితాలు బిగ్ స్క్రీన్‌పై కన్పిస్తే..! ఎలా అనుకుంటున్నారా..? మహారాష్ట్రలోని కొన్ని సినిమా థియేటర్లు ఈ ఫలితాలను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు సిద్ధమయ్యాయి.ముంబయిలోని ఎస్ఎం5 కల్యాణ్, సియాన్, కంజూర్‌మార్గ్‌లోని మూవీమ్యాక్స్ థియేటర్లు, థాణెలోని ఎటర్నిటీ మాల్, వండర్ మాల్, నాగ్‌పుర్‌లోని మూవీమ్యాక్స్ ఎటర్నిటీ, పుణెలోని మూవీమ్యాక్స్ తదితర థియేటర్లు జూన్ 4న ఎన్నికల ఫలితాల (%జుశ్రీవఖ్ఱఅశీఅ =వంబశ్రీం% 2024)ను పెద్ద స్క్రీన్‌పై ప్రసారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే పేటీఎం వంటి వేదికల్లో బుకింగ్స్‌ను ప్రారంభించారట.

90 సెకన్లలో 29 పదాలు..

అమెరికా 'స్పెల్లింగ్ బీ' విజేతగా తెలుగు సంతతి బాలుడు

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జాతీయ స్పెల్లింగ్ బీ పోటీల్లో ఈ ఏడాది కూడా భారత అమెరికన్ విద్యార్థుల హవా కొనసాగింది.2024 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ పోటీల్లో తెలుగు సంతతికి చెందిన 12 ఏళ్ల బృహత్ సోమ విజేతగా నిలిచాడు. 90 సెకన్లలో సహా 29 పదాల స్పెల్లింగ్‌లను తప్పుల్లేకుండా చెప్పి.. కప్‌తో పాటు 50వేల డాలర్ల నగదు బహుమతి గెలుచుకున్నాడు. ఫ్లోరిడాకు చెందిన బృహత్ ప్రస్తుతం ఏడో గ్రేడ్ చదువుతున్నాడు. అతడి తండ్రి శ్రీనివాస్ సోమ స్వస్థలం తెలంగాణ లోని నల్గొండ.ఈ ఏడాది స్పెల్లింగ్ బీ పోటీల్లో 245 మంది విద్యార్థులు పాల్గొనగా.. వీరిలో 8 మంది ఫైనల్‌కు చేరుకున్నారు. ఇందులో బృహత్, ఫైజన్ జాకీ మధ్య టై అయ్యింది. టైబ్రేకర్‌గా ఇద్దరికీ 90 సెకన్ల సమయం ఇచ్చారు. ఇందులో జాకీ 20 పదాలను సరిగ్గా చెప్పగా.. బృహత్ 29 పదాల స్పెల్లింగ్ లను తప్పుల్లేకుండా చెప్పి టైటిల్ గెల్చుకున్నాడు. 2022లో జరిగిన పోటీల్లో భారత సంతతికి చెందిన హరిణి లోగాన్ 90 సెకన్లలో 22 పదాల స్పెల్లింగ్‌లు చెప్పగా.. ఆ రికార్డును ఇప్పుడు బృహత్ అధిగమించాడని నిర్వాహకులు వెల్లడించారు. స్పెల్లింగ్ బీ పోటీల్లో బృహత్ పాల్గొనడం ఇది మూడోసారి. 2022లో 163వ స్థానంలో ఉండగా.. గతేడాది 74వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ ఏడాది టైటిల్‌తో సత్తా చాటాడు. టై బ్రేకర్‌లో ఓడిన జాకీకి 25వేల డాలర్ల ప్రైజ్ మనీ లభించింది. ఇక, ఈ పోటీల్లో శ్రేయ్ పరీఖ్ 2వ, అనన్య రావు ప్రసన్న మూడో స్థానంలో నిలిచారు. 1925 నుంచి జాతీయ స్పెల్లింగ్ బీ పోటీలు నిర్వహిస్తున్నారు. 1999 నుంచి ఇప్పటివరకు 29 మంది ఇండియన్-అమెరికన్ విద్యార్థులు ఇందులో ఛాంపియన్లుగా నిలవడం విశేషం.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
01 జూన్ 2024
తెలంగాణ

రైతులు విభిన్న రకాల పత్తి విత్తనాలను వాడాలి

- ఒకే విత్తనంపై ఆధారపడవద్దు..
- లైసెన్స్ డు దుకాణాల్లోనే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలి..
- రసీదులు తప్పకుండా భద్రపరుచుకోవాలి..
- విత్తనాల కొరత రావద్దు..రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి..
- కరీంనగర్ లో ఆకస్మికంగా విత్తనాలు, పురుగుమందుల
- ఏజెన్సీల్లో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

కరీంనగర్ బ్యూరో, మే 31 (జనంసాక్షి) : రైతులు విభిన్న రకాల కంపెనీల పత్తి విత్తనాలను సాగుకు వాడాలని, ఒకే రకంపై ఆధారపడవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో వైష్ణవి, మార్కెట్ రోడ్ లోని రెడ్డి విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాల విక్రయాలపై దుకాణ యజమానుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏ రకం పత్తి విత్తనాలను రైతులు అధికంగా కొంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎందుకు ఒకే విధమైన పత్తి విత్తనాన్ని కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రొఫార్మా ప్రకారం రైతుల వివరాలు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రెడ్డి ఏజెన్సీలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుతో వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లాడించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన చెప్పిన వివరాలు.. దుకాణంలో ఉన్న వివరాలను జిల్లా కలెక్టర్ సరి చూసుకున్నారు. రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించి వాటికి సంబంధించిన ధర, ఎంత వెయిట్, ఉంటుందని వివరాలను కనుక్కున్నారు. అలాగే గోదాముల్లో నిల్వ ఉంచిన పత్తి విత్తనాల బ్యాగులు, వరి విత్తనాల బ్యాగులను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పత్తి విత్తనాలను నిబంధనలను ప్రకారం విక్రయించాలని సూచించారు. రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాన్ని ఎక్కువగా వాడవద్దని, విభిన్న రకాలను పంటల సాగులో వాడాలని పేర్కొన్నారు. విత్తనాలు, పురుగు మందుల కొరత రాకుండా ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వ్యాపారులు నిబంధనలను పాటించాలని, లైసెన్సులను గడువు దాటక ముందే రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. రైతులు లైసెన్సులు కలిగిన వ్యాపారుల వద్దే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పకుండా తీసుకుని భద్రపరుచుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారులు, వ్యవసాయ అధికారులపై ఉందని తెలిపారు. రైతులు లైసెన్సులు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కరీంనగర్ ఏడిఏ రణధీర్ రెడ్డి, అర్బన్ వ్యవసాయ అధికారి హరిత తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 3 నుండి 19 వరకు బడిబాట..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 31 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రములో బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 1 నుండి 11 వరకు నిర్వహిం చాలని భావించారు.కానీ ఈ తేదీలను విద్యాశాఖ అధికారులు రీ షెడ్యూల్ చేశారు.బడి బాటలో భాగంగా స్కూల్ కు వెల్లె పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు. బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుండి మొదలు డీఈవో,ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు.జూన్ 3 నుండి జూన్ 11 వరకు బడిబాటలో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పనిచేయాలని ఆదేశాలు వచ్చాయి.జూన్ 12 నుండి పాఠశాలలు పున: ప్రారంభం కానున్న క్రమంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3 న బడిబాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు,హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై వుంటుంది.ఈ నెల 4 న గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాలన్నారు. ఈ నెల 5 నుండి 10 వరకు ఇంటింటికి క్యాంపెయిన్ చేపట్టి అంగన్వాడీలతో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.జూన్ 11న గ్రామసభ నిర్వహించి పాఠశాలలు మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని, 12 న పాఠశాల పున:ప్రారంభం కానుందన్నారు.13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్,14 న సామూహిక అక్షరాభ్యాసం,15న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్టేషన్ పై అవేర్ నెస్ కల్పించనున్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఓసీపీ-3 పర్యటించిన డైరెక్టర్ (ఇఅండ్ఎం) ఏం.సత్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ మే 31 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని ఓసిపి - 3 ఉపరితల గనిని డైరెక్టర్ (ఇఅండ్ఎం) ఏం.సత్యనారాయణ సందర్శించారు. ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణతో కలిసి ఓసిపి-3 ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం నందు సంబంధిత ఇఅండ్ఏం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరు, పరికరాలు, పంపులు మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న డ్రాగ్‌లైన్ యంత్రం, షావల్, డంపర్ల పని తీరును అలాగే బేస్ వర్క్ షాప్ లో యంత్రాల మరమత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ఉపరితల గనులలో నీరు నిలవకుండా తగిన చర్యలను ఇప్పటి నుండే చేపట్టాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొని నీరు నిలువకుండా ఉండడానికి కావలసిన పంపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజిల్ వినియోగాన్ని నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని, యంత్రాల విడిభాగాల కొరతతో ఏ యంత్రం కూడ ఆగకూడదని ఎప్పటికప్పుడు యంత్రాలకు మరమ్మత్తు చేసి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహరావు, డీజీఎం (ఇఅండ్ఎం) కార్పొరేట్ కె.వి.రావు, ఓసిపీ-3 మేనేజర్ డి.రమేష్ ఇతర ఇఅండ్ఎం అధికారులు నర్సింహులు, రామకృష్ణ, జనార్ధన్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాళ్లకు మాట్లాడే నైతికహక్కు లేదు

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె, కె. మహేందర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల బ్యూరో మే 31 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర గీతం గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కే,కే.మహేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కే,కే. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జయ జయయే అందెశ్రీ రాసిన గేయాన్ని రాష్ట్ర గీతంగా ఎంపిక చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవనవైవిధ్యాన్ని ప్రతిబింబం చేసిన విధానాన్ని గుర్తు చేశారు. అధికారంలో ఉండి గీతాన్ని విస్మరించిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఎజెండా అంశాలతో కౌన్సిల్ ఆమోదం. విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అందెశ్రీకి పేరు రాకుండా చేసే కుట్రలో భాగం గానే గీతాన్ని బయటకు రాకుండా చేశారని ఆరోపించారు. మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నేతలకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. సమావేశంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ,సూర దేవరాజు, ఆకునూరు బాలరాజు, కత్తెర దేవదాస్, ఆడెపు ప్రభాకర్, చంద్రకళ, వైద్య శివప్రసాద్, సామల దాసు, మ్యాన ప్రసాద్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

39 ఎజెండా అంశాలతో కౌన్సిల్ ఆమోదం..

- చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు..

ఆర్మూర్, మే 31 (జనం సాక్షి): ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ రాజు నేతృత్వంలో శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది.వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి 36 వార్డులలో 39 ఎజెండా అంశాలతో కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్ నిర్వహణను ఆర్మూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు అప్పగించాలని కౌన్సిలర్లు చెప్పడం జరిగిందన్నారు.ఈ ఒక్క అంశంపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. వార్డులలో స్వచ్ఛ భారత్ ట్రాక్టర్లు వద్దని, ఆటోల ద్వారా నిర్వహించాలని తమ దృష్టికి తెచ్చారన్నారు.గతంలో పలు వార్డులలో ఓపెన్ ప్లాట్లకు ఇంటి నంబర్లు ఇచ్చారనే అంశాన్ని కౌన్సిలర్లు లేవనెత్తారు.ఇట్టి విషయంలో ఒక టీం ఏర్పాటు చేసి ఓపెన్ ప్లాట్ విషయంలో జరిగిన అవకతవకలను గుర్తించి ఇంటి నంబర్లు రద్దు చేస్తామని కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లాలో ధరణి రహిత మండలంగా మొదటి స్థానంలో నిలువాలి..

తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి వి.హనుమ నాయక్..

ముత్తారం (జనంసాక్షి) : ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి వి.హనుమ నాయక్ అన్నారు. శుక్రవారం రోజున ముత్తారం తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ నిర్వహించి ధరణి పై సమీక్ష నిర్వహించినారు. మండలంలోధరణి సమస్యల పైన వచ్చిన 32 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం ధరణి నందు చేసిన మార్పులలో భాగంగా ఆర్ డి వో తహశీల్దార్ కార్యాలయంకు వచ్చి అనుసందానం చేసిన వివిధ దరఖాస్తులను పరిశీలించినారు.కుల,నివాస, ఆదాయ దృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలనీ, మండలంలో అక్రమంగా ఇసుక తరలింపు, మట్టి తరలింపు పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ధరణి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని చర్యల్లో భాగంగా జిల్లాలో ధరణి సమస్య రహిత మండల తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, సీనియర్ సహాయకులు & ఇంచార్జి గిర్దావర్-1 ఎ.భవానీ ప్రసాద్, గిర్దావర్-2 ఎం.శ్రీధర్, జూనియర్ సహాయకులు మదన్ మోహన్, రెవెన్యూ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం పై అవగాహన సదస్సు

ముస్తాబాద్ మే 31 (జనంసాక్షి): ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి సురేష్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని 22, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమానికి బడికి వెళ్ళేని చిన్నపిల్లలతో పనులు చేపించకూడదు, పిల్లాను పాఠశాలకు పంపే బాధ్యత పేర్లు నమోదు చేసే కార్యక్రమాన్ని, ప్రారంభించాలి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి, అన్ని వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుంది, యూనిఫాం పాఠ్యపుస్తకాలు బుక్ లు మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుంది, ప్రతి గ్రామంలో మహిళా గ్రూప్ సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 3 తారీకు నుండి, 19 తారీకు వరకు బడిబాట కార్యక్రమం ప్రతి ఇంటింటికి తిరిగి పిల్లలను చేర్పించే కార్యక్రమాన్ని మొదలు పెడదామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రాజిరెడ్డి, సీసీ శోభన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ , ఏపీఓ, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఎడపల్లి, మే 31 (జనంసాక్షి) : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఏ.ఆర్.పీ క్యాంప్ లోని ప్రైమరీ స్కూల్, బోధన్ పట్టణం బురుడుగల్లీలో గల ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి, ఆయా దశలలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. అత్యవసర పనులను గుర్తిస్తూ, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేయించాలన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి అన్ని పనులు పూర్తి చేయించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బడులను, వాటి పరిసరాలను శుభ్రం చేయించాలని అన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా, వర్షపు జలాలు, మురుగు నీరు పాఠశాల ఆవరణలో నిలువ ఉండకుండా ముందస్తుగానే జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.దుర్గాప్రసాద్, ఈ.ఈ దేవిదాస్, ఎడపల్లి మండలం తహశీల్దార్ ధన్ వాల్, ఎంపీడీవో శంకర్, ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డితో పాటు గ్రామస్తులు ఉన్నారు.

స్కామ్ గ్రెస్ వారికి ఆరోపణలు చేసే అర్హత లేదు

రాజకీయాలలో వారసత్వం సహజం

పాత్రికేయుల సమావేశంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల అభిలాష్, మండల యూత్ అధ్యక్షుడు అడప శ్రీనివాస్

మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి): స్కామ్ గ్రెస్ వాదులు చేసిన అర్థరహిత, అసంబద్ధ విమర్శలకు సమాధానమివ్వవలసిన అవసరం లేదని, అసలు వారికి ఆరోపణలు చేసే అర్హత లేదని మానకొండూరు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల అభిలాష్, భారత రాష్ట్ర సమితి పార్టీ మండల యూత్ అధ్యక్షులు అడప శ్రీనివాస్ లు తేల్చి చెప్పారు. భారాస, కేసీఆర్ లేకుండా తెలంగాణ ప్రభుత్వం ఎక్కడిది, మీ ఎమ్మెల్యే పదవి ఎక్కడిదో గ్రహించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. డాక్టర్ గా మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు చేసిన సేవ ఏమిటో నిరూపించాలని డిమాండ్ చేశారు. భారాస నాయకులపై అనుచిత, దగా కోరు, దగుల్బాజీ మాటల ప్రేలాపన ఇకనైనా ఆపాలని హెచ్చరించారు. గురువారం మానకొండూరు లో చేసిన వారి వ్యాఖ్యలను, ఆరోపణలను నిర్విద్ధంగా దీటుగా ఖండించారు. ఘాటుగా సమాధానమిచ్చారు. జిల్లా అధ్యక్షుని హోదాలో భారత రాష్ట్ర సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు చేసిన విమర్శలకు, ఆ స్థాయికి తగని వారు అతని పై అవాకులు, చెవాకులు పేలటం ఏమిటని మండిపడ్డారు. మానకొండూరు లోని భారాస పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దండబోయిన శేఖర్, సాయవేని రాజు, పిట్టల శ్రీనివాస్, పిండి సందీప్, కల్వల ప్రవీణ్, బొజ్జ శేఖర్, పిట్టల శ్రీనివాస్, వన్నారం రమేష్, కర్ణ రాజేందర్, రాపాక మధు తదితరులతో పాటు పాల్గొన్న పార్టీ అభిమానుల సాక్షిగా కాంగ్రెస్ నాయకుల విమర్శలపై విరుచుకుపడ్డారు. భర్త చనిపోయిన మహిళను మోసం చేసి 25 లక్షల రూపాయలు వసూలు చేసిన వ్యక్తిని కాపాడుతున్నదెవరో, ఆ ప్రజాస్వామ్యవాదులు, దోపిడీదారులకు అండగా ఉన్న వారెవరో, అందరికీ తెలుసని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలం - క్రమశిక్షణ కలిగిన తెలంగాణ సైనికులం అని తేల్చి చెప్పారు.మండలంలోని పాత్రికేయులందరికీ సమాచారం అందించడంలో విఫలమై, అయోమయంలో పడిపోయారని ఆరోపించారు. కొంతమందికి సమాచారం ఇచ్చి పాత్రికేయుల సమావేశం అని పేరు చెప్పడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు. మీడియాపై వివక్ష తగదని హితువు పలికారు.

ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

స్టాక్ నిల్వలలో తేడా కలిగిన దుకాణ డీలర్ పై కేసు నమోదు

నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశం

బోధన్, మే 31 (జనంసాక్షి) : బోధన్ పట్టణంలో గల ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ నిల్వలలో తేడా, ఇతర వివరాల నమోదులో లోటుపాట్లు కలిగిన ఓ దుకాణ డీలర్ పై కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని రెండు రోజుల్లోపు అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు పూర్తిచేసి తనకు నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ముందుగా బోధన్ పట్టణం అంబెడ్కర్ చౌరస్తాలో గల ఏ.వీ.నారాయణ రావు అండ్ కంపెనీ ఎరువులు, విత్తనాల షాపును తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ అండ్ కంపెనీ విత్తన, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లో, ఈ-పాస్ నమోదు వివరాలలో తేడా ఉండడాన్ని గుర్తించిన కలెక్టర్, ఈ విషయమై డీలర్ ను ప్రశ్నించగా సరైన సమాధానం రాలేకపోయింది. అంతేకాకుండా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లో వివరాల నమోదులోనూ లోటుపాట్లు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, శ్రీనివాస్ అండ్ కంపెనీ దుకాణంపై కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా విత్తన అభివృద్ధి సంస్థ అధికారి శ్రీకర్, ఇంచార్జి ఏడీఏ సంతోష్ తదితరులు ఉన్నారు.

కెసిఆర్‌తో వేణుగోపాల్ భేటీ

దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానం అందచేత

హైదరాబాద్,మే31(జనంసాక్షి) : మాజీ సీఎం కెసిఆర్‌ను ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ కలిశారు. బంజారాహిల్స్ లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన వేణుగోపాల్..జూన్ 2 జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. సిఎం రేవంత్ ఆదేశాలతో వేణుగోపాల్ వెళ్లి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఉత్సవాల్లో పాల్గొనాలని విన్నవించారు. కాగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం అన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ అవరణలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ప్రభుత్వం తరపున ఆహ్వాన లేఖను కేసీఆర్‌కు అందజేశామని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ ఉద్యమ కారులను కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపారు. గురువారం (మే 30) సచివాలయంలో వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు, ఉద్యమకారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్ర అవతరణ వేడుకలు, రాష్ట్రగీతం,రాజముద్రపై చర్చించారు. రాష్ట్రఅవతరణ వేడుకల్లోనే రాష్ట్ర గీతం విడుదల చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర రాజముద్రపై ఇంకా చర్చలు జరుపుతున్నందున ఆవిష్కరణను వాయిదా వేశారు.

రాష్ట్రం చిహ్నంపై కేటీఆర్‌కు ఎందుకు అభ్యంతరం

మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,మే31 (జనంసాక్షి) : తెలంగాణలో ప్రజల ఆకాంక్షల మేరకే ప్రభుత్వ పాలన ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస అధినేత కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. రాష్ట్ర చిహ్నంలో అమరువీరుల స్థూపం ఉంటే కేటీఆర్‌కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు కేసీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోందని తెలిపారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'భారాస పదేళ్ల పాలనలో కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారా?రాష్ట్రంలో నియంత పాలన ఉండదు. అందరితో చర్చించిన తర్వాతే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజల కోరిక మేరకు రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. లోటుపాట్లు, అభ్యంతరాలు లేకుండా చిహ్నం రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. అన్నీ తానే అన్నట్లు ప్రజల్లో కేసీఆర్ భ్రమలు కల్పించారు. తనకు తాను చక్రవర్తిగా వ్యవహరించారు. ఆవిర్భావ దినోత్సవానికి అమరవీరుల కుటుంబాలను పిలిచి సముచితస్థాయిలో సత్కరిస్తాం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన అందరికీ గౌరవం దక్కాలని మా ప్రభుత్వం భావిస్తోంది. ఉద్యమంలో పాల్గొన్న అందరికీ ఆహ్వానం ఉంటుందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయండి

అదేరోజు ఐబి పరీక్ష ఉంది : ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మే31 (జనంసాక్షి) : జూన్ 9న జరుగబోయే గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను వాయిదా వేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అదే రోజున ఇంటెలీజెన్స్ బ్యూరో పరీక్ష కూడా ఉందన్నారు. చాలా మంది నిరుద్యోగులు ఐబీ పరీక్ష రాస్తారని, ఎన్నికల వల్ల ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్-1 సన్నద్ధం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష వాయిదా వేసి నెల రోజులు సమయం ఇస్తే బాగా ప్రిపేర్ అవుతారని చెప్పారు.కాగా, గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జూన్ 9వ తేదీ నే నిర్వహించడానికి టీజీపీఎస్సీ ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నది. జూన్ ఒకటో తేదీ మధ్యాహ్నం నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరుగనున్న విషయం తెలిసిందే. పరీక్ష కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రంలోని 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహిస్తున్నది. జూన్ ఒకటి నుంచి టీజీసీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నది.

వేలాదిమంది బలిదానాలకు కాంగ్రెస్సే కారణం

సోనియా ముమ్మాటికీ బలిదేవత : కెటిఆర్

హైదరాబాద్, మే31 (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. తెలంగాణలో వేలాది మంది అమరులు అయ్యింది ఎవరి వల్ల? అమరులస్తూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరివల్ల? 1952 లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం' అని పేర్కొన్నారు. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11 సీట్లలో తెలంగాణ ప్రజాసమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు.

ఉద్యోగుల జీవితాలతో చెలగాటం

- కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుపై మౌనం
- ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని వైనం
- ఉద్యోగులకు లేని పెన్షన్ ప్రజాప్రతినిధులకు ఎందుకు

న్యూఢిల్లీ,మే31 (జనంసాక్షి) : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ ప్రభుత్వోద్యోగులు ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళనచేస్తున్నా పట్టించుకోని మొద్దు నిద్రలో ప్రభుత్వాలు ఉన్నాయి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటే బాగుండేది. ఇందులో టీచర్లు కూడా ఉన్నారు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న టీచర్లకు మన్నశ్శాంతి లేకుండా పాఠాలు చెప్పడం సాధ్యమా అన్నది ఆలోచన చేయాలి. 2004 జనవరి 1 నుంచి నూతన పెన్షన్ పథకం పేరుతో సిపిఎస్‌ను అమల్లోకి తెచ్చింది. అనంతరం యుపిఎ-1 సర్కారు పిఎఫ్ఆర్‌డిఎకి చట్టబద్ధత కల్పించారు. ప్రజాప్రతినిధులకు పెన్షన్లు, సౌకర్యాలు కల్పించుకుంటున్న దశలోఉద్యోగుల పట్ల నిర్దయగా వ్యవహరించడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయడం లేదు. సిపిఎస్ రద్దు కోరుతూ అఖిల భారత స్థాయిలో ఇప్పటికే తీవ్రస్థాయి లో సమ్మెలు జరిగాయి. సిపిఎస్ పరిధిలో దేశ వ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ఐక్య ఉద్యమాలు జోరందుకున్నాయి. వివిధ స్థాయిల్లో ధర్నాలు, సదస్సులు, చలో అసెంబ్లీ తదితర రూపాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు తమ భవిష్యత్తుపై ప్రభుత్వాన్ని నిలదీస్తు న్నాయి. ఉద్యోగులు రిటైరయ్యాక గౌరవ ప్రదంగా కనీస జీవనం సాగించడానికి ప్రభుత్వాలు పూచీ పడటం కనీస ధర్మం. సుప్రీం కోర్టు సైతం అదే చెప్పింది. పెన్షన్ అనేది సామాజిక భద్రతాంశం. ఖజానాకు భారం అన్న పేరుతో

దాన్ని ప్రభుత్వాలు వదిలించు కోవాలను కోవడం సరికాదు. ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా కేంద్రం గ్రాట్యుటి ఉత్తర్వులిచ్చింది. ఎపి సైతం గ్రాట్యుటి, కుటుంబ పెన్షన్‌కు అవకాశం కల్పించినా ఉద్యోగులు దాచుకున్న మొత్తాన్నీ తిరిగి ఇవ్వాలని మెలిక పెట్టింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇరు రాజధానుల్లో వరుసగా నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం తప్ప చేసిందేమీ లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలు అణచివేయడం తప్ప సమ్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. వీంతా బలమైన ఐక్యసంఘటనలుగా ఏర్పడి పోరాడుతూనే ఉన్నారు. సిపిఎస్ అమల్లోకొచ్చి దశాబ్దంన్నర కావస్తోంది. ప్రస్తుతం ఎపిలో అధికార, ప్రతిపక్షాలుగా ఉన్న టిడిపి, వైసిపిలు దానికి అనుకూలంగా నిలిచాయి. 2004 సెప్టెంబర్ నుంచే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తెచ్చి మరీ సిపిఎస్‌ను అమల్లో పెట్టింది. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర, బెంగాల్‌లో మాత్రమే అప్పుడు సిపిఎస్ అమలు కాలేదు. సిపిఎస్ అనేది ఉద్యోగులకు ఏ మాత్రం భరోసా లేని గందరగోళ వ్యవహారం. ఉద్యోగుల జీతాల్లో నెలకు పదిశాతం మినహాయించుకొని అంతే మొత్తంలో ప్రభుత్వం తన వాటాను జత చేస్తుంది. వాటితో ఉద్యోగులు రిటైరయ్యాక పెన్షన్ ఇస్తారు. పెన్షన్ ఎంత వస్తుందో తెలీదు. కనీస సమాచారం ఇచ్చే కార్యాలయం రాష్ట్రంలో లేదు. పైపెచ్చు సిపిఎస్ నిధులను షేర్ మార్కెట్‌లో పెడతారని సమచారం. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఏ క్షణం షేర్ మార్కెట్ పుంజుకుంటుందో ఏ క్షణం కుప్పకూలుతుందో తెలీదు. రిటైరయ్యాక ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తీసుకోవాలంటే 30 శాతం ఆదాయపన్ను కట్టాలనడం మరీ దారుణం. సిపిఎస్ పర్యవసానాలు ఇంత ఘోరంగా ఉన్నందునే ఉద్యోగుల్లో అంతకంతకూ ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే.

రాష్ట్ర రాబడిలో గణనీయమైన వృద్ధి

గతేడాదితో పోలిస్తే రూ.1700 కోట్లు అదనం

హైదరాబాద్ (జనంసాక్షి) : 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి నెల అయిన ఏప్రిల్‌లో, రాష్ట్ర ఖజానాకు రూ.11,818 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. అందులో పన్నుల ద్వారా వచ్చిన మొత్తం రూ.11,464 కోట్ల రూపాయలు, కాగా పన్నేతర ఆదాయం రూ.354 కోట్లుగా ఉంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్- కాగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఆదాయ, వ్యయ వివరాలు సమర్పించింది.

జీఎస్టీ ద్వారా అత్యధిక వసూళ్లు

గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ.9,698 కోట్ల రూపాయలు వచ్చాయి. అంటే, ఈ ఏడాది మొదటి నెలలో పన్ను ఆదాయం నిరుడితో పోలిస్తే రూ. 1,766 కోట్లు పెరిగింది. అత్యధికంగా జీఎస్టీ ద్వారా రూ. 4,475 కోట్లు రాగా, అమ్మకం పన్ను రూపంలో రూ. 2,661 కోట్లు సమకూరాయి. ఎక్సైజ్ పన్నుల రూపంలో రూ.1,580 కోట్లు, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.1,116 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటాగా రూ.908 కోట్లు ఖజానాకు చేరాయి. ఇతర పన్నుల రూపంలో మరో రూ.721 కోట్లు వచ్చాయి. ఏప్రిల్ నెలలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఒక్క రూపాయి కూడా నిధులు సమకూరలేదు. ఆర్థిక సంవత్సరం మొదటి నెలలో రాష్ట్ర ప్రభుత్వం రుణాల ద్వారా 2,246 కోట్ల రూపాయలు సమకూర్చుకొంది. అన్ని రకాలుగా ఖజానాకు 14,068 కోట్ల రూపాయలు రాగా, అందులో ప్రభుత్వం రూ.13,918 కోట్లు ఖర్చు చేసింది. ఏప్రిల్ నెలలో వడ్డీల చెల్లింపుల కోసం రూ.1,865 కోట్లు, వేతనాల కోసం రూ.3,847 కోట్లు వ్యయం చేసింది.

తెలంగాణ రెవెన్యూ 2024

పెన్షన్లపై రూ.1,331 కోట్లు, రాయితీలపై రూ. 976 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంది. మూలధనం కింద 3,119 కోట్ల రూపాయలను ప్రభుత్వం వ్యయం చేసింది. రంగాల వారీగా చూస్తే సాధారణ రంగంపై రూ.4,697 కోట్లు, సామాజిక రంగంపై రూ.4,677 కోట్లు, ఆర్థిక రంగంపై 4,553 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నెలలో ప్రాథమిక లోటు 381 కోట్లు కాగా, ద్రవ్యలోటు 2,246 కోట్ల రూపాయలు నమోదైంది. రెవెన్యూ మిగులు మాత్రం 1,020 కోట్ల రూపాయలుగా చూపారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

సీఐ హనుమాన్ గౌడ్

మేడ్చల్ (జనంసాక్షి) :

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సిఐ హనుమాన్ గౌడ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద విగ్రహం వద్ద వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిఐ హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ 3 త్రిచక్ర,17 ద్విచక్ర వాహనాలను నెంబర్ ప్లేట్ ప్రదర్శించని కారణంగా తాత్కాలికంగా అదుపులోకి తీసుకున్నామన్నారు.వారిని కౌన్సిలింగ్ కోసం మాదాపూర్ లోని ట్రాఫిక్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్ కు పంపిస్తామన్నారు.ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పేపర్లు, హెల్మెట్ కచ్చితంగా వినియోగించాలని సూచించారు.తనిఖీ చేస్తున్న సమయంలో వాహనదారులు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు.తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాదే : మంత్రి పొంగులేటి

ఖమ్మం,మే31 (జనంసాక్షి)

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రణాళిక ప్రకారం నెరవేరుస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులతో సహా ఈ ప్రాంత సాగునీటికి కృషి చేస్తానని అన్నారు. పాలేరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి

స్పష్టం చేశారు. పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సాగర్లో నీరు లేకున్నా పాలేరు రిజర్వాయర్ ద్వారా అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు.

అన్నదానం చేయడం ఓ గొప్ప వరం : ముజీబ్

హైదరాబాద్ (జనంసాక్షి) : టీఎన్‌జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్.ఎస్.ఎమ్.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జ్.క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు నిరుపేద (550) రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహమ్మారి రోగమైన క్యాన్సర్ బారినపడ్డ పేద రోగులకు అన్నదాన సహాయం చేయడం దేవుడు తనకిచ్చిన గొప్ప వరం అని, కీర్తిశేషులయిన తల్లిదండ్రుల పేరు మీద కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు, సహాయం చేస్తున్న కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కె.ఆర్ రాజ్ కుమార్, ముహమ్మద్ అబ్దుల్ ముజీబ్, వైదిక్ శాస్త్ర, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్ , మొహమ్మద్ హబీబ్ చావూస్ మిత్రులు సయ్యద్ జమాల్ జహంగీర్ ఆసుపత్రి యూనిట్ సభ్యులు శివ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి

రఘునాథపాలెం ఇన్‌స్పెక్టర్ శ్రీహరి

ఖమ్మం (జనంసాక్షి) : నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని రఘునాథపాలెం ఇన్‌పెక్టర్ శ్రీహరి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో మండల వ్యవసయశాఖ అధికారి భాస్కర్ రావు తో కలసి ఇన్స్‌పెక్టర్ శ్రీహరి మంగళవారం మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలలో,గోడౌన్లలో సంయుక్తంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ...రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరింవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అడుగంటుతున్న ప్రధాన రిజర్వాయర్లు

150 రిజర్వాయర్లలో 23 శాతానికి పడిపోయిన నీటి మట్టం

న్యూఢిల్లీ,మే31(జనంసాక్షి) : దేశంలోని 150 ప్రధాన రిజర్వాయర్ల నీటిమట్టం 23 శాతానికి పడిపోయింది. గత ఏడాది కంటే ఈ ఏడాది 77 శాతం తక్కువగా ఉందని సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత నిల్వ గత సంవత్సరం స్థాయిలలో 77 శాతం తక్కువగా ఉందని.. సాధారణ నిల్వలో 94 శాతం ఉంటుందని సీడబ్ల్యూసీ డేటా పేర్కొంది. శుక్రవారం విడుదల చేసిన సీడబ్ల్యూసీ బులెటిన్‌లో.. "అందుబాటులో ఉన్న మొత్తం ప్రత్యక్ష నిల్వ 41.705 బిలియన్ క్యూబిక్ మీటర్లు (BCM), ఇది మొత్తం సామర్థ్యంలో 23 శాతానికి సమానం" అని పేర్కొంది. "గత సంవత్సరం ఇదే సమయంలో 53.832 బిలియన్ క్యూబిక్ మీటర్లు ఉండగా.. ఈ సంవత్సరం సాధారణ నిల్వ స్థాయి 44.511 బిలియన్ క్యూబిక్ మీటర్లకు తగ్గింది. సీడబ్ల్యూసీ పర్యవేక్షిస్తున్న 150 ప్రధాన రిజర్వాయర్‌లు 178.784 బిలియన్ క్యూబిక్ మీటర్లు ప్రత్యక్ష నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. కాగా.. దేశంలో ఉన్న రిజర్వాయర్ల మొత్తం నిల్వ సామర్థ్యం 69.35 శాతంగా ఉంది. 150 రిజర్వాయర్లలో పది ఉత్తర ప్రాంతంలో ఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ లో ప్రత్యక్ష నిల్వ సామర్థ్యం 19.663 బిలియన్ క్యూబిక్ మీటర్లు. మే 16 నుండి మే 31 వరకు సీడబ్ల్యూసీ బులెటిన్ ప్రకారం.. 5.864 బిలియన్ క్యూబిక్ మీటర్లు (మొత్తం సామర్థ్యంలో 30 శాతం)కి పడిపోయింది. గతేడాది ఇదే సమయంలో నిల్వ 38 శాతంగా ఉంది. ఈ సంవత్సరం సాధారణ నిల్వ 31 శాతం ఉంది. తూర్పు

ప్రాంతం అస్సాం, జారండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, నాగాలాండ్, బీహార్ లలో మొత్తం 20.430 బిలియన్ క్యూబిక్ మీటర్లు ప్రత్యక్ష నిల్వ సామర్థ్యంతో 23 రిజర్వాయర్లు ఉన్నాయి. అందుబాటులో ఉన్న నిల్వ 5.645 బిలియన్ క్యూబిక్ మీటర్లు అని కమిషన్ తెలిపింది.పశ్చిమ ప్రాంతమైన గుజరాత్, మహారాష్ట్రలో మొత్తం 37.130 బిలియన్ క్యూబిక్ మీటర్లు ప్రత్యక్ష నిల్వ సామర్థ్యంతో 49 రిజర్వాయర్‌లను కలిగి ఉంది. ప్రస్తుత ప్రత్యక్ష నిల్వ 8.833 బిలియన్ క్యూబిక్ మీటర్లు ఉంది. గతేడాది 28 శాతంతో పోలిస్తే తగ్గుదల అయితే.. సాధారణ నిల్వ 23 శాతం కంటే మెరుగుపడింది. మధ్య ప్రాంతం ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ లలో మొత్తం 48.227 బిలియన్ క్యూబిక్ మీటర్లు ప్రత్యక్ష నిల్వ సామర్థ్యంతో 26 రిజర్వాయర్‌లను కలిగి ఉంది. ఇప్పుడు అందుబాటులో ఉన్న నిల్వ 14.046 బిలియన్ క్యూబిక్ మీటర్లు. గతేడాది 37 శాతం నిల్వ ఉంది. సాధారణ నిల్వ 29.4 శాతం. ఈ విధంగా.. ప్రస్తుత 29.1 శాతం గత సంవత్సరం సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉంది. దక్షిణ ప్రాంతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడులో మొత్తం 53.334 బిలియన్ క్యూబిక్ మీటర్లు ప్రత్యక్ష నిల్వ సామర్థ్యంతో 42 రిజర్వాయర్లు ఉన్నాయి. అందుబాటులో ఉన్న నిల్వ 7.317 బిలియన్ క్యూబిక్ మీటర్లు ఉంది. ఇది గతేడాది 24 శాతం, సాధారణ నిల్వ 19 శాతం కంటే చాలా తక్కువగా ఉంది. ఇదిలా ఉంటే.. గంగా, సింధు, బ్రహ్మపుత్ర, బ్రాహ్మణి, బైతరణి, నర్మదా, తాపి మరియు సబర్మతి బేసిన్లలో సాధారణ నిల్వ కంటే మెరుగైన నిల్వ అందుబాటులో ఉంది. అలాగే.. సుబర్ణరేఖ, బరాక్, మహి, గోదావరి, మహానది, పశ్చిమాన ప్రవహించే కచ్ మరియు సౌరాష్ట్ర నదులు, లూని, తాపి నుండి తాద్రీ వరకు పశ్చిమాన ప్రవహించే నదులు మరియు తాద్రి నుండి కన్యాకుమారి వరకు పశ్చిమాన ప్రవహించే నదులలో నిల్వ స్థాయిలు సాధారణ స్థాయికి దగ్గరగా ఉన్నాయి. ఏదేమైనప్పటికీ.. కృష్ణా, పెన్నార్, కన్యాకుమారి, కావేరి బేసిన్ల మధ్య తూర్పున ప్రవహించే నదులు, మహానది, పెన్నార్ బేసిన్ల మధ్య తూర్పు ప్రవహించే నదులలో నిల్వ తక్కువగా ఉన్నట్లు నివేదికల్లో పేర్కొన్నారు.

భారత ఎన్నికల్ని ఏఐతో ప్రభావితం చేసే కుట్ర..

యాంటీ-బీజేపీ ఎజెండాతో ఇజ్రాయిల్ సంస్థ?

**న్యూఢిల్లీ,మే31(జనంసాక్

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
01 జూన్ 2024

పత్తి విత్తనాల బ్లాక్ దందా

- షాపుల్లో కనిపించని బ్రాండెడ్ సీడ్స్..
- తెరవెనుక అధిక ధరలకు విక్రయాలు..
- సంకెత్, యుఎస్ 7067 పత్తి విత్తనాలకు పెరిగిన డిమాండ్..
- రూ.15 వందల నుండి రూ.3 వేల వరకు వసూళ్లు..
- దోపిడీకి గురవుతున్న రైతులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మే 31 (జనంసాక్షి): ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే విత్తనాల బ్లాక్ దందాకు తెరలేచింది. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను బ్లాక్ చేసి, తెరవెనుక అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. విత్తన వ్యాపారులు తమ చేతివాటం మొదలు పెట్టి రైతులను దోపిడి చేస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీల విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ దందాకు తెరలేపి, ఒక్కో పత్తి విత్తన ప్యాకెట్‌పై ఎమ్మార్పీ ధరకంటే రూ.600 నుంచి రూ.2 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. నకిలీ విత్తనాలపై చర్యలు చేపడుతున్న అధికారులు అధిక ధరలను నియంత్రించడంపై దృష్టి సారించకపోవడంతో విత్తన వ్యాపారులు రెచ్చిపోతున్నారు. బ్లాక్ లో పెరిగిన విత్తన ధరలతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రైతులు ఎక్కువగా పత్తి, మిర్చి, వరి పంటలపైనే ఆధారపడ్డారు. ప్రతి ఏడాది ఈ పంటలనే పండిస్తూ వచ్చిన పంట దిగుబడులతో తమ జీవన గమనాన్ని కొనసాగిస్తుంటారు. అయితే గత ఏడాది ప్రకృతి అనుకూలించక, పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాదైనా ప్రకృతి అనుకూలించి, పంటలు బాగా పండితే పెట్టుబడులకు తెచ్చిన అప్పులు తీర్చవచ్చుననే ఉద్దేశ్యంతో రైతులు గంపెడాశతో ఖరీఫ్ సాగుకు శ్రీకారం చుట్టారు. ముందస్తు వర్షాలు పడితే అదును నాటికి అన్ని విధాలా సిద్ధంగా ఉండాలనే నెపంతో దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాల కోసం కూడా అన్వేషణ కొనసాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారులు ఇదే అదునుగా భావించి బ్రాండెడ్ విత్తనాలను బ్లాక్ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

రైతులను ఆందోళనకు గురి చేస్తున్న బ్లాక్ దందా

రైతులను విత్తనాల బ్లాక్ దందా ఆందోళనకు గురిచేస్తోంది. ఖరీఫ్ సీజన్ మొదట్లోనే వ్యాపారులు బ్రాండెడ్ విత్తనాలు దొరకకుండా బ్లాక్ చేసి రైతులకు చుక్కలు చూపెడుతున్నారు. అసలే పంటలు సరిగా పండక, సరైన ధర లేక పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతులు విత్తనాల బ్లాక్ మార్కెట్‌తో ఆర్థికంగా మరింత నష్టపోతున్నారు. సాగుకు కావల్సినంత విత్తన నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, కొందరు దళారులు మార్కెట్‌లో కృత్రిమ విత్తన కొరతను సృష్టిస్తున్నారు. దిగుబడులు అధికంగా వచ్చే బ్రాండెడ్ కంపెనీల విత్తనాల కొరత ఏర్పడిందిని బ్లాక్ మార్కెట్‌కు తెరలేపుతున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా సాగుచేసే పత్తి విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఒక్కో పత్తి విత్తన ప్యాకెట్ ఎమ్మార్పీ ధర రూ.864 కు విక్రయించాలి. కాని రెండు బ్రాండెడ్ కంపెనీల ప్యాకెట్లను బ్లాక్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు.

దుకాణాల్లో కనిపించని ఆ విత్తనాలు..

జిల్లాలో ముఖ్యంగా అధిక దిగుబడినిచ్చే రెండు కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలు కనిపించడం లేదు. విత్తనాల దుకాణాల్లో అనేక రకాల కంపెనీల విత్తనాలు ఉన్నప్పటికీ, ఆ రెండు కంపెనీలకు చెందిన విత్తనాలను బ్లాక్ చేశారు. బ్రాండెడ్ విత్తనాలను బ్లాక్ చేయడంతో రైతులు ఆ విత్తనాల కోసం అన్వేషణ కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా సంకెత్ బీటీ- టు రకం ఒక్కో పత్తి విత్తన ప్యాకెట్ ను ఎమ్మార్పీ ధర రూ.864 లకు విక్రయించాల్సి ఉండగా బ్లాక్ లో రూ.3000 లకు విక్రయిస్తున్నారు. అదేవిధంగా యుఎస్ 7067 బీటీ - టు రకం పత్తి విత్తన ప్యాకెట్ ను బ్లాక్ మార్కెట్ లో రూ.1500 లకు విక్రయిస్తున్నారు. ఈ రెండు కంపెనీల విత్తనాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉండడంతో వ్యాపారులు షాపుల్లో విక్రయించకుండా, తెర వెనుక అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ఎక్కువ ధర చెల్లించినా కొంతమంది వ్యాపారులు రశీదుపై ఎమ్మార్పీ ధర మాత్రమే వేస్తున్నట్లు బాధిత రైతులు వాపోతున్నారు.

జిల్లాలో నామమాత్రపు తనీఖీలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అధికారులు నామమాత్రపు తనీఖీలు నిర్వహిస్తూ, కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగుల మందులపై ఉక్కుపాదం మోపుతున్న వ్యవసాయ శాఖ, పోలీసుశాఖ అధికారులు విత్తనాల బ్లాక్ మార్కెట్‌పై దృష్టి సారించడం లేదు. ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ దుకాణాల్లో విత్తన నిల్వలు, ఇతర స్టాక్ వివరాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించకపోవడంతో వ్యాపారులు బ్లాక్ దందాకు తెరలేపుతున్నారు. బ్లాక్‌లో అధిక ధరలకు రైతులకు విత్తనాలను విక్రయిస్తున్నా కానీ బిల్లుల్లో మాత్రం ఎంఆర్‌పీ ధరలనే నమోదు చేస్తున్నారు. జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన రైతులకు విత్తానాలు స్టాక్ లేదని చెప్పి విక్రయాలు చేపట్టడం లేదు.

జూన్ 9న గ్రూప్ వన్ ప్రిలిమ్ పరీక్షలు రాసే అభ్యర్థులకు సూచనలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..

వరంగల్ ప్రతినిధి, మే 31(జనం సాక్షి) : జూన్ 9న గ్రూప్ వన్ ప్రిలిమ్ పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు టిజిపిఎస్సి సెక్రెటరీ డాక్టర్ నికోలస్ వెబ్ గమనిక ద్వారా పలు సూచనలు జారీ చేసారని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఓయంఆర్ విధానంలో ప్రిలిమినరీ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) 9 తేదీ న 10.30 నుండి 1.00 వరకు నిర్వహించబడుతుందని, అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రం లోపలికి అనుతిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 10 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు 1తేది మధ్యాహ్నం 2 గంటల నుండి కమిషన్ వెబ్‌సైట్ **https://www.tspsc.gov.in** నుండి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు కాలిక్యులేటర్‌లు, పేజర్‌లు, సెల్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్‌లు, లాగ్ బుక్‌లు, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, జోలాలు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్‌లు, చార్టులు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు తీసుకురావడానికి అనుమతి లేదు. ఇతర గాడ్జెట్‌లు/ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, రికార్డింగ్ సాధనాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై కట్టబడి ఉంటాయి. వాటిని స్వాధీనం చేసుకోవడం వల్ల పరీక్ష/పరీక్షల అభ్యర్థిత్వం చెల్లదు. అభ్యర్థులు బూట్లు ధరించకుండా చప్పల్ మాత్రమే ధరించాలని సూచించారు.అభ్యర్థులు పరీక్ష సమయం ముగిసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు రావద్దని తెలియజేయడం జరిగింది. పరీక్ష హాలు నుండి బయలుదేరే ముందు, అభ్యర్థి జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌ల ద్వారా అభ్యర్థుల బయోమెట్రిక్‌లను క్యాప్చర్ చేయడం అభ్యర్థికి కేటాయించిన పరీక్ష హాల్‌లో ఉదయం 9.30 గంటల నుండి ప్రారంభమవుతుందని మరియు అతని/ఆమె బయోమెట్రిక్‌లను బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ క్యాప్చర్ చేసే వరకు అభ్యర్థులెవరూ పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లకూడదని అభ్యర్థులకు తెలియజేయబడింది. ఎవరైనా అభ్యర్థి అతని/ఆమె బయోమెట్రిక్స్ ఇవ్వకపోతే, అతని/ఆమె ఓఎంఆర్ జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు. అభ్యర్థులు తమ వేళ్లపై మెహెందీ, తాత్కాలిక పచ్చబొట్లు లేదా బయోమెట్రిక్‌ల రికార్డింగ్‌కు ఆటంకం కలిగించే ఏదైనా అబ్బ్రక్టివ్ మెటీరియల్-కవర్‌లను కలిగి ఉండకూడదని సూచించారు. అభ్యర్థులకు సంబంధించిన ఏదైనా విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి కమీషన్ ఎలాంటి క్లోక్‌రూమ్/స్టోరేజీ సదుపాయాన్ని అందించదని అభ్యర్థి గమనించాలి. అభ్యర్థుల సౌలభ్యం దృష్ట్యా, హెచ్చరిక బెల్ ఉంటుంది. సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత రింగ్ చేయండి. అభ్యర్థులు పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ నుండి సమయాన్ని కూడా తెలుసుకోవచ్చు. లొకేషన్‌ను నిర్ధారించుకోవడానికి, చివరి నిమిషంలో గందరగోళాన్ని నివారించడానికి అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒక రోజు ముందు పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలని సూచించడం ముఖ్యం. అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం/చెల్లించకుండా ఉండేందుకు, పరీక్షకు హాజరయ్యే ముందు కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న హాల్ టికెట్, ఓయంఆర్ ఆన్సర్ షీట్‌లోని సూచనలను చదవాలని సూచించారు.

ఇంగ్లండ్ నుంచి బంగారం తరలింపు

- ప్రత్యేక విమానంలో వంద టన్నుల బంగారం రాక
- భారీ బందోబస్తు మధ్య తరలించిన ఆర్‌బిఐ

ముంబయి, మే 31 (జనంసాక్షి) : ఇంగ్లాండ్ నుంచి భారీఎత్తున బంగారం నిల్వలను ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది. దాదాపు 100 టన్నులు అంటే లక్ష కిలోల పసిడిని దేశీయ ఖజానాలో చేర్చింది. 1991 తర్వాత ఈ స్థాయిలో బంగారాన్ని తరలించడం ఇదే తొలిసారి. అప్పట్లో ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ పెద్దఎత్తున పసిడి నిల్వలను తనఖా పెట్టాల్సివచ్చింది. రవాణా, నిల్వ సర్దుబాట్లలో భాగంగానే భారత్ ఇంతమొత్తం బంగారాన్ని తీసుకొచ్చింది. దేశీయంగా ముంబయి మింట్ రోడ్డు సహా నాగ్‌పుర్‌లోని పాత కార్యాలయాల్లో ఆర్‌బీఐ పుత్తడిని నిల్వ చేస్తుంటుంది. కొన్నేళ్లుగా కేంద్ర రిజర్వ్ బ్యాంకు పెద్దఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. దీన్ని ఎక్కడ నిల్వ చేయాలనేది ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో విదేశాల్లోని మన నిల్వలు గణనీయంగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్‌కు తీసుకురావాలని నిర్ణయించింది. చాలా దేశాల కేంద్ర బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. అదే బాటలో భారత్ సైతం అక్కడి డిపాజిటరీల్లో పెద్దఎత్తున పసిడిని నిల్వ చేస్తూ వచ్చింది. 2024 మార్చి ముగిసేనాటికి ఆర్‌బీఐ వద్ద 822.1 టన్నుల బంగారం ఉంది. దీంట్లో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది. ఇటీవల కొన్నేళ్లుగా వరుసగా కొనుగోలు చేస్తూ వచ్చిన ఆర్‌బిఐ గత ఏడాది 27.5 టన్నుల పసిడిని కొత్తగా నిల్వల్లో చేర్చింది. ఈ ఏడాది కొనుగోళ్ల జోరు మరింత పెరిగింది. జనవరి- ఏప్రిల్ వ్యవధిలోనే 2023 మొత్తం కంటే ఒకటిన్నర రెట్లు అధిక బంగారం కొనుగోలు చేయడం గమనార్హం. రవాణా, భద్రత విషయాలను పరిగణనలోకి తీసుకుంటే 100 టన్నుల బంగారాన్ని భారత్‌కు తరలించడం మామూలు విషయం కాదు. దీనివెనక కొన్ని నెలల కసరత్తు అవసరం. ఆర్‌బీఐ, ఆర్థికశాఖ సహా వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక యంత్రాంగం మధ్య సమగ్ర సమన్వయం ఉండాలి. ఈ బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు తొలుత ఆర్థికశాఖ నుంచి ఆర్‌బీఐ కస్టమ్స్ సుంకం మినహాయింపు తీసుకుంది. సాధారణంగా అన్ని దిగుమతులపై వర్తించే ఐజీఎస్టీ మాత్రం తప్పలేదు. తద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోవాల్సి ఉండటమే దీనికి కారణం. ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజా తరలింపుతో ఆర్‌బీఐ నిర్వహణ వ్యయాలు స్వల్ప స్థాయిలో తగ్గుతాయి. ఇప్పటి వరకు బంగారం నిల్వ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెల్లిస్తూ వచ్చిన రుసుము ఇకపై చెల్లించనక్కరలేదు.

మండిపోతున్న ఎండలు

- 47 డిగ్రీలకు పైనే నమోదు

హైదరాబాద్,మే31(జనంసాక్షి) : తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఒకవైపు మాడు పగిలే ఎండ, వడగాల్పులు.. మరోవైపు చెమటలు కారేలా ఉక్కపోతతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రాష్ట్రంలో ఎండలు భగ్గుమంటున్నాయి. రికార్డు స్థాయిలో పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల తీవ్రత కారణంగా జనాలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. దీంతో ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పగటి పూట జన సంచారం తగ్గింది. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. పగటి పూట బయటకు రావాల్సి వస్తే.. వడదెబ్బకు గురి కాకుండా కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మంచిర్యాల జిల్లా భీమారంలో, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 47.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరిమెలపాడు, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నల్గొండ జిల్లా కేతెపల్లి, ఖమ్మం జిల్లా ఖానాపూర్ హవేలీలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలు జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా బుట్టాపూర్‌లో 46, ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ టీలో 45.7, కొమురం భీం జిల్లా కుంచవెల్లి లో 45.9 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప వెళ్లలేని పరిస్థితి నెలకొంది. జగిత్యాల జిల్లాలో భానుడి ప్రతాపానికి 20 ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల ద్విచక్ర వాహన మెకానిక్ అన్వేష్‌కు సంబంధించిన ఇంటి ఆవరణలో ఎండ వేడితో దాదాపుగా 20 ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధం కాగా.. ద్విచక్ర వాహనాలతో పాటు ఇంటిలోని సామాగ్రి మంటల్లో కాలిపోయింది. సుమారు పది లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు అన్వేష్ వేడుకుంటున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న అమిత్ షా దంపతులు

తిరుమల, మే 31 (జనంసాక్షి) : మరో నాలుగు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువ డనున్నాయి. ఈ క్రమంలోనే రాజకీయ ప్రముఖులంతా దైవ దర్శనం చేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. తన సతీమణి సోనాల్ షాతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన అమిత్ షా దంపతులు.. శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. అమిత్ షా దంపతులకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత కొద్ది రోజులుగా అమిత్ షా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కశ్మీర్ నుంచి తమిళనాడు వరకూ పర్యటించిన ఆయన ఎన్నికల ప్రచారం ముగియడంతో తిరుమల శ్రీవారి సన్నిధిలో గడపాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల తుది విడత ప్రచారం ముగియడంతో గురువారం సాయంత్రం 6.15 గంటలకు అమిత్ షా దంపతులు రేణిగుంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి వకుళామాత అతిథిగృహంలో బస చేశారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించున్నారు. మధ్యాహ్నం తిరుమల నుంచి తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు అమిత్ షా శ్రీవారిని దర్శించుకోవటానికి రావటం ప్రాధాన్యత సంతరించుకుంది.

నర్సు మమత మృతికి కారకుడిని శిక్షించాలి

- ఎల్లారెడ్డిపేట సీఐ ఆఫీస్‌ను ముట్టడించిన గిరిజనులు

రాజన్న సిరిసిల్ల, మే 31 (జనంసాక్షి) : నర్సు మమత మృతికి కారణమైన ప్రేమికుడు సతీష్‌ను శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎల్లారెడ్డిపేట సీఐ ఆఫీస్‌ను గిరిజనులు ముట్టడించారు. కార్యాలయం ముందు బైఠాయించి న్యాయం చేయాలని నినదించారు. వివరాల్లోకి వెళ్తే..రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని బాబాయిచెరువు తండాకు చెందిన బానోత్ రాందాస్, అంజవ్వకు నలుగురు కూతుళ్లు లలిత, సుష్మ, చిట్టి, మమత(21), కొడుకు గణెళిశ్ ఉన్నారు. నాలుగో కూతురైన మమత వేములవాడలోని ఓ దవాఖానలో నర్సుగా పనిచేస్తున్నది. గురువారం యువతి కుటుంబ సభ్యులు పండుగ కోసం బావుసింగ్‌నాయక్‌తండాకు వెళ్లారు. అయితే, ఇంట్లో మమత మాత్రమే ఉండగా, కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చే సరికి ఆమె మృతదేహం దూలానికి వేలాడుతూ కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మమత చేతికి గాయాలు ఉండడంతో ఆమెను ప్రేమించిన బావుసింగ్‌నాయక్ తండాకు చెందిన యువకుడు సతీశ్ కారణమంటూ బాధిత కుటుంబ సభ్యులు అతని ఇంటికి చేరుకొని సామగ్రిని ధ్వంసం చేశారు. ఇంట్లో పెట్రోల్ చల్లి నిప్పంటించగా దుస్తులు, పలు సామగ్రి పాక్షికంగా కాలిపోయింది. ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐలు రమాకాంత్, రమేశ్, శేఖర్‌రెడ్డి చేరుకొని అందోళనకారులతో మాట్లాడగా శాంతించారు. అయితే శుక్రవారం మళ్లీ బాధిత కుటుంబం సతీష్‌ను శిక్షించాలని ఆందోళన చేపట్టారు.

దొరల పాలన అంతం చేసేందుకు

కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నాం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి

మణుగూరు, మే 31 (జనంసాక్షి): దొరల పాలన అంతం చేసేందుకు కాంగ్రెస్తో పొత్తు పెట్టుకున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం తొలిదశ ఉద్యమం 1969 లో మన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులు నిరుద్యోగులు ఉద్యమానికి బాటలు వేశారు. ఆ సంవత్సరం ఉద్యమం ఉవెత్తున ఎగిసింది. తెలంగాణ ప్రాంతమంతా ఉద్యమానికి ప్రజలు ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు ఏకమయ్యారు. అయినా ఫలించలేదు. ఆ తర్వాత తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రొఫెసర్ జయశంకర్ సార్, ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో నీళ్లు నియామకాలు నిధుల గురించి పరిపూర్ణంగా అధ్యయనం చేసి ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమానికి నాయకత్వం వహించారు. తొలిదశ ఉద్యమంలో కానీ మలి దశ ఉద్యమంలో ఉద్యోగులు విద్యార్థులు ఆత్మ బలిదానం చేసుకున్నారు వారి త్యాగం మరువలేనిది. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజలు ఏకతాటిపై వచ్చి తెలంగాణను సాధించుకున్నారు. తెలంగాణ సాధన ఏ ఒక్క వ్యక్తి వల్ల అయింది కాదు అన్ని వర్గాల ప్రజలు నాయకులు ఉద్యోగులు విద్యార్థులు పోరాటం వల్ల సాధ్యపడింది. ఎంతోమంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న తెలంగాణ దశాబ్ది కాలంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదు. రాజకీయ నాయకుల పోరాటాలు విద్యార్థుల ఆత్మ బలిదానాలతో వచ్చిన తెలంగాణను దశాబ్ది కాలం పాటు అనుభవించారు. పోరాడిన వారికి సరైన గౌరవం దక్కలేదు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370